

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శనివారం | 15 | నవంబర్ | 2025 | పేజీలు : 23


ధాన్యం కొనుగోళ్లలో సమస్యల పరిష్కారానికి

## కంట్రోల్ రూమ్ ఏర్పాటు

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబరు 1800 425 3424, ఫోన్ నంబర్ 9154252936



2 లో





# ఉత్కంఠకు తెర పడేనా!

**సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, నవంబర్ 14, మేజర్ న్యూస్ :** స్థానిక సంస్థల ఎన్నికల పై ప్రభుత్వం దృష్టి సారించడం తో ప్రభుత్వం తీసుకోనున్న నిర్ణయం పై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ విజయం సాధించడంతో స్థానిక సంస్థల ఎన్నికల కు వెళ్లే అవకాశం ఉందనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఇప్పటి వరకు నెలకొన్న సందిగ్ధతకు ఇకనైనా తెరపడుతుందా లేక ఇలాగే కొనసాగుతుందా అనేది రెండు రోజుల్లో మిగతా 2లో..

- స్థానికం పై నెలకొన్న సందిగ్ధత
- ఈనెల 17న రాష్ట్ర కేబినెట్ నిర్ణయమే కీలకం
- హైకోర్టు తీర్పు పై సర్వత్రా ఆసక్తి
- నిలిచిన ఆర్థిక సంఘం నిధులు
- రిజర్వేషన్ల పైనే చర్చ

## లారీ ఓనర్ డ్రైవర్ల దుర్బుద్ధి



- 201 బస్తాల వరి ధాన్యం చోరీ
- వేరే రైతుల పేర్లపై మార్కెట్లో విక్రయం
- పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన బాధితుడు
- నిందితులను పట్టుకున్న పోలీసులు
- వివరాలు వెల్లడించిన సీఐ సత్యనారాయణ
- ఎస్ఐలు క్రాంతి కిరణ్, నరేష్ ,పోలీస్ సిబ్బందిని అభినందించిన సీఐ సత్యనారాయణ

3 లో

## రామప్ప దేవాలయం అద్భుతం

విదేశీ దంపతులు

2 లో









# ఉత్కంఠ కు తెర పడేనా!


మొదటి పేజీ తరువాయి..

తేలనుంది. రాష్ట్ర ప్రభుత్వం బీసీ లకు 42 శాతం రిజర్వేష్లతో ఎన్నికల నిర్వహణకు సిద్ధపడగా అందుకు హైకోర్టు అభ్యంతరం తెలిపిన సంగతి తెలిసిందే. దీంతో ఈ ప్రక్రియ కు ముందడుగు పడలేదు. కోర్టు నిర్ణయానికి అనుగుణంగా ఎన్నికలకు వెళ్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ఈ నెల 17 నాటి రాష్ట్ర కేబినెట్ మంత్రి వర్గం తీసుకునే నిర్ణయం , 24న హైకోర్టు వెలువరించే తీర్పు కోసం ప్రజలంతా ఆసక్తిగా ఎదరు చూస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించి నట్లు పార్టీ పరంగా బీసీ లకు రిజర్వేషన్లు కల్పించి ఎన్నికలకు వెళ్తారా లేదా 42 శాతం రిజర్వేషన్ల కు చట్టబద్దత లభించాకే ఎన్నికలు నిర్వహించేలా నిర్ణయం తీసుకుంటారా అనే సందిగ్ధతకు తెరపడే అవకాశముంది.

## నిలిచిన ఆర్థిక సంఘం నిధులు..

పంచాయతీలు, మున్సిపాలిటికి పాలక వర్గాలు లేక కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి రావాల్సిన నిధుల విడుదల నిలిచిపోయింది. దీంతో ఎన్నికల త్వరగా నిర్వహించాలనే అభిప్రాయం అంతటా వినిపిస్తుంది. గ్రామ పంచాయతీల పాలక వర్గాల గడువు ముగిసి దాదాపు ఏడాదిన్నరైంది. మండల, జిల్లా పరిషత్ పాలక వర్గాలు, మున్సిపల్ కౌన్సిల్ గడువు ముగిసి సుమారు ఏడాది దాటినట్లు రాజకీయ నేతలు పేర్కొంటున్నారు. ప్రస్తుతం ప్రత్యేకాధికారుల పాలన సాగుతుంది. ఈ నేపథ్యంలో కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల నుండి రావాల్సిన 15వ ఆర్థిక సంఘం , రాష్ట్ర ఆర్థిక సంఘం నిధుల విడుదల పూర్తిగా నిలిచింది. దీంతో స్థానిక వనరుల పైనే ఆధార పడాల్సి వస్తుంది. సరిపడా నిధులు లేక అభివృద్ధి పూర్తిగా నిలిచింది. కొన్ని పంచాయతిల్లో ట్రాక్టర్ డిజిల్, కిస్తీలు , విద్యుత్ బిల్లులు చెల్లించలేని దుస్థితి ఉంది . దీంతో స్థానిక ఎన్నికలు నిర్వహించాలనే డిమాండ్ ప్రజల్లో బలంగా ఉంది.

# రామప్ప దేవాలయం అద్భుతం



వెంకటాపూర్(రామప్ప) నవంబర్ 14 మేజర్ న్యూస్ సూర్య : రామప్ప దేవాలయంను సందర్శించిన నెదర్లాండ్ దేశస్తులు.వెంకటపూర్ మండలం పాలంపేట గ్రామం లోని రామప్ప దేవాలయంను నెదర్లాండ్ దేశానికీ చెందిన జోహన్, హలేన్ దంపతులు సందర్శించారు. ఈ సందర్బంగా ఆలయంలో పూజలు నిర్వహించగా అర్చకులు హరీష్ శర్మ, ఉమా శంకర్ లు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ చరిత్ర, శిల్పకళ ప్రాముఖ్యతను టూరిజం గైడ్ విజయ్ కుమార్ లు వివరించారు. ఈ సందర్బంగా వారు మాట్లడుతూ గ్రేట్ అర్కిటెక్చర్, బ్యూటిఫుల్ టెంపుల్ రామప్ప అని కొనియాడారు. అనంతరం రామప్ప చెరువును సందర్శించి బోటింగ్ చేశారు. వారి వెంట దేవాదాయ, టూరిజం, పురావస్తు శాఖల సిబ్బంది, టూరిస్ట్ పోలీస్ లు శ్రీనివాస్, అరుణ్, శ్రీకాంత్, దశరత్, బద్రు, ఉన్నారు.

### ధాన్యం కొనుగోళ్లలో సమస్యల పరిష్కారానికి

# కంట్రోల్ రూమ్ ఏర్పాటు

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్, నవంబర్ 14 ,మేజర్ న్యూస్ సూర్య: వరి ధాన్యం కొనుగోళ్ల లో ఎదురయ్యే సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యం మిల్లుకు చేరేవరకు పర్యవేక్షణపై ఫిర్యాదుల పరిష్కారానికి కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. కలెక్టరేట్ లో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ ఉదయం 7 నుండి రాత్రి 8 గంటల వరకు పనిచేస్తుందని తెలిపారు. కంట్రోల్ రూమ్ లో ఫిర్యాదుల స్వీకరణకు అధికారులకు విధులు కేటాయించినట్లు చెప్పారు. ధాన్యం కొనుగోలు, లారీలు, గోనె సంచులు, కొనుగోళ్ల ప్రక్రియ మానిటరింగ్, తదితర సమస్యల పరిష్కారానికి కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబరు 1800 425 3424, ఫోన్ నంబర్ 9154252936 ను సంప్రదించవచ్చని కలెక్టర్ సూచించారు. కంట్రోల్ రూమ్ సేవలను జిల్లా రైతులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

# డంప్ యార్డ్ కు చేరే చెత్త పరిమాణం తగ్గించేలా చర్యలు




### 2బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ సానిటరీ ఇన్స్పెక్టర్లు జవాన్ లతో సమావేశం



వరంగల్ టౌన్, నవంబర్ 14, మేజర్ న్యూస్ సూర్య: రామ్ పూర్ డంప్ యార్డ్ కు చేరే చెత్త పరిమాణం తగ్గించేలా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తెలిపారు. శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో సానిటరీ ఇన్స్పెక్టర్ లు జవాన్ లతో ఏర్పాటు చేసిన సమావేశం లో కమిషనర్ పాల్గొని సమర్థవంతం గా చేపట్టుటకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ స్వచ్ఛఆటో లకు రూట్ ఆప్టిమైజేషన్ చేసినందున జవాన్ లు సానిటరీ ఇన్స్పెక్టర్లు వారికి కేటాయించిన వార్డులలో గల గృహాల నుండి చెత్తను సేకరించి ఆటోలకు అందజేసేలా చూడాలని, 95 శాతం కంటే ఎక్కువగా చెత్త సేకరణ కు సంబంధించి రోజు వారి ఎక్విటెన్స్ రిపోర్ట్ ఉండాలని, ప్రతి ఒక పారిశుధ్య సిబ్బందికి 300 నుండి 350 గృహాలను కేటాయించి వాటి నుండి చెత్త వచ్చే విధం గా చూడడం తో పాటు వారికి కేటాయించిన ఏరియా లో పెరిగిన పోదలను తొలగించాలని పేర్కొన్నారు. ప్రస్తుతం బయో కంపోస్ట్ యూనిట్లు వచ్చాయని బయో మిథనైజేషన్ ప్లాంట్ రాబోతుందని విండ్రో కాంపోస్ట్ యూనిట్లు ప్రారంభిస్తున్నామని అందువల్ల సోర్స్ సెగ్రిగేషన్ మొదలు పెట్టాలని, ప్రతి స్వచ్ఛ ఆటోకు వేరుగా తడి పొడి చెత్త ఛాంబర్ లు ఉండేలా చూడాలని తెలిపారు. ఈ ప్రక్రియను మొదటి ప్రయత్నం గా ప్రారంభించామని ఇందుకోసం తడి చెత్త సేకరణ కు వీలుగా 20 లీటర్ల సామర్థ్యం గల బిన్ ను ఆటో లో ఏర్పాటు చేయాలని అన్నారు. నగరంలో వర్నరబుల్ గార్బేజ్ పాయింట్ లు లేకుండా ఉండాలంటే ఇందుకు సంబంధించిన కమర్షియల్, రెసిడెన్షియల్, హోటల్స్ బార్లు రెస్టారెంట్లు లకు సంబంధించిన కమర్షియల్ చెత్త సేకరణ చేయడంతో పాటు వాటికి ఛార్జీ లు నిర్ణయించాలని , ట్రేడ్ లైసెన్సుల కలెక్షన్ రెగ్యులర్ గా జరిగేలా విధంగా చూడాలని, రాంపూర్ డంప్ యార్డుకు కు చేరే చెత్త పరిమాణం తగ్గించబడాలని అన్నారు. చెత్త కంపోస్ట్ గా మారాలని, పొడి చెత్త రీసైకిల్ కావాలని సింగిల్ యూజ్ ప్లాస్టిక్ పూర్తి స్థాయి లో నిషేధించబడాలని కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, ఎం హెచ్ ఓ డా.రాజేష్, సానిటరీ సూపర్ వైజర్ లు నరేందర్ , గోల్కొండ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు కుటుంబానికి టిడబ్ల్యూ జె ఎఫ్ ఆర్థిక చేయూత



పరకాల, నవంబర్ 14, మేజర్ న్యూస్ సూర్య: పరకాల పట్టణానికి చెందిన జర్నలిస్టు సూదమల శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా టి డబ్ల్యూ జె ఎఫ్ పరకాల నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో, జర్నలిస్టు మిత్రులు ఆర్థిక సహకారం అందించి ఆదుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన టి యు డబ్ల్యూ జె ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్ మాట్లాడుతూ జర్నలిజాన్ని వృత్తిగా చేసుకొన్న జర్నలిస్టులకు వృత్తిపరంగా గాని, ప్రభుత్వ పరంగా గాని ఎలాంటి ఆర్థిక భరోసా లభించడం లేదన్నారు. జర్నలిస్టు సంక్షేమాన్ని రాష్ట్ర ప్రభుత్వం విస్మరిస్తుందన్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చే జర్నలిస్టులు మాత్రం దుర్భేది జీవితాలను అనుభవిస్తున్నారని అన్నారు. శ్రీనివాస లాంటి అనేక మంది జర్నలిస్టు కుటుంబాలు వారి అనంతరం ఆర్థిక భరోసా లభించకపోవడంతో పేదరికంలో మగ్గుతున్నాయని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి జర్నలిస్టు సంక్షేమం కోసం నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే శ్రీనివాస్ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు టివి రాజు, ప్రధాన కార్యదర్శి అంతడుపుల శ్రీనివాస్, టిడబ్ల్యూజే అనుబంధ ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు గూడేలి నాగేంద్ర, డివిజన్ కార్యదర్శి కోకిల చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి కొల్లూరి చందు, ఉపాధ్యక్షులు ఏకు రవికుమార్, సహాయ కార్యదర్శి దొమ్మటి అంబేద్కర్, బొల్లెపెల్లి రాజు ,చుక్క సతీష్ ,ఐలి విజయ్,సిలివేరు రాజు,సిలువేరు మనోహర్, కోడెపాక దేవేందర్,ఓదెల శివకుమార్,జి.రవిందర్ తదితరులు పాల్గొన్నారు.

# విజయ డెయిరీని సందర్శించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

హనుమకొండ సూర్య ప్రతినిధి, నవంబర్ 14, మేజర్ న్యూస్: హనుమకొండ అలంకార్ జంక్షన్ సమీపంలోని విజయ పాల డెయిరీని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా డెయిరీ లో ఉన్న మిషనరీ, కోల్ స్టోరేజ్ రూమ్ ను కలెక్టర్ పరిశీలించారు. డెయిరీలో ప్రస్తుతం ఉన్న మిషనరీ పనితీరు, పాలు, పాల ఉత్పత్తుల గురించి విజయ డెయిరీ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ శ్రవణ్ కుమార్ జిల్లా కలెక్టర్ కు వివరించారు. ప్రస్తుతం 15 వేల లీటర్ల కెపాసిటీతో డెయిరీ నడుస్తుందని, ఉమ్మడి జిల్లా





వ్యాప్తంగా పాల సేకరణ చేపడుతున్నామని తెలిపారు. పదివేల లీటర్ల విజయ డెయిరీ పాలను మార్కెట్లో విక్రయిస్తున్నామని, 7500 లీటర్ల పాలను ప్రభుత్వ హాస్టళ్లకు సరఫరా చేస్తున్నట్లు వివరించారు. పెరుగు, పాల నాణ్యతకు సంబంధించిన తనిఖీల ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. డెయిరీ ప్లాంట్ లో ఆధునిక టెక్నాలజీ తో నడిచే మిషనరీ కోసం నిధులు కేటాయించాలని డిడి శ్రవణ్ కుమార్ కలెక్టర్ ను కోరారు. డెయిరీ అభివృద్ధికి, నూతన మిషనరీ ఏర్పాటుకు విడతల వారీగా నిధులను కేటాయించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. కలెక్టర్ వెంట డెయిరీ అధికారులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ లో గెలుపు ప్రజా పాలనకు నిదర్శనం

### కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు




పరకాల, నవంబర్ 14, మేజర్ న్యూస్ సూర్య: హైదరాబాద్ జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజాపాలనకు నిదర్శనమని పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని బస్టాండ్ కూడలిలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి బాణసంచా కాల్చి స్వీట్లు పంచి సంబరాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ లో ఒక బీసీ బిడ్డను నిలబెట్టి గెలిపించారని అన్నారు. జూబ్లీహిల్స్ ప్రజలే కాక తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలందరూ కాంగ్రెస్ వైపే ఉన్నారని ఎన్నిక ఏదైనా గెలుపు ఇకనుండి కాంగ్రెస్ పార్టీ దే అని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలుపుతూ, గెలుపొందిన నవీన్ యాదవ్ కు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, మండల అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ బుజ్జన్న రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మడికొండ శ్రీను, సమన్వయ కమిటీ సభ్యులు, చిన్నాల గోనాథ్ ,ఈర్ల చిన్ని , పంచగిరి జయమ్మ, చందుపట్ల రాఘవరెడ్డి, దుబాసి వెంకటస్వామి, పసుల రమేష్ ,మర్క రఘుపతి గౌడ్, సదానందం గౌడ్, పోరండ్ల సంతోష్, మడికొండ సంపత్ కుమార్, మంద నాగరాజు ,రఘు, నారాయణ ,దార్నా వేణుగోపాల్, బొమ్మ కంటి చంద్రమౌళి, దుప్పటి సాంబశివుడు, బొచ్చు భాస్కర్, దావు పరమేశ్వర్ ,దుగ్గేల వినయ్, బాసాని సుమన్ ,సురేష్, బండారి కృష్ణ, మచ్చ సుమన్ , నాగరాజు, సదన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పెద్దకొర్పోలు లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



నెక్కొండ నవంబర్ 14 మేజర్ న్యూస్ (సూర్య):నెక్కొండ మండలం పెద్దకొర్పోల్ లో శుక్రవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నెక్కొండ వ్యవసాయ మార్కెట్



కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి ప్రారంభించారు .కార్యక్రమంలో ఏఓ నాగరాజు , ఏపిఎం కిరణ్ కుమార్ , సిసి రవీందర్, ఎస్ఆర్పి రాధిక, వివో ఏలు స్వర్ణలత, రమ్య సుధా, కాంగ్రెస్ మండల అధ్యక్షులు బక్కి అశోక్ , కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్, పట్టణ అధ్యక్షులు ఈదునూరి సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## విజ్ డమ్ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



నర్సంపేట నవంబర్ 14 మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలోని విజ్ డమ్ హైస్కూల్లో భారత మొదటి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా విజ్ డమ్ పాఠశాల కరస్పాండెంట్ జావేద్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి తరానికి దిక్సూచి లాంటివారని అన్నారు. నవంబర్ 14 బాలల దినోత్సవం సందర్భంగా పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు ఆటపాటలతో అలరించారు ఈ నేపథ్యంలో దేశ మొదటి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా బాలల దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు విద్యార్థి దశలోనే క్రమశిక్షణతో ఎదగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లారీ ఓనర్ డ్రైవర్ల దుర్బుద్ధి



కేసముద్రం,నవంబర్ 14: లారీ ఓనర్, డ్రైవర్ తమ దుర్బుద్ధితో 201 బస్తాల వరి ధాన్యాన్ని చోరీచేసి మార్కెట్లో విక్రయించి సొమ్ము చేసుకోగా, బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని, నిందితులను పోలీసులు అరెస్టు చేసిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. కేసముద్రం సీఐ సత్యనారాయణ శుక్రవారం తెలిపిన వివరాల ప్రకారం.. కేసముద్రం మండల పరిధిలోని యెహోవా రైస్ మిల్ ఓనర్ బిర్రు సందీప్ తనకు ఏఎంసి గోదాం బయ్యారం నుండి వరి ధాన్యం తీసుకురావడానికి మహబూబాబాద్ మండలం ముడుపుగల్ గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ కం ఓనర్ అజ్మీర కృష్ణ కుమార్ తో 1) టాటా కంపెనీ గల లారీ నెంబర్ ఎపి 04 డబ్ల్యు 2022, 2) అశోక్ లేలాండ్ కంపెనీ నెంబర్ టీఎస్ 26టీ 5679 ద్వారా బయ్యారం ఏఎంసీ గోదాం నుండి వరి ధాన్యం తరలించడానికి ఒప్పందం చేసుకున్నట్లు తెలిపారు.ఈ క్రమంలో దురుద్దేశం, మోసపూరిత ఆలోచనతో, అక్రమ మార్గంలో సంపాదించాలని అక్టోబర్ 27న, నవంబర్ 3వ తేదీన రెండు ట్రిప్పులలో వరి ధాన్యం తరలిస్తుండగా మార్గమధ్యలో లారీ యజమాని అజ్మీర కృష్ణ కుమార్, అతని డ్రైవర్, మహబూబాబాద్ మండలం జంగిలిగొండ గ్రామానికి చెందిన భూక్య చక్రు ఇద్దరు కలిసి 201 బస్తాల వరి ధాన్యం లోడు నుండి దొంగిలించి మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ నందు వేరే రైతుల పేర్ల మీద విక్రయించి రూ. 1,26,000 తమ అవసరానికి వాడుకున్నట్లు సీఐ సత్యనారాయణ తెలిపారు. ఈ విషయమై బిర్రు సందీప్ ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు. శుక్రవారం కేసముద్రం ఎస్సైలు క్రాంతి కిరణ్, నరేష్ తమ పోలీసు సిబ్బందితో కలిసి కేసముద్రం మార్కెట్ వద్ద వాహన తనిఖీ చేస్తుండగా వరి ధాన్యం చోరి చేసిన కేసుకు సంబంధించిన నిందితులు అజ్మీర కృష్ణ కుమార్, భూక్య చక్రు లను అదుపులోకి తీసుకోగా వారు పంచుల సమక్షంలో నేరాన్ని అంగీకరించారని, దీంతో స్వాధీన పంచానామా నిర్వహించి ఇట్టి నేరంలో ఉపయోగించిన రెండు లారీలను స్వాధీనం చేసుకోవడంతో పాటు నిందితులను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు సీఐ వై. సత్యనారాయణ తెలిపారు. కాగా నిందితులను చాకచక్యంగా పట్టుకున్న ఎస్సైలు క్రాంతి కిరణ్,నరేష్ తో పాటు పోలీసు సిబ్బందిని సీఐ సత్యనారాయణ అభినందించారు.

# కోనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

## వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారద

వర్ధన్నపేట నవంబర్ 14 మేజర్ న్యూస్ సూర్య : రైతు దళారుల చేతిలో మోసపోకుండా ప్రభుత్వంచే ఏర్పాటు చేసిన కోనుగోలు కేంద్రాలను సద్విని యోగం చేసుకోవాలని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారద అన్నారు. వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో మోప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి ధాన్య కోనుగోలు కేంద్రాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ సత్య శారద మార్కెట్ కమిటి



చైర్మన్ నరుకుడు వెంకటయ్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుకు ప్రభుత్వం మద్దతు ధర అందించడంతో పాటు సన్న ధాన్యం రైతులకు అదనంగా రూ.500 బోనస్ అందించడం జరుగుతుం దన్నారు. రైతులు ఎవ్వరూ అధైర్యపడవద్దని ఆకరి గింజ వరకు ప్రభుత్వమే కోనుగోలు చేస్తుందన్నారు. కోనుగోలు కేంద్రానికి వచ్చే రైతులకు నిర్వహ కులు కావల్సిన సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ధాన్యం తుకం వేయ డంలో నిర్వహకులు రైతులను ఇబ్బందులకు గురి చేస్తే చర్యలు తప్పవ న్నారు. కాంటాలు నిర్వహించిన ధాన్యం ఎప్పటికప్పుడు కేంద్రాలనుండి మిల్లులకు తరలిం చాలన్నారు. ఎలంటి అవకతవకలకు తావులేకుండా దాన్యం కోనుగోల్లు చేపట్టాలన్నారు. రైతును రాజును చేయడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సిఈవో రాంరెడ్డి, తహశీల్దార్



విజయ్ సాగర్, నిర్వహకులు రూపిరెడ్డి ప్రేమలత, మహేశ్వరి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, పట్టణ అధ్యక్షుడు మైన సురేష్, సీనియర్ నాయకులు పోషల వెంకన్నగౌడ్, కౌన్సిలర్లు సమ్మెట సుధీర్, తుమ్మల రవీందర్, మంచాల రామకృష్ణ, పూజరి రఘు, నాయకులు మహ్మద్ అన్వర్, సీలువేరు శ్రీధర్, పులి శ్రీనివాస్, విలాసరావు వెంకన్న. తదితరులు పాల్గొన్నారు.



## వంద శాతం గ్రౌండింగ్ కావాలి

**మంజూరైన ప్రతీ ఇల్లు నిర్మాణం కావాలి**

**స్పెషల్ డ్రైవ్ తో పూర్తి చేయండి**

**అధికారులు క్షేత్ర స్థాయి లో దృష్టి పెట్టాలి**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



జనగామ జిల్లా సూర్యప్రతినిధి, నవంబర్ 14 ,మేజర్ న్యూస్ సూర్య: నిరుపేదలకు కనీస నివాస గృహం ఉండాలన్న సంకల్పం తో ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణలు జిల్లా లో వంద శాతం త్వరగా పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్‌ అన్నారు. పెండింగ్ లో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల గ్రౌండింగ్ అంశం పై స్థానిక సంస్థ ల అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, ఆర్డీ వో లు, హౌసింగ్ పీడీ,ఎంపీడీ ఓ ల, ఇంజనీరింగ్ అధికారులతో గూగుల్ మీటింగ్ ద్వారా శుక్రవారం కలెక్టర్‌ రివ్యూ నిర్వహించారు.ముందుగా అన్ని మండలాల వారీగా ఇంకా నిర్మాణాలు ప్రారంభించకుండా ఉన్న వాటి వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మంజూరైన ప్రతీ ఇళ్ల నిర్మాణం ప్రారంభం కావాల్సిందేనని కలెక్టర్ స్పష్టం చేశారు. అసలు ఇంకా ఎందుకు నిర్మాణం చేపట్టలేదో అధికారులు క్షేత్ర స్థాయి లోకి వెళ్లి లబ్ధిదారుల తో మాట్లాడి వారి సమస్య లు ఏమైన ఉంటే తెలుసుకోవాలన్నారు.ఎస్ హెచ్ సి గ్రూప్ ల ద్వారా లబ్ధిదారుల కి రుణాలని ఇప్పించి నిర్మాణలు ప్రారంభించే విధంగా పేద లబ్ధిదారులకు సహకరించాలన్నారు.మార్కింగ్ చేసినప్పటికీ ఇంకనూ బెస్మెంట్ నిర్మాణం చేయని లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్య లను తెలుసుకొని ఆ నిర్మాణాలు త్వరగా పూర్తి అయ్యేలా అధికారులు కృషి చేయాలని తెలిపారు.సూర్యాపేట నుండి వస్తున్న ఇసుక ను త్వరగా సరఫరా చేసి లబ్ధిదారులకు అందించే విధంగా మైన్స్ ఏడి ని కలెక్టర్ ఆదేశించారు. రోజు కి కనీసం 50 ట్రిప్ ల ఇసుక రవాణా అయ్యేలా చూడాలన్నారు. ప్రధాన మంత్రి ఆవజ్ యోజన పథకానికి సంబందించిన లబ్ధిదారుల వెరిఫికేషన్ నేటి లోగ పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

# అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసినప్పుడే అభివృద్ధి సాధ్యం

**ఎస్ డి ఆర్ సేవలు ప్రశంసనీయం**

**5వ బెటాలియన్ లో సౌకర్యాల ఏర్పాటుకు కృషి**

**జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్**



గోవిందరావుపేట, నవంబర్ 14 (మేజర్ న్యూస్ సూర్య): అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని, అభివృద్ధి విషయంలో అన్ని శాఖలతో పాటు పోలీసుల సహకారం అందడం గొప్ప విషయమని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. శుక్రవారం మండలంలోని చల్వాయి గ్రామంలో గల తెలం గాణ స్పెషల్ పోలీస్ ఐదవ బెటాలియన్ లో నూతన జిమ్, ఓపెన్ ఏరియా జిమ్ ను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ ములుగు జిల్లా లాంటి ప్రాం తంలో ప్రభుత్వ ఉద్యోగుల పని చేయడం సాహసం చేయడం లాంటిదేనని, ఏ పని చేసిన ప్రజల మన్ననలు పొందడానికి కృషి చేయాలని అన్నారు. విపత్కర పరిస్థితులలో ఎస్ డి ఆర్ ఎఫ్ చేసిన సేవలు ప్రశంసనీయమని, ములుగు జిల్లాలోని కాకుండా వరంగల్ జిల్లాలో సైతం వారి సేవలను అందించడం హర్షించ దగ్గ విషయమని అన్నారు. ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరిని కాపాడే విషయంలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా



సాహసం చేయడం గొప్ప విషయమని అన్నారు. కష్టంతోనే ఫలితం దక్కుతుందని, ప్రతి ఒక్కరూ తమ విధులను బాధ్యతగా నిర్వహించాలని సూచించారు. బెటాలియన్ కు కావలసిన సౌకర్యాల ఏర్పాటుకు అనుకూలం కృషి చేస్తానని హామీ ఇస్తూ నూతన రోడ్డు ఏర్పాటు కోసం అంచనాలు తయారు చేసి సమర్పించాలని తెలిపారు. ములుగు జిల్లాలో పోలీస్ శాఖ చేస్తున్న సేవలు గొప్పగాని రానున్న రోజులలో వారి సేవలు ఇలాగే కొనసాగించాలని కోరారు. ఈ సందర్భంగా బెటాలియన్ లో కలెక్టర్ మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమాండెంట్ బి. సీతారాం,



అసిస్టెంట్ కమాండెంట్ అనిల్ కుమార్, వరను గోపాల్ రెడ్డి, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, బెటాలియన్ సిబ్బంది పాల్గొన్నారు.



# బాలలే దేశ భవిష్యత్

### బాలల దినోత్సవం సందర్భంగా
### కలెక్టరేట్ లో శాంతి కపోతం ఎగురవేత
### బాలల హక్కుల పరిరక్షణ కోసం కృషి చేయాలి
### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్





హనుమకొండ సూర్య ప్రతినిధి, నవంబర్ 14, మేజర్ న్యూస్ సూర్య: నేటి బాలలే దేశ భవిష్యత్ అని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. 14 నవంబర్ బాలల దినోత్సవం సందర్భంగా మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ జిల్లా బాలల పరిరక్షణ విభాగం, చైల్ హెల్ప్ లైన్ , యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ పోలీస్, ఎఫ్ఎంఎం ఎస్ఎస్ఎస్, డాన్ బాస్కో నవజీవన్ సమన్వయంతో కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా సంక్షేమ అధికారి జె జయంతి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ బాల్యం అందమైనదని ఆ అనుభూతిని ప్రతి బాలుడికి బాలికకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి కిపై ఉందని తెలిపారు. బాల్య దశ నుండే సత్ ప్రవర్తన, మానవతా విలువ లు పెంపొందించి సన్మార్గంలో నడిపిస్తే బాలల దేశ భవిష్యత్ కు పునాది పడుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ హనుమకొండ ప్రాజెక్ట్ పరిధి అంగన్వాడీ ప్రీ స్కూల్ చిన్నారులు ప్రదర్శించిన నృత్యాన్ని కలెక్టర్ చూసి పిల్లలను అభినందించి వారికి బహుమతులు ప్రదానోత్సవం చేసి, శాంతి కపోతం, బెలూన్లు ఎగురవేసారు. జిల్లా సంక్షేమ అధికారి జె జయంతి మాట్లాడుతూ 14 నవంబర్ నుండి 20 వరకు వారాంతపు కార్యక్రమాలు, బాలల సంరక్షణ కేంద్ర బాల బాలికలకు చిత్రలేఖనం, వ్యాస రచన, వక్తృత్వం, సింగింగ్, డాన్సింగ్ లాంటి పోటీలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో చైల్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు కజాంపురం దామోదర్ ,సందసాని రాజేంద్ర ప్రసాద్, మాజీ చైర్పర్సన్ అనితా రెడ్డి, సిడిపివో ఎం విశ్వజ, బాల రక్షా భవన్ కో ఆర్డినేటర్ సీహెచ్ అవంతి, యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఇన్స్పెక్టర్ శ్యామ్ సుందర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అదనపు అధికారి డాక్టర్ టి మదన్ మోహన్ రావు, డాక్టర్ ఇక్తెదార్ అహ్మద్, డెమో అశోక్ రెడ్డి,జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఇన్చార్జి అధికారి ఎస్ ప్రవీణ్ కుమార్, చైల్ లైన్ కో ఆర్డినేటర్ ఎస్ భాస్కర్, ఎఫ్ఎంఎం ఎస్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎర్ర శ్రీకాంత్, ప్రోగ్రాం మేనేజర్ బత్తుల కరుణ, డాన్ బాస్కో నవజీవన్, అసిస్టెంట్ డైరెక్టర్ పి సంతోష్ కుమార్,జిల్లా బాలల పరిరక్షణ విభాగం మౌనిక, శ్రీనివాసులు, సునిత, చైతన్య, సుజాత, విజయ్ కుమార్,సీత, శివ ప్రసాద్,చైల్ లైన్ రజిత, హరీష్, రమేష్, సఖి వన్ స్టాప్ సెంటర్, జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయ సిబ్బంది, మహిళా సాధికారత కేంద్రం అధికా రులు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ఐసిడిఎస్ సూపర్వైజర్లు అంగన్వాడి టీచ ర్లు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు ట్రైనీ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.



## చదువే ధ్యేయంగా
## ధైర్యంగా ముందుకు సాగాలి

### విద్యార్థి దశలో చదువు ప్రధాన లక్ష్యంగా ఉండాలి
### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



ములుగు ప్రతినిధి, నవంబర్ 14, మేజం న్యూస్ సూర్య : చదువే ధ్యేయంగా ధైర్యంగా ముందుకు సాగాలని, విద్యార్థి దశలో చదువు ప్రధాన లక్ష్యంగా ఉండాలని స్పష్టమైన లక్ష్యంతో ముందుకు సాగితేనే బలమైన భవిష్యత్తు నిర్మించుకోవచ్చని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా దిశ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న



ఈ ఎల్ ఎఫ్ ఇంగ్లీష్ లెర్న్ టు రీడ్ కార్యక్రమం లో భాగంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ని తన ఛాంబర్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఇంగ్లీష్ లో ఇంటర్వ్యూ నిర్వహించి అభిరుచులు, రోల్ మోడ్స్ విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ముఖాముఖి నిర్వహించారు. బాలల దినోత్సవం ప్రాముఖ్యతపై చిన్న రోల్ ప్లే కూడా చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులకు బాలల దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. దిశా ఫౌండేషన్ భాగస్వామ్యంతో జిల్లా లోని 72 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో ఇంగ్లీష్ చదవడం నేర్చుకునే ప్రోగ్రాం అమలవు తుందని అన్నారు. తద్వారా విద్యార్థులు నైపుణ్యాన్ని ప్రదర్శించే అవకాశం లభించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం పి పి ఎస్, ములుగు, బంజరుపల్లి పాఠశాల విద్యార్థులు , ఉపాధ్యాయులు అరుణ్ కుమార్, దిశ ఫౌండేషన్ కోఆర్డినేటర్ ఎం.డి. ముబీన్, సునీల్ కుమార్ పాల్గొన్నారు.

# సమాజానికి స్ఫూర్తి వాస్విక్ ఫౌండేషన్

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్
### యువతను చైతన్య పరుస్తున్న వాస్విక్ ఫౌండేషన్
### డిసిపి రాజ మహేందర్ నాయక్



జనగామ జిల్లా సూర్యప్రతినిధి, నవంబర్ 14, మేజర్ న్యూస్ సూర్య: జనగామ జిల్లాలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా అనేక సేవలు అందిస్తున్న వాస్విక్ ఫౌండేషన్ సమాజానికి స్ఫూర్తి అని జిల్లా కలెక్టర్ భాషా షేక్ అన్నారు. శుక్రవారం వాస్విక్ ఫౌండేషన్ 6 వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని జనగామ జిల్లాలోని బ్రమరాంబ కన్వెన్షన్ హాల్ లో ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. వాస్వీక్ ఫౌండేషన్ చైర్మెన్ నిడిగొండ నరేష్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ముఖ్య అతిథిగా హాజరు కాగా డీసీపీ రాజ మహేందర్ నాయక్ , మాజీ సీబీఐ జెయింట్ డైరెక్టర్ జేడి లక్ష్మీనారాయణ, వాస్విక్ ఫౌండేషన్ వైస్ చైర్మన్ నూకల భాస్కర్ రెడ్డి లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వాస్విక్ ఫౌండేషన్ యాజమాన్యాన్ని అభినందిస్తూ జనగామ జిల్లానే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా అనేక సేవలు అందించడమే కాకుండా కరోనా సమయంలో అనేక సేవలందించారని పేర్కొంటూ ఫౌండేషన్ ద్వారా ఏర్పాటు చేసిన ఆటల పోటీలలో గెలుపొందిన విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు. ఫౌండేషన్ కలకలం విజయవంతంగా వర్ధిల్లాలని ఆకాంక్షించారు. వినూత్నమైన సేవ కార్యక్రమాలు రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్నారని, రాష్ట్ర వ్యాప్తంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగిస్తూ సమాజానికి స్ఫూర్తిగా ఉన్నారు అని అభినందించారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సెల్ ఫోన్, టీవీలకు ఎక్కువగా అలవాటు పడకుండా చక్కగా చదువుకొని మీ ప్రాంతానికి తల్లి తండ్రులకి మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. డీసీపీ మాట్లాడుతూ వాస్విక్ ఫౌండేషన్ వారు రోడ్డు ప్రమాదాలు జరగకుండా గత ఐదు సంవత్సరాలుగా నిరంతరం బేరికేడ్లు అందిస్తున్నారని తెలిపారు. అలాగే యువత మాదక ద్రవ్యాలకు అలవాటు పడకుండా అవగాహన సదస్సులు నిరంతరం ఏర్పాటు చేస్తూ యువతని చైతన్య పరుస్తున్నారని తెలిపారు. ఛైర్మెన్ నరేష్ కుమార్ , వైస్ చైర్మెన్ నూకల భాస్కర్ రెడ్డి ఫౌండేషన్ సభ్యులను అభినందించారు. ఫౌండేషన్ చైర్మెన్ మాట్లాడుతూ 2019 నవంబర్ 14న స్థాపించి నిరంతరాయంగా సేవలను అందించడంలో సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. రాబోయే కాలంలో కూడా ఇంతకు రెట్టింపు శక్తితో సేవ కార్యక్రమాలను విస్తరిస్తాము అని తెలిపారు.






## రైతు అకౌంట్ నుండి
## రూ. 57199 కొట్టేసిన సైబర్ నేరగాళ్లు



కొత్తగూడ నవంబర్ 14 (మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని గాంధీనగర్ గ్రామానికి చెందిన రైతు గుగులోత్ స్వామి కి కెనరా బ్యాంకు అకౌంట్ లో డబ్బులు లేకపోవడంతో బ్యాంక్ ను ఆశ్రయింగా స్వామి అకౌంట్ నుండి రెండు దఫాలుగా రూపాయలు 57199 గురువారం మధ్యాహ్నం సమయంలో డ్రా చేసినట్లు బ్యాంక్ సిబ్బంది తెలిపారని, ఈ పని సైబర్ నేరగాళ్ళు చేసి ఉంటారని అన్నారు. అకౌంట్ నుండి సరళ పేరుతో రూపాయలు 50000, సందీప్ పేరుతో రూపాయలు 7199 ఆన్లైన్ ట్రాన్సాక్షన్ జరిగిందని బ్యాంకు వారు తెలపడంతో రైతు స్వామి సైబర్ పోలీసులకు ఫిర్యాదు చేసి నా డబ్బులు వచ్చే విధంగా చూడాలని వేడుకున్నారు. ఫిర్యాదు దారుణ మేరకు కేసు నమోదు చేసి ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు.

# మొదలైన 25 వ మండల పూజ మహోత్సవ వేడుకలు

**శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి సేవా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రజతోత్సవ వేడుకలు**

**జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమని ప్రారంబించిన ట్రస్ట్ చైర్మన్ సింగిరికొండ మాధవశంకర్ గుప్తా,ట్రస్ట్ సభ్యులు**

**మహా అన్నదాన కార్యక్రమాన్నికి లక్ష రూపాయల విరాళం**



నర్సంపేట నవంబర్ 14 మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి దేవాలయంలో శుక్రవారం 25 వ మండల పూజ మహోత్సవ రజతోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి సేవా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 25 వ (పంచవింశతి) మండల పూజ సిల్వర్ జూబ్లీ వేడుకలు జరుగుతున్న నేపథ్యంలో దేవాలయంలో మహాగణపతి హోమంతో మొదలైన పూజలు ఓంకార ధ్వజారోహణ గోపూజ,సుదర్శనహోమం ప్రత్యేక పూజలు చేపట్టారు.అనంతరం వరంగల్ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం ప్రారంభం ప్రారంభించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో దేవాలయం ట్రస్ట్ చైర్మన్ సింగిరికొండ మాధవశంకర్ గుప్తా, అధ్యక్షుడు సైఫా సురేష్ మాట్లాడుతూ తెలంగాణలో మినీ శబరిమలైగా నర్సంపేట అయ్యప్ప దేవాలయం మారుతున్నదని పేర్కొన్నారు.శబరిమలై తలపించే విధంగా 3 కోట్ల నిధుల దాతల సహకారంతో దేవాలయం అభివృద్ధి సుదరీకృతం అవుతున్నదని తెలిపారు.దీక్ష సమయంలో ఇరుముడి సమర్పించే భక్తులకు ప్రత్యేక వసతుల ఏర్పాట్లు చేసినట్లు వారు వివరించారు.2000 లో ప్రతిష్టించిన దేవాలయం నేడు సిల్వర్ జూబ్లీ మహోత్సవ వేడుకలు ప్రారంభం కావడం ఈ ప్రాంతానికి మరింత భక్తిభావం మెరుగుపడుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. శబరిమలైలో జరిగే విధంగా నర్సంపేట శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి దేవాలయంలో శాస్త్రోత్తంగా పూజల నిర్వహణ జరుగుతున్నదని వివరించారు దేవాలయంలో సుబ్రమణ్య స్వామి షష్టి పూజలు నిర్వహణ ఉంటుందని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ప్రతీ నెల ఉత్తర నక్షత్రం నాడు పడిపూజ కార్యక్రమం నిర్వహణ జరుగుతున్నదని వారు తెలిపారు.మండల పూజల ప్రారంభం నుండి మొదలై ఈ నెల 15 ఉత్తర నక్షత్ర పడిపూజ,22 న పుష్పాభిషేకం, పడిపూజ,డిసెంబర్ 1,2,4,6 తేదీలలో దేవాలయ స్థల,ఇతర దాతలతో పడిపూజల నిర్వహణ డిసెంబర్ 8 న గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి పల్లివేట కార్యక్రమం ఉంటుందన్నారు 9 వ తేదీన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే వరంగల్ జిల్లా మాజీ జెడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్ దంపతులతో మాదన్నపేట చెరువు వద్ద అయ్యప్ప స్వామి పంబా ఆరాట్ మహోత్సవం, పంబాసద్ది మహా అన్నదాన కార్యక్రమం,పడిపూజ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని తెలిపారు 12 న పడిపూజ ,సిల్వర్ జూబ్లీ మహోత్సవాలలో భాగంగా ప్రత్యేక పూజల్లో 16 న సహస్ర కలిశాభిషేకాల మహోత్సవం,17 న హరిహర సహిత,సుబ్రమణ్యస్వామి, శాస్తా సహిత సువత్సల ఆంజనేయస్వామి దేవతామూర్తుల కళ్యాణ మహోత్సవాలు,18 స్థల దాతలతో పడిపూజ కార్యక్రమం చేపట్టనున్నట్లు పేర్కొన్నారు అయ్యప్పస్వామి 27 న పుష్పాభిషేకం,పడిపూజ,మండల పూజలు



ముగింపు కార్యక్రమాలు ఉంటాయని చెప్పారు అలాగే 2026 జనవరి 1 న పరకాల ఎమ్మెల్యే రేవూరి సునంద ప్రకాష్ రెడ్డితో పడిపూజ,మహా అన్నదాన కార్యక్రమం ఉంటుందనిట్రస్ట్ చైర్మన్ సింగిరికొండ మాధవశంకర్ గుప్తా, అధ్యక్షుడు సైఫా సురేష్ తెలిపారు శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి దేవాలయంలో శుక్రవారం 25 వ మండల పూజ మహోత్సవ రజతోత్సవ వేడుకలలో భాగంగా నిర్వహిస్తున్న మహా అన్నదాన కార్యక్రమం వరంగల్ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం జరుగగా జిల్లా అధ్యక్షులు గోనెల రవీందర్, కార్యదర్శి బూరల సత్యనారా




యణ కోశాధికారి ఇరుకు కోటేశ్వర రావు రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవునూరి అంజయ్య హాజరై ట్రస్ట్ సభ్యులతో కలిసి ప్రారంభం చేశారు. జిల్లా అధ్యక్షుడు గోనెల రవీందర్ మాట్లాడుతూ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహా అన్నదాన కార్యక్రమానికి 11 క్వింటాల బియ్యాన్ని అందిస్తున్నట్లు ప్రకటించారు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న నేపథ్యంలో శ్రీ ధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామి సేవా చారిటబుల్ ట్రస్ట్ మేనేజింగ్ సభ్యులు, దేవాలయ పునర్నిర్మాణ కమిటీ అధ్యక్షులు మాదారపు చంద్రశేఖర్ గుప్తా ఒక లక్ష రూపాయల విరాళాన్ని అందజేశారు. ఈ కార్యక్రమాలలో ట్రస్ట్ కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి కోశాధికారి దొడ్డ రవీందర్,ఉపాధ్యక్షులు ఇరుకు కోటేశ్వర్ రావు పబ్బా రమేష్, అనంతుల రాంనారాయణ, శ్రీరాముల శంకరయ్య, చక్ర కృష్ణమూర్తి పాలకుర్తి శ్రీనివాస్,వజినపల్లి శ్రీనివాస్, బొద్దుల దివాకర్, తక్కల్లపల్లి యుగంధర్ రావు, బండారిపల్లి చెంచారావు, కోమండ్ల గోపాల్ రావు,గండు రవి,దొడ్డ వేణు, మల్యాల రాజు, శ్రీరామ్ కిరణ్ మల్యాల ప్రవీణ్,ప్రతాపని శ్రీకాంత్,నర్సంపేట డివిజన్ రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గంధం నరేందర్ కార్యదర్శి సింగరికొండ మాధవ శంకర్, కోశాధికారి కురంగండ్ల రవి, పాల్గొన్నారు.



## ట్రాక్టర్ ఢీకొని 8వ తరగతి విద్యార్థిని మృతి

**జాతీయ బాలల దినోత్సవం రోజే నెలకొన్న విషాదం**

**కన్నీరు మున్నీరై విలపించిన కుటుంబ సభ్యులు గ్రామస్తులు**



దేవరుప్పుల నవంబర్ 14 మేజర్ న్యూస్ (సూర్య): ట్రాక్టర్ ఢీకొని 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని మృతి చెందిన ఘటన శుక్రవారం ఉదయం దేవరుప్పుల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్ఐ సృజన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని రాంబోజి గూడెం గ్రామానికి చెందిన నకిరెడ్డి కిష్టయ్య మమత దంప తుల కూతురు నకిరెడ్డి పూజ (13) చిన్నమడూర్ ప్రభుత్వ పాఠశాలలో 8వ తరగతి చదువుతుంది. శుక్రవారం జాతీయ బాలల దినోత్సవం కార్యక్రమానికి తను చదువుతున్న పాఠశాలకు సైకిల్ పై వెళుతున్న మార్గం మధ్యలో అనగా రాంబోజి గూడెం శివారుకు చేరుకునేసరికి సుమారు సమయం ఉదయం 8:30 అవుతుంది ఆ సమయంలో చిన్నమడూరు మైదం జోగేశ్వర్ కు చెందిన టీఎస్ 27 2115 గల ట్రాక్టర్ ను నడుపుతున్న అదే గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ గుర్రం కుమార్ అతివేగంగా, అజాగ్రత్తగా నడిపి సైకిల్ పై వెళుతున్న పూజను ఢీకొని మీది నుండి ట్రాక్టర్ తీసుకుపోగా తీవ్ర గాయాలైన పూజను చికిత్స నిమిత్తం ఒక ప్రైవేటు వాహనంలో జనగామ లోని వినూత్న ఆర్థోపెటిక్ హాస్పిటల్ కు తీసుకెళ్లగా అక్కడ డాక్టర్లు పరీక్షించి మార్గమధ్యంలోనే మరణించిందని నిర్ధారించారని నా కూతురు పూజ మరణానికి కారణమైన ట్రాక్టర్ డ్రైవర్ పై చట్టపరమైన చర్యలు తీసుకొని మాకు తగు న్యాయం చేయాలని మృతి చెందిన బాలిక తండ్రి నకిరెడ్డి కిష్టయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. పూజ మృతితో కుటుంబ సభ్యులు గ్రామస్తులు కన్నీరు మున్నీరై విలపించారు.

# పత్తి కొనుగోలులో ఎలాంటి ఇబ్బందులు పెట్టొద్దు

**కొనుగోలులో పారదర్శకత పాటించాలి**

**జిల్లాలో పత్తి కొనుగోళ్లు సజావుగా కొనసాగేందుకు ఏర్పాట్లు**

**కాటన్ మిల్లులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

చిట్యాల, నవంబర్ 14 మేజర్ న్యూస్: రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పత్తి కొనుగోలు ప్రక్రియను పూర్తి స్థాయిలో పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సీసీఐ అధికారులను ఆదేశించారు. పత్తి విక్రయాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయో తెలుసుకునేందుకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ శుక్రవారం చిట్యాల మండలంలోని ఆంజనేయ ఆగ్రో ఇండస్ట్రీస్ కాటన్ అండ్ జిన్నింగ్ మిల్లు, బాల మురుగన్ మిల్లుల్లో పత్తి కొనుగోళ్లను కలెక్టర్ పరిశీలించారు. పత్తి తేమ శాతం తూకం రైతుల నమోదు వివరాలు, కాపాస్ కిసాన్ యాప్లో నమోదులు వంటి అంశాలను సమగ్రంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ రైతుల తో ముఖాముఖీ మాట్లాడి కొనుగోలు సమయంలో ఎదురవుతున్న సమస్యలు, సౌకర్యాలు, మిల్లుల వద్ద లేబర్ అందుబాటు, తూకం పద్ధతి వంటి





అంశాలపై అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఇబ్బంది కలగకుండా అన్ని శాఖలు సమన్వయంగా పని చేస్తూ కొనుగోలు త్వరితగతిన సాగేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో పత్తి కొనుగోళ్లు సజావుగా



కొనసాగేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ సూచించారు. పత్తి కొనుగోలు ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించి అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, తహశీల్దార్ ఇమామ్ బాబా షేక్, సీసీఐ ఇంచార్జి పట్టాభి రామయ్య, మిల్లుల యజమానులు ఆకుల బాలచందర్, సాయి, సీసీఐ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పక్కా ప్రణాళిక ప్రకారం ధాన్యం కొనుగోళ్ల కేంద్రాలు నిర్వహించాలి

### ప్రత్యేక అధికారులు క్రమం తప్పకుండా ధాన్యం కేంద్రాలను, వసతి గృహాలను పరిశీలించాలి

### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,నవంబర్ 14, మేజర్ న్యూస్ (సూర్య): ప్రణాళిక ప్రకారం దాన్యం కొనుగోళ్ల కేంద్రాలు నిర్వహించాలనీ, ప్రత్యేక అధికారులు క్రమం తప్పకుండా ధాన్యం కేంద్రాలను, వసతి గృహాలను పరిశీలించాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. శుక్రవారం ఆయన జిల్లా స్థాయి, ప్రత్యేక అధికారులు, తహసిల్దారులు, వ్యవసాయ, సహకార, అన్ని విభాగాల అధికారులు,ఎంపీడీవోలులతో జిల్లా ప్రణాళిక, ధాన్యం కొనుగోళ్ళ కేంద్రాల నిర్వహణ, అన్ని సంక్షేమ వసతి గృహాల నిర్వహణ తదితర అంశాలపై ప్రత్యేక టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఇప్పటికె ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోళ్ల కేంద్రాల ద్వారా రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రక్రియ సజావుగా ముందుకు తీసుకు వెళ్లేందుకు ప్రతి ఒక్కరూ సమన్వయంతో కృషి చేయాలని సూచించారు, ప్రభుత్వం సూచించిన ప్రకారం జిల్లాలో ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీలు, ఐకెపి, గిరిజన కార్పొరేషన్, డిఆర్డిఏ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోళ్లను ప్రారంభించినా సందర్భంలో కేంద్రాలలో అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రత్యేక అధికారులు తమ పరిధిలోని మండలాలలో పర్యటించినప్పుడు ధాన్యం కొనుగోళ్ళ కేంద్రాలు, అన్ని సంక్షేమ వసతి గృహాల పర్యటన, పరిశీలన తప్పకుండా చెయ్యాలని, వసతి గృహాల లో ప్రస్తుత శీతాకాల నేపథ్యంలో విద్యార్థిని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, విద్యాసంస్థలలో పిల్లల యొక్క మానసిక స్థితిగతులపై దృష్టి పెట్టాలని వారికి అవసరం ఉన్నచోట మానసిక





వైద్య నిపుణుల చేత కౌన్సెలింగ్ ఇప్పించాలని, విద్య క్రీడలు తదితర అంశాలలో ప్రావీణ్యం కల్పించే విధంగా విద్యాబోధనలు అందించాలని సూచించారు, హెల్త్, ఎడ్యుకేషన్, న్యూట్రిషన్, సానిటేషన్ ల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్క ఉద్యోగి వారి పరిధిలో షెడ్యూలు ప్రకారం క్రమం తప్పకుండా విధిగా కేటాయించిన విధులను నిర్వర్తించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక అధికారులు, తహసిల్దారులు, సంబంధిత సిబ్బంది ధాన్యం కొనుగోలు కేంద్రాలు, వసతి గృహాల పరిశీలన చేయాలని ఆదేశించారు.పూర్తి స్థాయిలో పక్కా ప్రణాళిక ప్రకారం అన్ని విభాగాల సిబ్బంది సమన్వయంతో ధాన్యం కొనుగోల కేంద్రాల విజయవంతం చేయుటకు సిద్ధంగా ఉండాలని ఆయన ఆదేశించారు.అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. అనిల్ కుమార్, తొర్రూరు మండలం వెలికట్టే, అమ్మాపురం లలో ఏర్పాటుచేసిన కేంద్రాలను పరిశీలించారు, వెలికట్టులో మాయిశ్చర్ వచ్చి మిల్లులకు తరలించే ధాన్యాన్ని స్వయంగా పరిశీలించారు.జిల్లా స్థాయి అధికారులు ధాన్యం కొనుగోల కేంద్రాలను ఆయా మండలాల్లో తనిఖీలు చేశారు. కేసముద్రం లో ధాన్యం కొనుగోళ్ల కేంద్రాలను మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ ప్రారంభించారు. స్థానిక తహసిల్దార్ సంబంధిత సిబ్బంది ఉన్నారు.సిరోలు మండల కేంద్రంలో ధాన్యం కొనుగోళ్ళ కేంద్రాల ఏర్పాటులను పరిశీలిస్తున్న స్థానిక తహసిల్దార్ పున్నం చందర్,ఇనుగుర్తి మండల ప్రత్యేక అధికారి కృష్ణవేణి ధాన్యం కొనుగోళ్ల కేంద్రం, ఇనుగుర్తి మండల కేంద్రం వసతి గృహాన్ని పరిశీలించారు తొర్రూరు మండలం వెలికట్టే, అమ్మాపురం గ్రామాలలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోళ్ల కేంద్రాలను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ రెవెన్యూ. అనిల్ కుమార్, పౌరసరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్, ఉన్నారు. డోర్నకల్ మండల కేంద్రంలో కేజీబీవీ నీ స్థానిక తహసిల్దార్ రాఘవరెడ్డి పరిశీలించారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

### వరంగల్ కలెక్టర్ సత్య శారద

### ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్ సత్య శారద



రాయపర్తి నవంబర్ 14 మేజర్ న్యూస్ సూర్య : రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వ ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాల లో విక్రయించుకుని ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధర పొందాలని రైతులందరూ ఈ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ కలెక్టర్ సత్య శారద కోరారు శుక్రవారం మండల కేంద్రంలో ఐకెపి, పిఎసిఎస్, పెరికేడు గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహించే ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ పరిశీలించి సమర్థ నిర్వహణకు నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చేయాలని నిర్వాహకులకు ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతుల వద్ద నుండి కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ట్యాబ్ లో నమోదు చేసి వెంటనే లారీల ద్వారా మిల్లులకి తరలించాలన్నారు. ఇప్పటివరకు ఎంత ధాన్యం కొనుగోలు చేశారని అడిగి తెలుసుకున్నారు. తేమా శాతం చెక్ చేయాలని, ప్రతిరోజు సంబంధిత అధికారులు, మండల అధికారులు కేంద్రాలను పర్యవేక్షించాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ట్యాబ్ ఎంట్రీలు పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వం రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరను అందిస్తూ ఏ గ్రేడ్ ధాన్యం క్వింటాలుకు 2389 రూపాయలు, సాధారణ రకానికి 2369 రూపాయలు చొప్పున మద్దతు ధర చెల్లించడంతోపాటు సన్న రకానికి అదనంగా 500 రూపాయలు అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.కలెక్టర్ వెంట జిల్లా పరిషత్ సీఈవో, ఇంచార్జ్ డిఆర్డిఓ రామిరెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, సివిల్ సప్లై డిఎం సంధ్యారాణి,జిల్లా హార్టికల్చర్ అధికారి శ్రీనివాసరావు తాసిల్దార్ శ్రీనివాస్ మండల వ్యవసాయ అధికారి వీరభద్రం ఏపిఎం రవీందర్ కేంద్రాల నిర్వహకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఇష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు

### సింగరేణి జిఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి

### సింగరేణి ఉన్నత పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం

భూపాలపల్లి సూర్య, ప్రతినిధి నవంబర్ 14 మేజర్ న్యూస్: విద్యార్థులు ఇష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని సింగరేణి జిఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి అన్నారు. జవహర్లాల్ నెహ్రూ 136వ జయంతిని పురస్కరించుకుని సింగరేణి కాలరీస్ ఉన్నత పాఠశాల భూపాలపల్లి లో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ రాజేశ్వర్ రెడ్డి పాఠశాల కరస్పాండెంట్ పర్సనల్ మేనేజర్ కె,మారుతి లు హాజరై బాలల దినోత్సవం సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన విద్యార్థుల సైన్స్ ఎగ్జిబిట్లను సందర్శించి వారిని అభినందించారు. అదేవిదంగా సింగరేణికి సంబందించిన వివిద ఎగ్జిబిట్లను,





ఉపరితల గనులను సందర్శించాలని కోరారు. విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి విద్యను అభ్యసించాలని సూచించారు. అదేవిదంగా సిఎండి ఆదేశాలతో త్వరలో భూపాలపల్లిలో సిబిఎస్ఇ పాఠశాలను ప్రారంబిస్తున్నట్లు తెలిపారు . పాఠశాల కరస్పాండెంట్ విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ నెహ్రూ దూరదృష్టితో నిర్మించిన ఆనకట్టలను కాని యాడుతూ మన దేశం అబివృద్ది చెందుతున్న దేశాలలో ఒక దేశంగా ఉందని, విద్యార్థులు కూడా నెహ్రూ ను ఆదర్శంగా తీసుకుని బావి భారత పౌరులుగా దేశానికి సేవ చేయాలని కొరారు. బాలల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీల్లో సైన్స్ ఫెయిర్ లోని విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. తదనంతరం విద్యార్థులందరికి ప్రదానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయ బృందం తరుపున అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రదానోపాధ్యాయురాలు ఝాన్సీరాణి ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు విద్యార్థులు, వారి తల్లిదండులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవం



తాడ్వాయి నవంబర్ 14మేజర్ న్యూస్ సూర్య : మండలం లోని జెడ్ పి ఎస్ ఎస్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హాజరయిన సమగ్ర శిక్ష కోఆర్డినేటర్ అర్షం రాజు మాట్లాడుతూ కాటాపూర్ ఉన్నత పాఠశాలను మండలంలో మోడల్ స్కూల్ గా సెలెక్ట్ చేశామని అవకాశం ను పేరెంట్స్ విద్యార్థులు ఉపయోగించు కోవాలి అని అన్నారు. కోఆర్డినేటర్ సాంబయ్య మాట్లాడుతూ పిల్లలు చక్కగా చదువు కొని ఉన్నత స్థానానికి రావాలని పేరెంట్స్ విద్యార్థులను క్రమం తప్పకుండ బడికి పంపించాలని కోరారు. ఈ సందర్భంగా ఎంఇఓ గడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్తులు అంశాలలో చురుకుగా పాల్గొనడం చాలా సంతోషం అని వచ్చిన ప్రతి అవకాశం ను ఉపయోగించు కుంటేనే అభివృద్ధి చెందుతారని తెలిపారు. తల్లితండ్రులను ఇబ్బంది పెట్టకుండా సెల్ ఫోన్ వినియోగం తగ్గించుకొని చక్కగా చదువుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాటాపూర్ హెచ్ఎం సుధాకర్ ఉపాధ్యాయులు సక్కు,విజయ విద్యార్థులు పాల్గొన్నారు.

# పేరెంట్స్, టీచర్స్ సమావేశానికి విద్యార్థుల తల్లిదండ్రులు తప్పనిసరిగా హాజరు కావాలి



ప్రతిరోజు తమ పిల్లల కోసం కనీసం

15 నిమిషాలు కేటాయించి వారితో మాట్లాడాలి

హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

హనుమకొండ జూలైవాడలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో

పేరెంట్స్, టీచర్స్ సమావేశంలో పాల్గొన్న కలెక్టర్





హనుమకొండ సూర్య ప్రతినిధి, అక్టోబర్ 14, మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి నెల నిర్వహించే పేరెంట్స్, టీచర్స్ సమావేశానికి విద్యార్థుల తల్లిదండ్రులు తప్పనిసరిగా హాజరుకావాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. శుక్రవారం హనుమకొండ జులైవాడ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవం, పేరెంట్స్ టీచర్స్ సమావేశానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పాఠశాలలోని కంప్యూటర్ ల్యాబ్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న విద్య, పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, ఏకరూప దుస్తులు, మధ్యాహ్న భోజనం బాగున్నాయని అన్నారు. పిల్లలు బాగా చదువుతున్నారని, పాఠశాల వాతావరణం బాగుందన్నారు. పాఠశాలల్లో పీఈటి లేరని, మిగతా అన్ని సౌకర్యాలు బాగున్నాయని సమావేశంలో పాల్గొన్న విద్యార్థుల తల్లిదండ్రులు కలెక్టర్ కు తెలిపారు. సమావేశంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొని మాట్లాడారు. అనంతరం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ విద్యార్థులు మాట్లాడే విధంగా ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలన్నారు. పాఠశాలలో విద్యార్థుల అటెండెన్స్ శాతం తక్కువగా ఉందని ఎంఈఓ ను అడిగి తెలుసుకున్నారు. ఇప్పుడు పాఠశాలలో 386 మంది విద్యార్థులు చదువుతుండగా పేరెంట్స్ టీచర్స్ సమావేశానికి తక్కువమంది విద్యార్థుల తల్లిదండ్రులు హాజరయ్యారని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు తప్పనిసరిగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ కు హాజరుకావాలని సూచించారు. తమ పిల్లలు ఎలా చదువుతున్నారనేది తెలుసుకునేందుకు పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఉపాధ్యాయులంతా ఇంగ్లీషులోనే మాట్లాడుతున్నారని, ఇంగ్లీష్ భాషలో మాట్లాడే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ప్రతి నెల నిర్వహించే పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ కు విద్యార్థుల తల్లిదండ్రులు తప్పనిసరిగా రావాలన్నారు. పేరెంట్స్, పిల్లల మధ్య అంతరం కనిపిస్తుందని దీంతో పిల్లలు ఒత్తిడికి లేదా చెడు అలవాట్లకు లోనవుతున్నారని పేర్కొన్నారు. ప్రతిరోజు తమ పిల్లలతో తల్లిదండ్రులు 15 నిమిషాలు మాట్లాడాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లల మధ్య ఏర్పడిన అంతరాన్ని తల్లిదండ్రులే దూరం చేయాలన్నారు. పేరెంట్స్ పాత్రను ఎవరు పూడ్చ లేరని అన్నారు. పిల్లల భవిష్యత్తు దృష్ట్యా పేరెంట్స్ బాధ్యత ఎంతో ఉందన్నారు. పిల్లలతో కనీసం 15 నిమిషాలు కేటాయించి మాట్లాడటం ద్వారా వారిలో ఉన్న ఒత్తిడి ని తీసివేయవచ్చని, చెడు అలవాట్లకు లోను కాకుండా ముందుకు నడిపించవచ్చని తెలిపారు. వచ్చే పేరెంట్స్, టీచర్స్ సమావేశానికి మళ్లీ వస్తానని, అప్పుడు విద్యార్థుల తల్లిదండ్రులు ఎక్కువ సంఖ్యలో పాల్గొనేలా చూడాలన్నారు. పాఠశాలలోని ప్రీ ప్రైమరీ, ఒకటో తరగతితో పాటు తొమ్మిది, పదో తరగతు లను కలెక్టర్ సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. 9వ తరగతి విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ గురించి తెలుసా అని అడిగారు. వచ్చే నెలలో నిర్వహించే పేరెంట్స్ టీచర్ సమావేశానికి మీ తల్లిదండ్రులను తప్పనిసరిగా హాజరు కావాలని అన్నారు. ఇంగ్లీషులో ఎంతమంది విద్యార్థులు మాట్లాడగలరని కలెక్టర్ అడిగారు. ఇంగ్లీషులో స్వీయ నేపథ్యం గురించి చెప్పాలని కలెక్టర్ విద్యార్థులను అడిగారు. వచ్చే నెలలో పాఠశాలను మళ్లీ సందర్శిస్తానని, ఆంగ్ల భాషలో పట్టు సాధించాలని విద్యార్థులకు కలెక్టర్ సూచించారు. పదో తరగతి ని సందర్శించిన కలెక్టర్ అక్కడ జరుగుతున్న పాఠ్యాంశాన్ని తెలుసుకొని ''ఎనీ బడి కెన్ టాక్ ఎబౌట్ ఈ-వేస్ట్ '' అని విద్యార్థులను అడిగారు. అమ్మాయిలు కాన్ఫిడెంట్ గా చెప్పాలని సూచించారు. పాఠశాలలోనే ఉన్న ఉర్దూ మీడియం పాఠశాలను సందర్శించి విద్యార్థులు ఉపాధ్యాయులతో కలెక్టర్ మాట్లాడారు. వంటగదిని పరిశీలించి విద్యార్థుల కోసం వండిన భోజనాన్ని, ఇతర ఆహార పదార్థాలను కలెక్టర్ పరిశీలించారు.

### గుడ్ మార్నింగ్ మేడం.. హాయ్ మేడం అంటూ చిన్నారుల ఆత్మీయ పలకరింపు...

జులైవాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ అనంతరం పాఠశాలలోని ప్రీ ప్రైమరీ, ఒకటో తరగతులను కలెక్టర్ సందర్శించారు. ముందుగా ప్రీ ప్రైమరీ తరగతి గదికి వెళ్లిన జిల్లా కలెక్టర్ కు ఉపాధ్యాయురాలు, చిన్నారులు గుడ్ మార్నింగ్ మేడం అంటూ స్వాగతం పలికారు. చిన్నారులు హాయ్ మేడం అంటూ ఆత్మీయంగా పలకరించారు. చిన్నారులకు జిల్లా కలెక్టర్ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి తరగతి గదిలోని బోర్డు లో ఉన్న యానిమల్స్ బొమ్మలను చూపించి వాటి పేర్లను చెప్పగలరా అని అడిగారు. సాయి అనే విద్యార్థి బొమ్మల పేర్లను చెప్పాడు. అనంతరం ఒకటో తరగతిని సందర్శించి విద్యార్థులకు ఏ మాధ్యమంలో బోధిస్తున్నారని ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట హనుమకొండ ఎంఈఓ నెహ్రూ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భాస్కర్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించాలి

### కలెక్టర్ డాక్టర్ సత్య శారద

పర్వతగిరి (నవంబర్ 14) సూర్య న్యూస్ : కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా సూచించారు. శుక్రవారం మండలంలోని రావూరు అన్నారం గ్రామాల్లో డిఆర్డిఏ డి ఆర్డిఓ రామ్ రెడ్డి డీఎస్ఓ కిష్టయ్య మార్కెటింగ్ డిఎం సంధ్యారాణి లతో కలిసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. సెర్ప్- డిఆర్డిఏ (ఐకెపి) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాలు అందిస్తున్న సేవలు, సౌకర్యాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ రైతులతో మాట్లాడుతూ వర్షాలు వచ్చే అవకాశాలు ఉన్నందున టార్పాలిన్ షీట్ లోనే ధాన్యాన్ని నిల్వ ఉంచేలా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ధాన్యం చుట్టూ కందకాలను ఏర్పాటు తీసుకోవాలని సూచించారు. తేమ శాతం 17 ఉన్న ధాన్యాన్ని సెంటర్లకు అనుసంధానం





చేయబడిన మిల్లుకు తరలించాలని నిర్వాహకులకు సూచించారు. మిల్లర్ల నుండి పొందిన ట్రక్ షీట్లను వెంటనే ఓపిఎంఎస్ వివరాలను నమోదు చేయాలని తద్వారా రైతులకు మూడు రోజుల్లోనే వారి ఖాతాల్లో డబ్బులు జమ అయితాయని అన్నారు. రైతులకు మెరుగైన మెరుగైన సేవలందించుటకు సెంటర్ ఇన్చార్జి లతోపాటు అన్ని స్థాయిల ఉద్యోగులు అధికారులు కృషి చేయాలన్నారు. నిర్వహణలో కొనుగోలు కమిటీ మెంబర్లు సిబ్బంది సిబ్బందిని అలసత్వం వహించకుండా అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఈ సందర్భంలో కలెక్టర్ వెంట డిఆర్డిఓ రామిరెడ్డి డి.ఎస్.ఓ కృష్ణయ్య డిఎం సంధ్యారాణి తాసిల్దార్ వెంకటస్వామి ఏవో ప్రశాంత్ ఏపిఎం రాజేర్ సీసీలు సుధాకర్ కొమురయ్య ఆయా గ్రామాల సెంటర్ ఇన్చార్జీలు రాణి సంధ్య వివో ప్రతినిధులు కొనుగోలు కమిటీ నిర్వాహకులు వివిధ శాఖల అధికారులు సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

దేశ అభ్యుదయానికి సమాజ వికాసానీ

# గ్రంథాలయాలే మూల స్తంభాలు

### అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు)లెనిన్ వత్సల్ టొప్పో



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్.14, మేజర్ న్యూస్ (సూర్య ): దేశ అభ్యుదయానికి, సమాజ వికాసానికి గ్రంథాల యాలే మూల స్తం భాలు అని అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు)లెనిన్ వత్సల్ టొప్పో అన్నారు..శుక్రవారం మహబూబాబాద్ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టొప్పో ముఖ్య అతిథిగా పాల్గొని గ్రంథాలయ శాస్త్ర పితామహుడు డాక్టర్, ఎస్.ఆర్. రంగనాథన్, చాచా నెహ్రూ, చిత్రపటాలకు పూలమాలవేసి 'జ్యోతి ప్రజ్వలన ' చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, గతానికి వర్తమానానికి వారధి గ్రంథాలయాలని, నాటి తాళపత్ర గ్రంథాల నుంచి నేటి వెబ్ సోర్సెస్ వరకు ఎన్నో మార్పుల ద్వారా ప్రజలకు విజ్ఞాన అందిస్తున్నాయన్నారు. ముఖ్యంగా విద్యార్థు లు ప్రతిరోజు గ్రంథాలయాల కు వెళ్ళటం అలవాటు చేసుకుంటే దాని ప్రభావం వారి మేధస్సు పై తప్పక ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మోక్షం గుండం వెల్ఫేర్ సొసైటి చైర్మన్ షేక్ జానీ. సీనియర్ పాఠకుడు టి వీ రామ నరసయ్య. గ్రంథ పాలకులు జి విజేందర్. సిహెచ్ రవి రుద్రారపు వీరేందర్. ఎం విజయ్. బొడ్డుపల్లి భూలక్ష్మి. బి యాదమ్మ. ఎం నరేష్. గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

# పేద ప్రజల ఆరోగ్యానికి సంజీవనిలాంటిది సీఎంఆర్ఎఫ్

**కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుకు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ప్రజలు ఇచ్చిన తీర్పే నిదర్శనం**

**తెలంగాణ రాష్ట్రానికి అసలు సిసలైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**సంవత్సర కాలంలో స్టేషన్ ఘనపూర్ రూపురేఖలు మారనున్నాయి**

**స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతీ గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి**

**మాజీ ఉపముఖ్యమంత్రి ,స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



స్టేషన్ ఘనపూర్, నవంబర్14,మేజర్ న్యూస్(సూర్య):పేద ప్రజల ఆరోగ్యానికి సంజీవని లాంటిది ముఖ్యమంత్రి సహాయనిది అని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.శుక్రవారం స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని ఎస్ కన్వెన్షన్ లో ఏర్పాటు చేసిన స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణి కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ముందుగా భారతదేశ తొలి ప్రధాని, భారత రత్న పండిత్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్బంగా అయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. నెహ్రూ జయంతి బాలల దినోత్సవం సందర్బంగా చిన్నారులకు శుభాకాంక్షలు తెలిపారు. దేశానికి నెహ్రూ అందించిన సేవలు మరువలేనివన్నారు.అనంతరం నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలకు చెందిన 198 మంది ముఖ్యమంత్రి సహాయనిధి లబ్ధిదారులకు 1కోటి 05లక్షల 37వేల 250రూపాయల విలువగల చెక్కులను ఎమ్మెల్యే పంపిణి చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూజూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రతిపక్షాలు సోషల్ మీడియాలో ఎన్ని రకాల దుష్ప్రచారం చేసిన కాంగ్రెస్ పార్టీ విజయాన్ని అడ్డుకోలేక పోయారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ అందరి అంచనాలను తలకిందుకు చేస్తూ సుమారు 25వేల భారీ మెజారిటీతో విజయం సాధించారని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ అంటే మినీ ఇండియా



అని,జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బికారి నుండి బిలినియర్ వరకు ఉంటారని, అన్ని వర్గాల, రాష్ట్రాల వారు ఉండే జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరిగిన ఉప ఎన్నికల్లో ఈ విజయం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పని తీరుకు ప్రజలు ఇచ్చిన రెఫరెండమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు జూబ్లీహిల్స్ తీర్పును స్ఫూర్తిగా తీసుకోని మరింత ఉత్సాహంగా పని చేయాలని సూచించారు. డిసెంబర్ 15 లోగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాల్సిన అవసరం ఉందని, లేకపోతే గ్రామ పంచాయతీల కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే నిధులు లాప్స్ అయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. కావున రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో నియోజకవర్గంలోని ప్రతీ గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నియోజకవర్గ అభివృద్ధికి తీసుకువచ్చిన 1400కోట్ల అభివృద్ధి పనులను ప్రజల్లోకి బలంగా తీసుకు వెళ్లాలని సూచించారు. మన నియోజవర్గానికి వచ్చినన్ని నిధులు రాష్ట్రంలో ఏ నియోజకవర్గానికి రాలేదన్నారు.సంవత్సర కాలంలో స్టేషన్ ఘనపూర్ రూపు రేఖలు మారనున్నాయని తెలిపారు. గత 10 ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో ఎమ్మెల్యే మొదలుకొని ముఖ్యమంత్రి వరకు రాష్ట్రాన్ని అడ్డగోలుగా దోచుకున్నారని ఆరోపించారు. ఇప్పుడు కల్వకుంట్ల కుటుంబంలో వారి ఆస్తులెంతో వారికే తెలియదని ఏద్దేవా చేశారు. ప్రస్తుతం కల్వకుంట్ల కుటుంబంలో వాటాల కోసమే కవిత పార్టీ నుండి బయటకు వచ్చిందని అన్నారు. ఇది తాను అంటుంది కాదని కవిత చేసిన ఆరోపణలే చెప్తున్నాని తెలిపారు. కాంగ్రెస్ పార్టీపై ఆరోపణలు చేయడం కాదని,కవిత చేస్తున్న ఆరోపణలకు హరీష్ రావు, కేటీఆర్, కేసీఆర్ లు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. వరంగల్ లో నిర్మించే సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణానికి 1100 వందల కోట్లు మంజూరు చేస్తే అవి సరిపోవని అంచనాలను 1700 వందల కోట్లకు పెంచిన హరీష్ రావు 500 కోట్లను అక్రమంగా దోచుకున్నాడని ఆరోపించారు. పార్టీలో పాతవారికి తగిన ప్రాధాన్యత దక్కక పోతే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. మన మధ్య గొడవల వల్ల పార్టీకి నష్టం కలుగుతుందన్నారు.పార్టీకి నష్టం చేసే వారు పార్టీ నుంచి వెళ్లిపోయిన ఫరక్ పడదని అన్నారు. అందరం ఒకే కుటుంబమని కలిసికట్టుగా పని చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో నియోజకవర్గంలోని గ్రామ గ్రామాన కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని ఎమ్మెల్యే కోరారు.అనంతరం జూబ్లీ హిల్స్ లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం సాధించిన సందర్భంగాపార్టీ శ్రేణులు బాణాసంచా కాల్చి సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, చిల్పూర్ ఆలయ కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాజీ,బ్లాక్ కాంగ్రెస్ ఇంచార్జ్ నాగరబోయిన శ్రీరాములు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నూకల ఐలయ్య,పీఏసిఎస్ వైస్ చైర్మన్ చిర్ర నాగరాజు,మాజీ సర్పంచ్ పోగుల సారంగపాణి, స్టేషన్ ఘనపూర్, చిల్పూర్,రఘునాధ్ పల్లి మండలాధ్యక్షులు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి,గడ్డమీది సురేష్,కోళ్ల రవి నాయకులు అంబటి కిషన్ రాజు, బూర్ల శంకర్,మాదిరెడ్డి రాఘవరెడ్డి,ఎడవెళ్లి మల్లారెడ్డి, తెల్లాకుల రామకృష్ణ,గాదె సుధాకర్ బాబు,చేపూరి ప్రభాకర్,సింగపురం వెంకటయ్య, ఇతర ప్రజా ప్రతినిధులు, నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# వెంకటాపురంలో కాంగ్రెస్ సంబరాలు



వెంకటాపురం నూగూరు నవంబర్ నవంబర్ 14 సూర్య మేజర్ న్యూస్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి నవీన్ యాదవ్ అత్యదిక మెజారిటీ తో గెలిచిన సందర్భంగా వెంకటాపురం మండలంలో శుక్రవారం కాంగ్రెస్ నాయకులు బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు.స్థానిక రావి చెట్టుఅంబేద్కర్ కూడలి లో బాణాసంచా కాల్చి సంబురాలు నిర్వహించారు. కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ చిడెం మోహన్ రావు ,మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ జిల్లా ఉపాధ్యక్షులు మన్యం సునీల్ బాబు కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అద్యక్షులు శివ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు సాయి రమేష్ బాబు రంగయ్య నాయుడు మద్దుకూరి ప్రసాదు మురళి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పర్యావరణంపై వ్యాసరచన పోటీలు

**విజేతలకు మెమెంటోలు, ప్రశంసాపత్రాలు అందజేత**

ములుగు, నవంబర్ 14, మేజర్ న్యూస్ సూర్య : బాలల దినోత్సవం సందర్భంగా ములుగు మండలంలోని మోడల్ హై స్కూల్లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ అంశంపై విద్యార్థులకు శుక్రవారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు మెమెంటోలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మాధవి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేందుకు ఈ పోటీలు ఎంతగానో ఉపయోగపడ్డాయని, విజేతలను సన్మానించిన లయన్స్ క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ములుగు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు దేవిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పర్యావరణంపై విద్యార్థుల్లో అవగాహన పెరగాలన్న ఉద్దేశంతో వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. చిల్డ్రన్స్ డే సందర్భంగా అన్ని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రటరీ లయన్ చుంచు రమేష్, ఫాస్ట్ ప్రెసిడెంట్ మేరుగు రమేష్, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## నెక్కొండలో కాంగ్రెస్ సంబరాలు



నెక్కొండ నవంబర్ 14 మేజర్ న్యూస్ (సూర్య): జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి నవీన్ యాదవ్ అత్యదిక మెజారిటీ తో గెలిచిన సందర్భంగా నెక్కొండ మండలంలో శుక్రవారం కాంగ్రెస్ నాయకులు బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. స్థానిక అంబేద్కర్ కూడలి లో బాణాసంచా కాల్చి సంబురాలు నిర్వహించారు. కార్యక్రమంలో నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి ,మండల అధ్యక్షులు బక్కి అశోక్, డీసీసీ ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, కోశాధికారి కేవీ సుబ్బారెడ్డి, పట్టణ అధ్యక్షులు ఈదునూరి సాయికృష్ణ, రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు గరికపాటి హన్మంత్ రావు ,పోలిశెట్టి బాను ,నర్సంపేట కోర్టు ఏ జి పి బండి శివ, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు బక్కి నరేష్ ,మండలయూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సింగం ప్రశాంత్, సోషల్ మీడియా కన్వీనర్ రావుల తిరుపతి రెడ్డి ,బూర్గు నరేష్ కున్సొత్ శ్రీనివాస్ ,భూక్యా మిట్టు, బానోత్ రమేష్ ,బానోత్ శ్రీకాంత్, బోడ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవం



స్టేషన్ ఘనపూర్,నవంబర్14,మేజర్ న్యూస్ (సూర్య): బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీలోని బాలికల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం బాలల దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మిసరగండ్ల సంపత్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఈ పాఠశాల నుండి పదవి విరమణ పొందిన తెలుగు ఉపాధ్యాయుడు సిహెచ్ రవీందర్ వారి కాలనీవాసులు మిత్రులందరు కలిసి విద్యార్థిని, విద్యార్థులందరికీ స్పోర్ట్స్ యూనిఫామ్ అందజేయడం జరిగింది. ముఖ్యంగా వారిలో గాలి సాంబయ్య, మల్లెల సిద్ధిరాములు మందల నరసింహారెడ్డి, కుసుమ రమేష్, గొడిశాల పాండు, రంగు మధుకర్, గొర్ల కుమార్, సిరంగి జీవన్ కుమార్, క్షీరసాగర ప్రవీణ్, దవలాగర్ శ్రీనివాస్, వీరందరూ బృందావన్ కాలనీ సాయి నగర్ కాలనీ అలాగే ఈ పాఠశాల ఉపా. ద్యాయుడు బి. రవికుమార్ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు చంద్రశేఖర్ రెడ్డి ప్రధానోపాధ్యాయుడి ప్రోత్బలంతో 1,25,000 రూపాయలు వెచ్చించి 350 మంది విద్యార్థిని విద్యార్థులందరికీ స్పోర్ట్స్ యూనిఫాం అందజేయడం జరిగింది. అదేవిధంగా పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు వరంగల్ నుండి వచ్చిన దాతలందరికి ముఖ్యంగా గాలి సాంబన్న మల్లెల సిద్ధిరాములు, విరమణ పొందిన తెలుగు ఉపాధ్యాయుడు రవీందర్ కు ధన్యవాదాలు తెలియజేశారు.

## విద్యార్థులకు బుక్స్,పండ్లు పంపిణీ



గీసుగొండ నవంబర్ 14 మేజర్ న్యూస్ (సూర్య)బాలల దినోత్సవం సంధర్భంగా మండలములోని మచ్చాపూర్ గ్రామములోని ప్రభుత్వ పాఠశాలలో పూర్వ విద్యార్థి వేల్పుల సురేష్ అధ్వర్యంలో విద్యార్థులకు పండ్లు,నోట్ బుక్స్,పెన్నులు,పెన్సిల్, ఎరేజర్, షార్ప్ నర్ లను శుక్రవారం అందచేశారు. భారత దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఉపాద్యాయులు, విద్యార్థుల తో కలసి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సంధర్భంగా సురేష్ మాట్లాడుతూ పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు వార్షిక పరీక్షలలో 10/10 జిపిఎ సాధిస్తే ప్రోత్సాహకంగా ఐదు వేల రూపాయలు అం దిస్తామన్నారు.ఈ కార్యక్రమములో ప్రధానోపాధ్యాయులు యస్. రవీందర్, కరుణ కుమారి, ఉపాద్యాయులు ఉల్లి పద్మజ అన్నపూర్ణ, తిరుపతి,సంపత్,సౌందర్య,మర్రి విశ్వంత్,లక్క చందు,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# జనరల్ నాలెడ్జ్ పుస్తకాల పంపిణీ

నెక్కొండ నవంబర్ 14 మేజర్ న్యూస్ (సూర్య):నెక్కొండ మండలం అప్పల రావుపేట గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయులు మడత శ్రీనివాస్ గౌడ్ జలాదేవి దంపతులు బాలల దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం విద్యార్థులకు జనరల్ నాలెడ్జ్ పుస్తకాలను పంపిణీ చేశారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కొండపర్తి రవీందర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో విద్యార్థులకు జనరల్ నాలెడ్జ్ పుస్తకాలు, పెన్నులు అందించారు. వివిధ రకాల పోటీ పరీక్షలకు ఈ పుస్తకాలు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయన్నారు. రిటైర్డ్ ఉపాధ్యాయులు శ్రీనివాస్ ఉద్యోగ విరమణ అనంతరం కూడా విద్యార్థులకు ఉపయుక్తమైన కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని ప్రధానోపాధ్యాయులు అన్నారు. అలాగే పాఠశాలలో పనిచేస్తున్న ఇంగ్లీష్ ఉపాధ్యాయులు సౌరపు యాకయ్య సమ్మేటివ్ అసెస్మెంట్ పరీక్షలలో ప్రతిభ చాటిన విద్యార్థులు ఇందు, హర్షిని సన ,ప్రణయ్ లను శాలువా కప్పి అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు బూరుగుపల్లి శ్రావణ్ కుమార్, తంగళ్ళపల్లి రవీంద్రనాథ్, మిట్టపల్లి గీత, సౌరపు యాకయ్య ,కంప భూలక్ష్మి, సాంబారీ వెంకటరాజం, మార్కెట్ దయాకర్ తేజావత్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



### ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

నెక్కొండ మండలం అపాలరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్వర్గీయ ప్రధాని జవహర్లాల్ నెహ్రూ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బాలల దినోత్సవ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి ప్రధానోపాధ్యాయులు రవీందర్ ,ఉపాధ్యాయులు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమం అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు.





# నేటి బాలలే రేపటి పౌరులు

### ఘనంగా బాలల దినోత్సవం ఆటపాటలతో సందడి

### వర్ధన్నపేట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్

వర్ధన్నపేట నవంబర్ 14 మేజర్ న్యూస్ సూర్య: నేటి బాలలే రేపటి పౌరులని చిన్నారులు ఉన్నత చదువులు అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వర్ధన్నపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగబిల్లి రవీందర్ అన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా శుక్రవారం పాఠశాలలో మొదటగా చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు వివిధ వేషధారణలో అల్లరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు రవీందర్ మాట్లాడుతూ విద్యార్థులు జవహర్లాల్ నెహ్రు గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. రేపటి తరాన్ని అన్నివిధాలా శక్తివంతంగా, సమర్థవంతంగా తీర్చిదిద్దడం కోసం వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోంది. బాలలకు చదువు చెప్పిస్తే అది వారి పరిపూర్ణ వికాసానికి దోహదం చేస్తుందని అన్నారు. కల్మషం లేని మనసులు చిన్నారులకే సొంతమన్నారు. మంచి ఆలోచనలు పెంపొందేలా బాలల చుట్టూ ఆరోగ్యకర వాతావరణం ఉండాలని తెలిపారు. పాఠశాల స్థాయి నుంచి వారికి మనో వికాసం కలిగేలా స్వేచ్ఛాయుతమైన, ఆహ్లాదకరమైన పరిస్థితులు తీసుకురావాలని అన్నారు. నైతిక విలువలతో కూడిన విద్యను అందించడం తప్పనిసరి అని చెప్పుకొచ్చారు. మన దేశ సంస్కృతి సంప్రదాయాల విలువలు తెలియచెప్పాలని అప్పుడే భవిష్యత్ పౌరులు సామాజిక బాధ్యత కలిగినవారై, దేశ భక్తి పూరితంగా మనో నిబ్బరంగా ఉంటారన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులలోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బ్యుల బెట్రిస్, రాజకుమారి, ఎం అనిత, మహమ్మద్ రహీం, తాళ్లపల్లి శ్రీనివాస్, గాయాల సుమన్, తదితరులు పాల్గొన్నారు.







# అమ్మకు అక్షరమాల విజయవంతం చేయాలి

### గీసుగొండ ఎంపీడీవో- వి.కృష్ణవేణి

### ప్రగతి మండల సమాఖ్యలో ఉల్లాస్ శిక్షణ




గీసుగొండ నవంబర్ 14 మేజర్ న్యూస్ (సూర్య): అమ్మకు అక్షరమాల కార్యక్రమాన్ని మండలంలో విజయవంతంగా పూర్తి చేయాలని గీసుగొండ ఎంపీడీవో కృష్ణవేణి పిలుపునిచ్చారు.గ్రామీణ పేదరిక నిర్మూల సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రగతి మండల సమాఖ్య కార్యాలయంలో అమ్మకు అక్షరమాల కార్యక్రమం ఎమ్మెస్ ఓబి అధ్యక్షతన జరిగింది.ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఎంపీడీవో వెన్న కృష్ణవేణి ప్రారంభించారు.కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా అడల్ట్ ఎడ్యుకేషన్ డిప్యూటీ డైరెక్టర్ రమేష్ రెడ్డి,మండల ప్రాజెక్టు మేనేజర్ ముక్కెర ఈశ్వర్ లు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంపీడీవో కృష్ణవేణి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి పథంలో ప్రయాణిస్తున్నారని,కానీ కొంతమంది నిరక్షరాస్యతతో విద్యలో వెనుకబాటు తనంలో ఉండడం కారణంగా నూన్యత భావంతో ఉన్నారని,వారిని సభ్య సమాజంలో అక్షరాస్యులుగా తీర్చిదిద్దడానికి ఈ శిక్షణకు వచ్చిన వివో ఏలు, గ్రామ సంఘ ప్రతినిధులు,వారి గ్రామాల్లో జరిగే అమ్మకు అక్షరమాల అనే ఈ కార్యక్రమాన్ని మండలంలో విజయవంతంగా పూర్తి చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం డిప్యూటీ డైరెక్టర్ రమేష్ మాట్లాడుతూ గ్రామ



సంఘాల పరిధిలో నిరక్షరాస్యులను ఇప్పటికే గుర్తించడం జరిగిందని,వారికి 90 రోజులపాటు అక్షరాస్యతపై అవగాహన కల్పిస్తూ,నిత్య వాడుకలో విద్యతో సంబంధమున్న చిన్న చిన్న కార్యక్రమాల ద్వారా అక్షరాలను నేర్పడమే.. అమ్మకు అక్షరమాల అనే ప్రక్రియ ద్వారా కొనసాగుతుందని.. ఉల్లాస్ ప్రాజెక్టు ద్వారా ఈ కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో నిరక్షరాస్యుల చెంతకు తీసుకుపోతూ అక్షరాస్యులుగా తీర్చిదిద్దరమే లక్ష్యంగా,దీనికిగాను గ్రామీణ పేదరిక నిర్మూల సిబ్బందిని, గ్రామ సంఘం వేదికలుగా చేసుకొని ముందుకు పోతున్నామని తెలిపారు.మండల ప్రాజెక్టు మేనేజర్ ముక్కెర ఈశ్వర్ మాట్లాడుతూ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ద్వారా ఏ కార్యక్రమాన్ని చేపట్టిన విజయం సాధించడంలో గ్రామస్థాయి వీవోఏలు, మహిళా సంఘాల సభ్యులు ముందంజలో ఉంటారని, మహిళ సంఘ సభ్యుల నిరక్షరాస్యతను నిర్మూలించడానికి అమ్మకు అక్షరమాల కార్యక్రమంలో పూర్తిస్థాయిలో నిబద్ధతతో లక్ష్యం సాధించడానికి వివో స్థాయిలో ప్రతి ఒక్కరు పని చేయాల్సిందిగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా సీఆర్పీలు స్వరూప, నసీమా,ఎమ్మెస్ ఓబి శిల్ప, శారద,కమ్యూనిటీ కోఆర్డినేటర్ నరసయ్య, ఆపరేటర్ నాగరాజు, జయంతిక, వివిధ గ్రామాల వివోఏలు ప్రతినిధులు రజియా, మమత ,ఉమా, రజిత , జోష్ణ,భవాని హేమలత, కిరణ్, సాంబరాజు, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# కల్లు గీత కార్మికుల సమస్యలపై ప్రభుత్వ నిర్లక్ష్యం తగదు

### ఈనెల 28న చలో సూర్యాపేటకు పిలుపు

ములుగు, నవంబర్ 14, మేజర్ న్యూస్ సూర్య :కల్లు గీత కార్మికుల సమస్యలపై ప్రభుత్వం స్పందించకుండా 2 సంవత్సరాలు గడపడం బాధాకరమని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గుండెబోయిన రవి గౌడ్, కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ములుగు సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశంలో వారు మాట్లాడారు. తాటి చెట్ల నుంచి పడి గాయపడిన లేదా మరణించిన గీతకార్మికులకు పెండింగ్లో ఉన్న రూ.12 కోట్ల ఎక్స్గ్రేషియా వెంటనే విడుదల చేయాలని, తాడి కార్పొరేషన్కు సంబంధించిన చెక్కులను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతి గీత కార్మికునికి సేఫ్టీ మొకులు అందించడంతో పాటు, 50 ఏళ్ల నిండిన వారికి ఎటువంటి షరతులు లేకుండా వృత్తి పింఛన్ మంజూరు చేయాలని కోరారు.ఏజెన్సీ ప్రాంత గీతకార్మికుల సమస్యలపై గతంలోనే అసెంబ్లీలో ప్రస్తావించినా, ఇప్పటి వరకు ప్రభుత్వ స్పందన లేకపోవడం సరికాదని వారు విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలుకాని పరిస్థితి కల్లోలం సృష్టిస్తోందన్నారు. ఈ నేపథ్యంలో ఈనెల 28న సూర్యాపేటలో భారీ బహిరంగ సభ



నిర్వహిస్తున్నామని, జిల్లా వ్యాప్తంగా ప్రతి సొసైటీ నుండి ఇంటికో గౌడు – ఊరుకో వాహనం తీసుకుని పెద్ద సంఖ్యలో తరలి రావాలని కోరారు. ఈ సమావేశంలో ఉయ్యాల మధుకర్ గౌడ్, రుద్రబోయిన మల్లేష్ గౌడ్, పులి రమేష్ గౌడ్, మామిండ్ల సంపత్ గౌడ్, మునిగాల సుధాకర్ గౌడ్, నక్క యాకయ్య గౌడ్, వత్సవాయి సారయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చక్కని కార్యాచరణతో ఉన్నత శిఖరాలకు చేరాలి: గందె రమేష్

ములుగు, నవంబర్ 14, మేజర్ న్యూస్ సూర్య: జీవితంలో సత్ఫలితాలు సాధించాలంటే ప్రతి విద్యార్థి చక్కని ప్రణాళిక, కార్యాచరణతో ఉన్నత శిఖరాలకు చేరాలని ప్రధానోపాధ్యాయులు గందె రమేష్ అన్నారు. మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా శుక్రవారం పాఠశాలలో నిర్వహించిన స్వయం పరిపాలన దినోత్సవం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు విద్యార్థులు స్వయంగా ప్రణాళిక చేసుకొని, ఉపాధ్యాయుల పాత్రలో నిలిచి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన తీరు ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఇదే క్రమశిక్షణ, ఇదే కార్యాచరణ నిజ జీవితంలో పాటించినట్లయితే అద్భుత విజయాలు సాధించడం ఖాయమన్నారు. స్వయం పరిపాలనా దినోత్సవంలో నునావత్ సాయిచరణ్ ప్రధానోపాధ్యాయుడి పాత్రలో, 10వ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయుల పాత్రల్లో వ్యవహరించారు. విద్యార్థులే తరగతులకు బోధించడం విశేషం. అనంతరం జరిగిన సమావేశంలో పలు మంది విద్యార్థులు తమ అనుభూతులను పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు క్యాతం రాజేందర్, పిట్టల మల్లయ్య, శిరుప సతీష్ కుమార్,



తోట చంద్రమౌళి, మహమ్మద్ జాఫర్ అలీ, కేశబోయిన మదన్ మోహన్, గైని సతీష్, దొంతి సత్యం, బైకాని రజితతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చక్కని కార్యాచరణతో ఉన్నత శిఖరాలకు చేరాలి : గందె రమేష్



ములుగు, నవంబర్ 14, మేజర్ న్యూస్ సూర్య : జీవితంలో సత్ఫలితాలు సాధించాలంటే ప్రతి విద్యార్థి చక్కని ప్రణాళిక, కార్యాచరణతో ఉన్నత శిఖరాలకు చేరాలని ములుగు బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గందె రమేష్ అన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా శుక్రవారం పాఠశాలలో నిర్వహించిన స్వయం పరిపాలన దినోత్సవం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు విద్యార్థులు స్వయంగా ప్రణాళిక చేసుకొని, ఉపాధ్యాయుల పాత్రలో నిలిచి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన తీరు ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఇదే క్రమశిక్షణ, ఇదే కార్యాచరణ నిజ జీవితంలో పాటించినట్లయితే అద్భుత విజయాలు సాధించడం ఖాయమన్నారు. స్వయం పరిపాలనా దినోత్సవంలో నునావత్ సాయిచరణ్ ప్రధానోపాధ్యాయుడి పాత్రలో, 10వ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయుల పాత్రల్లో వ్యవహరించారు. విద్యార్థులే తరగతులకు బోధించడం విశేషం. అనంతరం జరిగిన సమావేశంలో పలు మంది విద్యార్థులు తమ అనుభూతులను పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు క్యాతం రాజేందర్, పిట్టల మల్లయ్య, శిరుప సతీష్ కుమార్, తోట చంద్రమౌళి, మహమ్మద్ జాఫర్ అలీ, కేశబోయిన మదన్ మోహన్, గైని సతీష్, దొంతి సత్యం, బైకాని రజితతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## వైద్య ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి: యాద నాయక్




ములుగు, నవంబర్ 14, మేజర్ న్యూస్ సూర్య : వైద్యశాఖలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే తీవ్రమైన ఉద్యమాలు తప్పవని తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. యాద నాయక్ హెచ్చరించారు. ములుగు జిల్లా యూనియన్ జనరల్ బాడీ సమావేశం శుక్రవారం మంజుల అధ్యక్షతన సీఐటీయూ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా యాద నాయక్ మాట్లాడుతూ కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల పెండింగ్ వేతనాలు చెల్లించకపోవడం, పని భారం పెరగడం, ముఖ్యమైన పోస్టులు ఖాళీగా ఉండడం వంటి సమస్యలు తీవ్రతరమవుతున్నాయని పేర్కొన్నారు. ఏఎన్ఎంల పనిభారం తగ్గించడంతో పాటు పెండింగ్లో ఉన్న 2246 ఏఎన్ఎం, 2300 నర్సింగ్ ఆఫీసర్, 1284 ఎల్టి, 735 ఫార్మసిస్ట్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ, సమాన పనికి సమాన వేతనం, ఆరోగ్యశ్రీ ఆరోగ్యమిత్రుల వేతనాల పెంపు, 104 ఉద్యోగులకు జీతాల విడుదల, స్వంత జిల్లాల్లో నియామకం వంటి కీలక సమస్యలను ప్రభుత్వం అత్యవసరంగా చూసుకోవాలని కోరారు. నవంబర్ 18న సంగారెడ్డిలో జరిగే రాష్ట్ర మహాసభలను ఉద్యోగులంతా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్, యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జె. సుధాకర్ ప్రసంగించగా, జమున రాణి, వజ్ర, పద్మ, విజయలక్ష్మి, సులోచన, స్వప్న, సీత, కౌసల్య, తిరుపతమ్మ, సరిత, నాగమణి, ఎర్రమ్మ తదితరులు పాల్గొన్నారు.



# రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యం: ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

### ఇందిరమ్మ రాజ్యంలో పేదల కలలు సాకారం

### అభివృద్ధి సంక్షేమానికి సముచిత ప్రాధాన్యం... ఎమ్మెల్యే వెల్లడి

నెక్కొండ నవంబర్ 14 మేజర్ న్యూస్ ( సూర్య):రైతు సంక్షేమానికి తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తున్నదని, తుఫాను వల్ల నష్టపోయిన రైతులను అన్ని రకాలుగా ఆదుకుంటామని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు నెక్కొండ మండలం బొల్లికొండలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. రైతులకు కనీస గిట్టుబాటు ధర కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాలలో అధిక ధరలు పొందేందుకు రైతులు కనీస నాణ్యత ప్రమాణాలను పాటించాలని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ హరీష్ రెడ్డి , ఎంపీడీవో లావణ్య, ఎంపీ ఓ దయాకర్ , ఏవో నాగరాజు , జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు రజిత , ఏపిఎం కిరణ్ కుమార్, సిసి మంజుల, వివో ఏ దివ్య, ఎస్త్సు మహేందర్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు బట్టి అశోక్ డిసిసి ప్రధాన కార్యదర్శి హరిప్రసాద్, నాయకులు దేవేందర్రావు సుబ్బారెడ్డి సాయికృష్ణ చెన్నకేశవులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

#### బొల్లికొండలో ఇందిరమ్మ ఇంటికి గృహప్రవేశం ...

నెక్కొండ,నవంబర్ 14 మేజర్ న్యూస్ (సూర్య): ఇందిరమ్మ రాజ్యంలోనే నిరుపేదల కలలు సాకారం అవుతాయని మరోసారి నిరూపించబడ్డాయని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. పేదవారి సొంతింటి కలను సాకారం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. నెక్కొండ మండలం బొల్లికొండ గ్రామంలో శుక్రవారం ఇందిరమ్మ ఇల్లు పథకంలో భాగంగా నిర్మించిన ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అన్ని వర్గాల ప్రయోజనాలను కాంగ్రెస్ ప్రభుత్వం కాపాడుకుంటూ ముందుకు సాగుతున్నదన్నారు. సంక్షేమం



,అభివృద్ధి సమతుల్యం చేసి పాలన సాగిస్తున్నామని గుర్తు చేశారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు, నెక్కొండ మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, డీసీసీ ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్ ,ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్న కేశవులు, కోశాధికారి కేవీ సుబ్బారెడ్డి, రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఈదునూరి సాయికృష్ణ ,ఉపాధ్యక్షులు , హన్మంత్ రావు పోలిశెట్టి బాను నర్సంపేట కోర్టు ఏ జి పి బండి శివ, మార్కెట్ డైరెక్టర్ లు రావుల మహిపాల్ రెడ్డి , కొమురయ్య,రమేష్, ఖలీల్ రత్నం, పాపి రెడ్డి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, సోషల్ మీడియా కన్వీనర్ రావుల తిరుపతి రెడ్డి, మైనారిటీ నాయకులు ,షబ్బీర్ ,అన్వర్ బూర్గు నరేష్ ఈదునూరి ప్రభాకర్ ,ఉడుగుల అశోక్ , వడ్డే యాకాంబ్రం, బొల్లికొండ మాజీ సర్పంచ్ బానోత్ శ్రీధర్ చంద్రు డప్పు వెంకన్న రాంపెల్లి శ్రవణ్, ఎంపీడీఓ లావణ్య,హోసింగ్ పీడీ, ఏఈ , ఎంపీవో దయాకర్,పలువురు



కాంగ్రెస్ మండలనాయకులు పాల్గొన్నారు.





## ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల నుండి సిసి రోడ్ పనుల ప్రారంభం

జఫర్ గడ్, నవంబర్ 13 మేజర్ న్యూస్ సూర్య:మండలంలో ని రఘునాథ్ పల్లి గ్రామంలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల నుండి మంజూరు అయిన పది లక్షల రూపాయల తో నిర్మించిన సిసి రోడ్డు పనులను స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశాలతో శుక్రవారం తాజా మాజీ సర్పంచ్ బొమ్మినేని శ్రీదేవి పెద్దిరెడ్డి, ఎంపీటీసీల ఫోరం మాజీ జిల్లా అధ్యక్షులు ఎడ్ల వెంకటస్వామి లు ప్రారంభించారు. 10 లక్షలు నిధులు మంజూరు చేయించిన కడియం శ్రీహరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ బొమ్మినేని శ్రీదేవి పెద్దిరెడ్డి తాజా మాజీ ఎంపీటీసీల పోరం జనగాం జిల్లా అధ్యక్షులు ఎడ్ల వెంకటస్వామి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మర్రి సుధీర్ రెడ్డి బొమ్మినేని రాజిరెడ్డి బొమ్మినేని పాపిరెడ్డి టేకుమట్ల కనకయ్య చల్ల సమ్మయ్య తాజా మాజీ వార్డ్ నెంబర్లు ఎడ్ల శేఖర్ ఎడ్ల రామచందర్ ఎడ్ల తిమోతి చింతల శంకర్ భోగం సాయిలు నీలకంటి కుమారస్వామి భోగం ఎల్లయ్య ముప్పిడి అనిల్ రెడ్డి మల్ల చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు

# ఎన్నికల్లో గెలుపుపై విజయోత్సవాలు



### జూబ్లీహిల్స్ గెలుపుతో టపాకాసులు పేల్చిన కాంగ్రెస్ నాయకులు

### బీహార్ విజయంతో బీజేపీ సంబురాలు

ములుగు, నవంబర్ 14, మేజర్ న్యూస్ సూర్య : రాష్ట్రలోని జూబ్లీహిల్స్ నియోజకవర్గం, బీహార్ రాష్ట్రంలో ఎన్నికల విజయోత్సవాల సంబురాలు ములుగు జిల్లాలో జరిగాయి. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం సాధించడంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు జిల్లా కేంద్రంలో బాంబులు కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. రాష్ట్ర మంత్రి సీతక్క అభ్యర్థి విజయం కోసం ఎంతో కృషి చేశారని, పార్టీ నేతలందరూ జూబ్లీహిల్స్ లో ప్రచారం చేసి విజయానికి కారణమయ్యారని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా సూర్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి, పీఏసీఎస్ చైర్మన్ బొక్క సత్తిరెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ కొండం రవీందర్ రెడ్డి, నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

#### బీజేపీ ఆధ్వర్యంలో సంబురాలు

బీహార్ లో ఎన్డీఏ ఘన విజయం సాధించడంతో ములుగులో బీజేపీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు భూక్యా జవహర్ లాల్ నేతృత్వంలో ములుగులోని ప్రధాన సర్కిల్ లో టపాసులు పేల్చి, డీజే పాటలతో నినాదాలు చేశారు. కేంద్రంలోని నరేంద్రమోదీ నాయకత్వంలో సుపరిపాలన కొనసాగుతోందని, రానున్న రోజుల్లో



తెలంగాణలో సైతం బీజేపీ గెలుపు తథ్యమని రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చింతలపూడి భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. బీహార్ ఎన్నికల్లో గెలుపుకు కృషిచేసిన నాయకులు, కార్యకర్తలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొత్త సురేందర్, శ్రీలమంతుల రవీంద్రాచారి, నగరపు రమేశ్, జినుకల కృష్ణాకర్ రావు, గంగిశెట్టి రాజ్కుమార్, సూర్యదేవర విశ్వనాథ్, గాదం కుమార్, రవి రెడ్డి, రాయంచు నాగరాజు, హేమాద్రి, పాపిరెడ్డి, కట్టన్న, రెడ్డి శ్రీనివాస్, కాసర్ల సురేశ్, గంగుల రాజ్కుమార్, ప్రేమ్ సింగ్, ఎల్కతుర్తి శ్రీహరి, రాజన్న, రతన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు మండల కేంద్రంలో

# ఏరులై పారుతున్న గుడుంబా

**- కనీసం పట్టించుకోని సంబంధిత అధికారులు**

**- మిట్ట మధ్యాహ్నం రోడ్లపై తప్ప తాగి దొర్లుతున్న గుడుంబా ప్రియులు**

ఆత్మకూరు నవంబర్ 14, మేజర్ న్యూస్ (సూర్య): ఆత్మకూరు మండలం కేంద్రంలో లో తెలంగాణ ప్రభుత్వం నిషేధిత గుడుంబా ఏరులై పారుతుంది కనీసం అటువైపు కన్నెత్తి కూడా చూడని అధికారులు నిరుపేదలైన కూలీలు చిరు వ్యాపారులు ,డబ్బులు ఉన్నా లేకున్నా కేవలం అతి తక్కువ ధరకు దొరికే గుడంబకే పరిమితమయ్యారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిషేధించిన గుడుంబా ఆత్మకూర్ మండల కేంద్రంలో ఏరులై పారుతుంది గుడుంబావలన పేద ప్రజలు దాన్ని సేవించి ఎంతో అనారోగ్యానికి గురవుతున్నారు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు స్వయంగా నిషేధ గుడుంబాను అరికట్టాలని ఆదేశించిన కూడా ఆత్మకూరు మండలంలో ఇది అమలు కావడం లేదు .దీన్ని అమలు చేసే బాధ్యత సంబంధిత అధికారులకు లేదా అని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు పేద ప్రజల



ప్రాణం పోతున్నా పట్టించుకోరా, ప్రభుత్వ అధికారులు ఏం చేస్తున్నారని ఆత్మకూర్ మండల ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు రాష్ట్ర ప్రభుత్వం నిషేధించిన గుడుంబా కేంద్రాలను గుర్తించి వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు అధికారులను కోరుచున్నారు.

# జూబ్లీహిల్స్ గెలుపుతో పార్టీ శ్రేణులు సంబరాలు



**- బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్న కాంగ్రెస్ నాయకులు**

కొత్తగూడ,నవంబర్ 14 (మేజర్ న్యూస్ (సూర్య ) : హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గెలవడం ద్వారా కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో ఉన్న నమ్మకం మరో సారి రుజువైందని కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షుడు వజ్జ సారయ్య, అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ అఖండ మెజారిటీతో గెలుపొందడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ నాయకులు మండల కేంద్రంలోని అంబేద్కర్



సెంటర్లో స్వీట్లు పంచుతూ,బాణాసంచా పేల్చుతూ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు వజ్జ సారయ్య మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ పదేళ్ళ పాలనా అహంకారానికి రె%శీ%డేళ్ళ కాంగ్రెస్ అభివృద్ధికీ జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఘన విజయం సాధించిన నవీన్ యాదవ్ కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. సిఎం రేవంత్ రెడ్డి రెండేళ్ల పరిపాలనకు ప్రజలు ఇచ్చిన ఆశీర్వాదం ఈ విజయం అని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం



ప్రవేశపెట్టిన పథకాలు దేశానికే ఆదర్శం అని,ప్రజా సంక్షేమానికే జూబ్లీహిల్స్ ప్రజలు పట్టం కట్టారని, జూబ్లీహిల్స్ ప్రజలు అభివృద్ధిని కోరుకొని రేవంత్ రెడ్డికి అండగా నిలిచారని అన్నారు. ఎన్నిక ఏదైనా విజయం కాంగ్రెస్ పార్టీదే అని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశా పెట్టిన పథకాలను ప్రజలకు వివరించి స్థానిక సంస్థలలో కాంగ్రెస్ పార్టీ గెలుపు లక్ష్యంగా పార్టీ శ్రేణులు అందరూ కలిసి పని చేయాలని ఈ విజయం పట్ల ప్రజలందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మండల నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు



కొత్తగూడ నవంబర్ 14 (మేజర్ న్యూస్ (సూర్య) కొత్తగూడ మండల కేంద్రంలోని ఎంపీయూపిఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గుమ్మడి లలిత, ఆధ్వర్యంలో నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా బాలలదినొత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈసందర్భంగాఉపాధ్యాయులు విద్యార్థులకు ఆటల పోటీలు, క్విజ్ పోటీలు, వ్యాసరచన, పాటల పోటీలు నిర్వహించడం. జరిగింది, విద్యార్థులు ఆనందోత్సాహాలతో మధ్య ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు, ప్రధానోపాధ్యాయురాలు బహుమతులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నామాల మోహన్, బేబి, రాధిక, భారతి, శంకర్, భరత్, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# తాటికొండలో అంబరాన్నంటిన కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సంబురాలు





స్టేషన్ ఘనపూర్, నవంబర్14,మేజర్ న్యూస్(సూర్య): జూబ్లీహిల్స్ లో జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ ఘనవిజయం సాధించిన సందర్భంగా స్టేషన్ ఘనపూర్ మండలం తాటికొండ గ్రామంలో శుక్రవారం పార్టీ శ్రేణుల సంబురాలు అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎడమ కట్టమల్లు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు డిజెతో ర్యాలీ నిర్వహించి బాణసంచా పేల్చి సంబురాలు జరుపుకున్నారు. అనంతరం స్టేషన్ ఘనపూర్ ఎన్ హెచ్ నుంచి తాటికొండ మీదుగా మల్లన్న గండి వరకు డబుల్ రోడ్డు మంజూరై పనులు ప్రారంభం కావడంతో కృతజ్ఞతగా గ్రామస్తులు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సీఎం రేవంత్ రెడ్డి,ఎంపీ కడియం కావ్య,ఎమ్మెల్యే కడియం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ మారపాక వసంత్,భేతి రత్నాకర్ రెడ్డి (అలియాస్ రేవంత్ రెడ్డి)చాడా రాజ్ కుమార్,మారపాక నగేష్,మారపాక వైఎస్ ఏలీయా, వక్కల రాజు,అద్దాల రాజయ్య,ప్రేమ్ చందర్, నలిమేల వినయ్,ఆకారపు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులో హెూల్ సేల్ కిరాణం ప్రారంభం

- సరసమైన ధరలకే అన్ని రకాల నాణ్యమైన వస్తువులు లభించును
- ఇతర మండలాలకు పోవాల్సిన బాధ తప్పింది
- సంతోషం వ్యక్తం చేస్తున్న మండల ప్రజలు
- అన్ని శుభకార్యాలకు ఆర్డర్లపై వంట సామాగ్రి సప్లై చేయబడును



పెద్దవంగర:నవంబర్ 14: (సూర్యా న్యూస్) పెద్దవంగర మండల కేంద్రంలో ప్రజలకు అందుబాటులో హెూల్ సేల్ కిరాణం ప్రారంభమైంది. 2016 లో నూతనంగా పెద్ద వంగర మండలం ఏర్పడినప్పటినుంచి ప్రజలు నిత్యావసరాల వస్తువుల కోసం ఇతర మండలాలు కొడకండ్ల, తిరుమలగిరి, తొర్రూర్ కు వెళ్లి వారికి అవసరమైన వస్తువులను తీసుకునేవాళ్లు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రజల సౌకర్యార్థం కోసం బొమ్మెరబోయిన క్రిష్ణ పెద్దవంగరలో కిరాణం , ఎగ్ సెంటర్, కూల్



డ్రింక్స్ హెూల్ సేల్ , రిటైల్ షాపును తోటి మిత్రులతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి వస్తువు తొర్రూర్, తిరుమలగిరి, కొడకండ్ల కంటే తక్కువ ధరలకే మండల ప్రజలు అందిస్తామని, ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి అనునిత్యం అందుబాటులో ఉంటూ ప్రతి వస్తువులను సరసమైన ధరలకు అందిస్తామని తెలిపారు. వివాహ, పుట్టినరోజు వంటి అన్ని శుభకార్యాలకు అవసరమైన వంట సామాగ్రిని ఆర్డర్లపై హెూల్ సేల్ ధరలకే సప్లై చేయబడును. ఈ కార్యక్రమంలో పెద్దవంగర ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కుమ్మరి రామ్మూర్తి, మల్లి కార్జునాచారి, కందుల శ్రీశైలం,బుచ్చన్న, సతీష్, రాజు, కిషోర్, నరసయ్య, వెంకన్న, సోమన్న, శ్రీనివాస్, ప్రభాకర్ రెడ్డి, అమృత్ రెడ్డి, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోదీ సమర్థ పాలనకు బీహార్ ప్రజల పట్టం

## - బిజెపి మానుకోట జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్ గౌడ్

దంతాలపల్లి, నవంబర్ 14 మేజర్ న్యూస్ (సూర్య): మండల కేంద్రంలో బీహార్ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలలో ఎన్డీఏ కూటమి భారీ మెజారిటీ సాధించడం పై భారతీయ జనతా పార్టీ నాయకులు అంబేద్కర్ చౌరస్తాలో శుక్రవారం బాణాసంచాలు కాల్చి, స్వీట్లు పంచుకొని విజయోత్సవ సంబరాలు చేసుకున్నారు ఈ సందర్భంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్ గౌడ్ మాట్లాడుతూ రాహుల్ గాంధీది ఓటు చోరీ మోసం కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెప్పింది అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్ని కుట్రలు



చేసినా, రాహుల్ గాంధీ ఓటు చోరీ అంటూ మోసపూరిత మాటలు మాట్లాడినా బీహార్ ప్రజలు నిజాన్ని తెలుసుకుని బీజేపీకి పట్టం కట్టారని అన్నారు. ఇది ప్రజా విజయమని, కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రగతి పాలనకు నిదర్శనమన్నారు. అంచనాలకు మించి భారీ మెజారిటీతో విజయబావుటా ఎగుం వేసిందన్నారు. దేశాభివృద్ధిపైనే కాకుండా ప్రపంచ పటంలో భారత్ వికాసాన్ని మోదీ చాటుతున్నారన్నారు. ప్రజలు మరోసారి వికసిత్ భారత్‌కు సై అన్నారని పేర్కొన్నారు. ఓటు చోర్ అంటూ బీహార్‌లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎంత విషపూరిత ప్రచారం చేసిన అక్కడి ఓటర్లు ఆయన్ను కనీసం లెక్కలోకి తీసుకోలేదన్నారు. చాలా చోట్ల కాంగ్రెస్ నాయకులకు డిపాజిట్ కూడా



దక్కలేదంటే కాంగ్రెస్ ఏ స్థాయికి దిగజారిందో అర్థం చేసుకోవచ్చన్నారు. బీహార్ రాష్ట్రంలో రోడ్లు, కరెంట్, రైతులకు ఆర్థికసాయం, మహిళలకు ప్రత్యేక పథకాలను అభివృద్ధి దిశగా మోదీ నడిపించారని, అందుకే ఈ విజయం దక్కిందని అన్నారు. రానున్న రోజుల్లో ఎన్నిక ఏదైనా దేశమంతా బీజేపీ జెండా ఎగరడం ఖాయ మన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు గుండగాని భరత్, దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు తుర్పాటి శేఖర్, మల్పరాజుమేష్, రాణిరెడ్డి, మురళి, పూర్ణచందర్, గణేష్, జగదీశ్వర్, జాటోత్ రమేష్ పాల్గొన్నారు.

# ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు





దంతాలపల్లి,నవంబర్ 14 మేజర్ న్యూస్ (సూర్య):మండలంలోని కుమ్మరికుంట్ల, దాట్ల గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం బాలల దినోత్సవం సందర్భంగా ప్రధానోపాధ్యాయులు యాకయ్య,పాషా భారత తొలి ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెహ్రూ జీవిత విశేషాలు,దేశానికి చేసిన సేవలను కొనియాడారు. అనంతరం విద్యార్థులకు చిత్రలేఖన,వ్యాసరచన,వక్తృత్వ పోటీలు,ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థిని,విద్యార్థులకు బహుమతులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవి, కృష్ణ, రోజా కుమారి,చింతల సురేష్,రవీందర్ అనిత, కవిత,అపర్ణ రామచందర్,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్‌దే విజయం

- కొడకండ్లలో కాంగ్రెస్ కార్యకర్తల సంబరాలు
- కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ ఆధ్వర్యంలో బైకు ర్యాలీ



కొడకండ్ల,నవంబర్ 14మేజర్ న్యూస్ సూర్య : జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపును పురస్కరించుకుని కొడకండ్ల మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా సంబరాలు జరిపారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దారవత్ సురేష్ నాయక్ నాయకత్వంలో కార్యకర్తలు భారీగా బైక్ ర్యాలీ తీసి బస్టాండ్ చౌరస్తా వద్ద బ్లాక్ ఆఫీస్ చౌరస్తా వద్ద వేరు వేరు గా బాణసంచా కాల్చి విజయోత్సవాన్ని చేసుకున్నారు. అనంతరం సురేష్ నాయక్ మాట్లాడుతు రానున్న రోజుల్లో రాష్ట్రం లో ఎన్నిక ఏదైనా గెలుపు కాంగ్రెస్ దేనని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించిన ప్రజలకు నాయకులకు కొడకండ్ల మండలం నుంచి ప్రచారానికి వెళ్లిన కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్లు పట్టణ అధ్యక్షులు మండల సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ లు మాజీ ఎంపిటిసి లు యువజన అధ్యక్షులు యువజన నాయకులు మహిళా అధ్యక్షురాలు యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాలల దినోత్సవం

## - విద్యార్థులకు టీ షర్ట్స్ పంపిణీ
## - చీకటి వెంకట్రాంనర్సయ్య కు ఘన సన్మానం



కేసముద్రం,నవంబర్ 14: పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించు కొని జడ్పిహెచ్ఎస్ కేసముద్రం విలేజ్ పాఠశాలలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త నీలం దుర్గేష్ ముదిరాజ్ పాల్గొని పాఠశాల విద్యార్థులందరికీ టై , బెల్ట్, టీ షర్టు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా నీలం దుర్గేష్ మాట్లాడుతూ విద్యార్థులందరూ క్రమశిక్షణ,పట్టుదలతో చదువుకొని వృద్ధి లోకి రావాలని కోరారు. ప్రధానోపాధ్యాయులు వి. రాజశేఖర్ మాట్లాడుతూ పండిట్ జవహర్లాల్ నెహ్రూ విశిష్టతను,పరిపాలన దక్షతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ ఎండి సలీమా, పాఠశాల ఉపాధ్యాయులు చీకటి వెంకట్రాం నర్సయ్య, లింగమూర్తి, నాగమణి, శ్రీనివాస్, రోజా రాణి, రమేష్, శిరీష, సుధాకర్, పద్మ, సుజాత, ఉమా శంకర్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

పత్రికా ప్రకటన ఉపాధ్యాయ వృత్తిలో 40 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఘన సన్మానం ఉపాధ్యాయ వృత్తిలో చేరి శు క్రవారం నాటికి 40 వసంతాలు పూర్తి చేసుకున్న ఉపాధ్యాయుడు చీకటి వెంకట్రాం నర్సయ్య ను జెడ్ పి హెచ్ ఎస్ కేసముద్రం విలేజ్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తన 40 వసంతాల సుదీర్ఘ అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని చీకటి వెంకట్రాం నర్సయ్య మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ పట్టుదల ఉంటే తను అనుకున్నది ఏదైనా సాధించవచ్చు అన్నారు. తన వద్ద చదువుకున్న విద్యార్థులు వివిధ హోదాలలో స్థిరపడడం గర్వంగా ఉందన్నారు. తనకు సహకరించిన విద్యార్థులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు, తన సహచర ఉపాధ్యాయు లకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

### - విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ
### - ఉపాధ్యాయుల అనుభూతిని ఆస్వాదించిన విద్యార్థులు
### - అవుతాపురం పీఎం శ్రీ జెడ్పిహెచ్ఎస్ లో వేడుకలు



పెద్దవంగర: నవంబర్ 14: (సూర్య న్యూస్): మండలంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. శు క్రవారం నవంబర్ 14 బాలల దినోత్సవం పురస్కరించుకొని మండలంలోని పీఎం శ్రీ జెడ్పిహెచ్ఎస్ అవుతాపురం పాఠశాల నందు విద్యార్థులు స్వయం స్వపరిపాలన కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్థులే ఉపాధ్యాయులుగా బోధించారు. హెచ్ఎం గా ఎండి సమీరా, ఎంఈఓ గా బి. నిఖిల్, డీఈవోగా కె.స్ఫూర్తి లు వ్యవహరించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి కళాధర్ అధ్యక్షతన  జరిగిన సాంస్కృతిక కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు ఆటపాటలతో సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు క్విజ్ పోటీలను నిర్వహించి విజేతలకు ప్రథమ ద్వితీయ బహుమతులను ప్రధానోపాధ్యాయులు కళాధర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి.రమేష్, రవి, శ్రీను, నరసింహారావు, వెంకటేశ్వర్లు సింహాద్రి, నరసయ్య, మహబూబలి, సోమయ్య విద్యార్థిని విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

### - స్పెషల్ ఆఫీసర్ అన్నపూర్ణ





లింగాలఘణపురం నవంబర్ 14 మేజర్ న్యూస్ (సూర్య) : మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో జాతీయ బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హాస్టల్ ఆవరణలో విద్యార్థినులు 'బేటీ బచావో.. బేటీ పడావో, సేవ్ గర్ల్స్, సేవ్ చిల్డ్రన్స్' తదితర అంశాల మిద సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. నెహ్రూ వేషధారణలో అలరించిన 8 వ తరగతి సాత్విక కు బహుమతి ప్రధానం చేసారు. అనంతరం కస్తూర్బా గాంధీ స్పెషల్ ఆఫీసర్ అన్నపూర్ణ మాట్లాడుతూ ఆడపిల్లలు ఉన్నత చదువులు అభ్యసిస్తే చక్కటి భవిష్యత్ ఉంటుందన్నారు. పౌష్టికాహారం తీసుకోవాలని ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో , ఉపాధ్యా యులు రాణి,సుజాత,జ్యోతీ,సుహిత,విద్యార్థినులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గంజాయితో నలుగురు యువకులు అరెస్ట్




భీమదేవరపల్లి, నవంబర్ 14(మేజర్ న్యూస్ సూర్య): భీమదేవరపల్లి మండలంలోని వంగర గ్రామ శివారులో గంజాయి కలిగి ఉన్న నలుగురు యువకులను పోలీసులు పట్టుకున్నారు. ఎల్కతుర్తి సీఐ పులి రమేష్ తెలిపిన వివరాల ప్రకారం, వంగర ఎస్ఐ దివ్య శుక్రవారం వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా పారిపోతున్న నలుగురిని వెంబడించి అదుపులోకి తీసుకున్నారు. వీరి వద్ద 750 గ్రాముల ఎండు గంజాయి లభించింది. అరెస్టయిన వారిలో హుజురాబాద్‌కు చెందిన ఇల్లందుల నిఖిల్, కలిపాక శ్రీనివాస్, పచ్చిమట్ల సాయినాథ్, బండ అజయ్‌లు ఉన్నారని సీఐ తెలిపారు. విచారణలో నిందితులు భద్రాచలం నుంచి గంజాయి కొనుగోలు చేసి వినియోగించేందుకు తెచ్చుకున్నట్లు ఒప్పుకున్నారని చెప్పారు. నిందితులపై కేసు నమోదు చేసి కోర్టుకు తరలించినట్లు సీఐ వివరించారు. యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, గంజాయి వినియోగం లేదా రవాణా చేసినా కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

## నవీన్ యాదవ్ గెలుపుతో కాంగ్రెస్ నాయకుల సంబరాలు



భీమదేవరపల్లి, నవంబర్ 14(మేజర్ న్యూస్ సూర్య): జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం సాధించడంతో భీమదేవరపల్లి మండల కేంద్రం ఉత్సాహభరితంగా మారింది. శుక్రవారం అంబేద్కర్ చౌరస్తా వద్ద మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిట్టెంపల్లి ఐలయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు టపాసులు కాల్చి, మిఠాయిలు పంచుకుంటూ ఆనందోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ ఫలితం బిఆర్ఎస్‌కు గట్టి చెంపపెట్టు లాంటిదని, సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంపై ప్రజల్లో నెలకొన్న విశ్వాసమే నవీన్ యాదవ్ భారీ మెజార్టీకి కారణమైందని అన్నారు. బిఆర్ఎస్ చేసిన ఆరోపణలు, జిమ్మిక్కులు ప్రజలను మోసగించ లేకపోయాయని వ్యాఖ్యానించారు. నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థికే పట్టం కట్టారని తెలిపారు. నవీన్ యాదవ్ విజయం సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## ఆటోను ఢీకొట్టిన ట్రాక్టర్

### - పలువురికి తీవ్రగాయాలు, ఆసుపత్రికి తరలింపు





మహబూబాబాద్ నవంబర్14మేజర్ న్యూస్ (సూర్య) అతివేగంతో వెళ్తున్న ఇసుక ట్రాక్టర్ ఆటోను ఢీకొట్టడంతో పలువురికి తీవ్ర గాయాలైన సంఘటన శుక్రవారం మండలం లోని పర్వతగిరి గ్రామ శివారు కుమ్మరి కుంట్ల తండా వద్ద చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఇసుక లోడుతో అతివేగంగా వస్తున్న ట్రాక్టర్ ఆటోను ఢీకొట్టడంతో ఆటో ప్రయాణిస్తున్న కొరివి మండలం నేరడ గ్రామ కేజీబివి ఉపాధ్యాయులు సిహెచ్ రాధా, బి కళావతి, స్వరూప, సింధుజ, శైలజల,ఆటో డ్రైవర్ కు తీవ్ర గాయాలు కావడంతో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

# ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతం

- ఫ్రీ హెల్త్ క్యాంప్ లో అధిక సంఖ్యలో పాల్గొన్న నెల్లుట్ల గ్రామ ప్రజలు
- ఉచిత వైద్య క్యాంపులతో ముందస్తు అరోగ్య పరిరక్షణకు అవకాశం
- మాజీ ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి





లింగాలఘణపురం నవంబర్ 14 మేజర్ న్యూస్ (సూర్య) : లింగాలఘణపురం మండలం నెల్లట్ల గ్రామంలో మాజీ ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉప్పెందర్ రెడ్డి సౌజన్యంతో వాస్విక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ నుండి మల్లారెడ్డి నారాయణ ఆసుపత్రి నుంచి 20 మంది డాక్టర్ల బృందంచే ఉచిత మెడికల్ క్యాంప్ విజయవంతం అయింది ఈ హెల్త్ క్యాంపునకు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. ప్రస్తుతం " సీజనల్ " "వైరల్ " వ్యాధులు పొంచివున్న నేపథ్యంలో ఊరి ప్రజలు అగుండాలి అనే మంచి ఆలోచనతో హెల్త్ క్యాంప్ ఎర్పాటు చేసినా మాజీ ఎంపిపి చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి నీ గ్రామ ప్రజలు అభినందించారు. మెడికల్ క్యాంపునకు ముఖ్య అతిథిగా డిఎంహెచ్ఓ మల్లికార్జున రావు హాజరై హెల్త్ క్యాంప్ శిబిరాల ఏర్పాటును పరిశీలించి.డాక్టర్ లకు సలహాలు సూచనలు ఇస్తూ గ్రామ ప్రజలకు వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలని అలాగే ఆశ వర్కర్ల అప్రమత్తంగా ఉండాలని అని అన్నారు. అనంతరం మాజీ ఎంపిపి చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డీ మాట్లాడుతూ గ్రామం లో 500 లకు పైగా ప్రజలు వైద్య సేవలను సద్వినియోగం చేసుకున్నారు అవసరం అయిన వారికి ఉచితంగా ట్రీట్మెంట్ ఏమైనా అనారోగ్య సమస్యలు ఉన్నవారికి రవాణా సౌకర్యం కల్పించి ఉచితంగా అందించడం జరుగుతుంది అని అన్నారు.ఈ హెల్త్ క్యాంప్ నీ విజయవంతం చేసిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం, సంపూర్ణ, సరస్వతి,ఆశ వర్కర్లు, ఉప్పల సాగర్, జొన్నోతుల సుధీర్ రెడ్డి, దామెర రమేష్,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.





# కాంగ్రెస్ పార్టీ విజయంతో శ్రేణుల సంబరాలు

పాలకుర్తి నవంబర్ 14 మేజర్ న్యూస్ (సూర్య) జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపును సాధించడంతో పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి,టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమండ్ల ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు పాలకుర్తి మండలకేంద్రంలో కాంగ్రెస్ కార్యకర్తలు భారీగా చేరుకుని పటాసులు కాల్చి,స్వీట్లు పంపిణీ చేసి,ఆనందోత్సాహాలతో సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ విజయం కేవలం ఓ ఎన్నిక విజయం కాదు తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ నాయకత్వంపై ఉంచిన అపార విశ్వాసానికి నిదర్శనమని,ఈ ఫలితం తర్వాత రాష్ట్ర రాజకీయాల్లో కాంగ్రెస్ పార్టీకి నిజంగా ఎదురులేదని మరోసారి రుజువైందని,ముఖ్యంగా స్థానిక సంస్థలు ఇప్పుడే స్పష్టంగా గ్రహించాల్సిన విషయం ఏమిటంటే ప్రజలు అభివృద్ధి,పారదర్శకత,జవాబుదారీతనాన్ని కోరుతున్నారని,ఈ గెలుపు తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తక్కువ అంచనా వేసే పరిస్థితి ఎక్కడా లేదని,ప్రజల సమస్యలను పట్టించుకోకుండా, రాజకీయ ప్రయోజనాల కోసం వ్యవహరించే వ్యవస్థలను, పార్టీలను ప్రజలు ఖండిస్తున్నారని,జూబ్లీహిల్స్ గెలుపు కార్యకర్తలకు కొత్త ఉత్సాహాన్ని ఇచ్చిందని,ఇదే జోరు రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతుందని,కార్యకర్తలు విజయోత్సాహంతో నినాదాలు చేస్తూ రాబోయే ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ తిరుగులేని శక్తిగా నిలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లావుడియా మంజుల,చిలువేరి కృష్ణమూర్తి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మాదాస్ హరీష్ గౌడ్, బీసీ సెల్ మండల అధ్యక్షులు బై కానీ ఐలేష్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు లావుడియా భాస్కర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గాదపాక భాస్కర్, మండల మహిళా అధ్యక్షురాలు బండి పెళ్లి మనమ్మ,సేవాదళ్ రాష్ట్ర నాయకులు గుగ్గిళ్ళ ఆదినారాయణ పాలకుర్తి పట్టణ అధ్యక్షులు కమ్మగాని నాగన్న పాలకుర్తి పట్టణ యూత్ అధ్యక్షులు నరేష్, జలగం కుమార్, గడ్డం యాకస్వామి ,పెనుగొండ రమేష్, పన్నీరు వెంకన్న, మొలుగురు యాకయ్య, కోల వేణు, నీరటి చంద్రయ్య, గోనె అశోక్, కోస భాస్కర్, అనిల్, సుధాకర్, ఎల్లయ్య, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# విద్యార్థుల్లో విషయ జ్ఞానాన్ని పెంపొందించడానికే డిజిటల్ బోధన

### - మండల విద్యాశాఖ అధికారి రాందాస్



నెల్లికుదురు నవంబర్14 మేజర్ న్యూస్(సూర్య) డిజిటల్ బోధనతో విద్యార్థుల్లో పాఠ్యాంశాలపై విషయజ్ఞానంపెంపొందుతుందనిమండల విద్యాశాఖ అధికారి ఏ రాందాస్ అన్నారు. శుక్రవారంమండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో నూతనంగా ఏర్పాటుచేసిన ప్రొజెక్టర్నుమండల విద్యాశాఖ అధికారి రాందాస్ తో కలిసిఆపాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు విజయలక్ష్మి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ప్రొజెక్టర్ను అందుబాటులోకి తెచ్చిన పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు.ఈ ప్రొజెక్టర్ ద్వారా విద్యా బోధన విద్యార్థులకు ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. విద్యార్థుల్లో విషయజ్ఞానాన్ని పెంపొందించేందుకు ఉపాధ్యాయులు వినూత్న పద్ధతులను ఉపయోగించాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి.విజయలక్ష్మి, ఉపాధ్యాయ బృందం జీ పుష్పనీలా, పి ఉపేందర్, పి.సంధ్య,ఉమారాణి,ఉషరాణి మండల ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్ సుధాకర్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి ఆధ్వర్యంలో చిల్డ్రన్స్ డే వేడుకలు



పాలకుర్తి నవంబర్ 14 మేజర్ న్యూస్ (సూర్య) చిల్డ్రన్స్ డే సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి ఆధ్వర్యంలో స్థానిక ప్రైమరీ స్కూల్లో చిల్డ్రన్స్ డే కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడినవి. ఈ సందర్భంగా విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన, క్విజ్ తదితర విభాగాలలో పోటీలు నిర్వహించగా, విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు క్లబ్ తరపున అందజేయడం జరిగింది. అదేవిధంగా స్కూల్లోని దాదాపు 90 మంది విద్యార్థులకు నోట్బుక్స్ పంపిణీ చేసి పిల్లల విద్యా అభ్యాసానికి ప్రోత్సాహం అందించారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి అధ్యక్షులు చారగొండ్ల ప్రసాద్ మాట్లాడుతూ పిల్లలే దేశ భవిష్యత్తు చదువు, జ్ఞానం, క్రమశిక్షణ, లక్ష్యసాధన ఇవన్నీ మీ జీవితాన్ని వెలుగులు నింపేవి. మీలోని ప్రతిభను గుర్తించి అభినందించడం మా లయన్స్ క్లబ్ బాధ్యతగా భావిస్తున్నాము. ప్రతి చిన్నారి ఆరోగ్యంగా, ఆనందంగా, విద్యలో ముందంజలో ఉండేలా మా క్లబ్ తరపున ఎల్లప్పుడూ కృషి చేస్తాం. మీరు కలలు కనండి%%% ఆ కలలను నిజం చేయడానికి మా వంటి పెద్దలు ఎల్లప్పుడూ మీతో ఉన్నారు అని చెప్పారు.ఈ కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు చిదురాల శ్రీనివాస్ , లయన్స్ క్లబ్ ఆఫ్ చార్టెడ్ ప్రెసిడెంట్ ఎర్రబెల్లి రాఘవరావు, జిల్లా సభ్యులు పల్లెపాటి జైపాల్ రావు, కార్యదర్శి దేవసాని కృపాకర్, కోశాధికారి పబ్బా సంతోష్, సభ్యులు అల్లాడి వెంకన్న, వీరమనేని సోమేశ్వరరావు, అవిరినేని రణధీర్, తమ్మి రాంబాబు, రాపాక ఉదయ్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

## - ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్
## - వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే



కేసముద్రం,నవంబర్ 14: రైతు సంక్షేమమే సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు. కేసముద్రం మండలంలోని పెనుగొండ, ధన్నసరి గ్రామంలో పిఏసిఎస్ ధన్నసరి ఆధ్వర్యంలో నిర్వహించు వానకాలం 2025 సీజన్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ధన్నసరి సొసైటీ అధ్యక్షులు మర్రి రంగారావు అధ్యక్షతన, కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి తో కలిసి ఎమ్మెల్యే మురళి నాయక్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..రైతు సోదరులు వానకాలం సాగు చేసిన వరి పంటను కోసిన తరువాత వరి పంట క్షేత్రంలోనే ధాన్యాన్ని చెత్త, తాలు, మట్టి పెల్లలు లేకుండా 17 శాతం లోపు తేమ వచ్చేటట్టు చూసుకొని కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వం సన్న రకం వరి ధాన్యానికి క్వింటాలుకు ధర రూ. 2389 రూపాయలతో పాటు ఒక క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తున్నందున రైతు సోదరులు ప్రభుత్వం నిర్వహించే వరి కొనుగోలు



సెంటర్లను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఒక ఎకరాకు సుమారు 20 క్వింటాళ్ల ధాన్యం పండితే రూ.500 చొప్పున బోనస్ తో కలుపుకుంటే ఎకరాకు రూ.10 వేల బోనస్ రైతులకు అందే అవకాశం ఉన్నందున రైతు సోదరులు, నాణ్యమైన ధాన్యాన్ని తీసుకొచ్చి, ప్రభుత్వం కల్పించే మద్దతు ధరను పొందాలని ఎమ్మెల్యే మురళి నాయక్ పేర్కొన్నారు.

జనరిక్ ఔషధ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే..

పీఏసీఎస్ దన్నసరి ఆధ్వర్యంలో కేసముద్రం మున్సిపల్ కేంద్రం లోని పొట్టి శ్రీరాములు సెంటర్ నందు ఏర్పాటుచేసిన జనరిక్ ఔషధ కేంద్రాన్ని ఎమ్మెల్యే మురళి నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జనరిక్ ఔషధాల ధరలు ప్రజలకు అందుబాటులో ఉంటాయని,బ్రాండెడ్ ఔషధాలకు సమానంగా పనిచేస్తాయని తెలిపారు. ప్రభుత్వ సంస్థల సహకారంతో ఈ కేంద్రాలు నడుస్తున్నాయని, కనీస ఖర్చుతో మెరుగైన వైద్యం అందించేందుకు ఈ కేంద్రాలు ఉపయోగ పడతాయని ఎమ్మెల్యే తెలిపారు. ఆయా కార్యక్రమాలలో కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, మహబూబాబాద్ జిల్లా కోఆపరేషన్ అధికారి వెంకటేశ్వర్లు,పీఏసీఎస్ ధన్నసరి ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, పీఏసీఎస్ కేసముద్రం ఉపాధ్యక్షులు, డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, మహబూబాబాద్ జిల్లా రవాణా శాఖ డైరెక్టర్, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు రావుల మురళి,టీపీసీసీ మాజీ సభ్యులు గుగులోత్ దస్రూ నాయక్, మాజీ జడ్పిటిసి సభ్యులు కదిర సురేందర్, సింగిల్ విండో మాజీ చైర్మన్ బండారు వెంకన్న, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్, మాజీ సర్పంచ్ ముదిగిరి సాంబయ్య, గండి శ్రీనివాస్, సహాయ వ్యవసాయ సంచాలకులు మహబూబాబాద్ డివిజన్ అజ్మీరా శ్రీనివాస్ రావు, కేసముద్రం మండల తహసీల్దార్ వివేక్, మండల వ్యవసాయ అధికారి బి.వెంకన్న, ఎంపీడీఓ క్రాంతి,సొసైటీ సీఈవో గోపాల మల్లారెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్లు, ఏ ఎంసీ డైరెక్టర్లు, ఏఈఓ లు రాజేందర్, రవి వర్మ, గ్రామ రైతు సోదరులు, మండల నాయకులు పాల్గొన్నారు.




# స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపె లక్ష్యంగా పనిచేయాలి

## - బీఎస్పీ జనగామ జిల్లా అధ్యక్షులు మడిపడగ చంద్రశేఖర్

పాలకుర్తి నవంబర్ 14 మేజర్ న్యూస్ (సూర్య) : త్వరలో జరిగే స్థానిక ఎన్నికల్లో ఎంపీటీసీ జెడ్పీటీసీలలో అన్నీ స్థానాలలో బీఎస్పీ పార్టీ అభ్యర్థులు జనగామ జిల్లా వ్యాప్తంగా బరిలో ఉంటారని బీఎస్పీ జనగామ జిల్లా అధ్యక్షులు మడిపడగ చంద్రశేఖర్ తెలియజేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఓ వేడుకల మందిరంలో ఏర్పాటు చేసిన బహుజన్ సమాజ్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఈదునూరి ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథులుగా జనగామ జిల్లా ఇంచార్జ్ పైసా శ్రీకాంత్,జనగామ జిల్లా అధ్యక్షులు మడిపడగ చంద్రశేఖర్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనగామ జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో గ్రామాల్లో త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఎస్పీ పార్టీ అభ్యర్థులు బరిలో ఉంటారని వారు తెలియజేశారు. పార్టీ తీసుకున్నటువంటి జన కళ్యాణ్ దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన తెలియజేశారు.అలాగే ప్రతి సంవత్సరం జరిగే జన కళ్యాణ్ దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి గ్రామ గ్రామానికి పార్టీని తీసుకుపోవాలి అని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ మబ్బు ఉదయ్,మండల అధ్యక్షుడు వేల్పుల కుమార్ స్వామి, శ్రీకాంత్ పాల్గొనారు.



# న్యూ మోడల్ స్కూల్ లో బాలల దినోత్సవం సందడి



భీమదేవరపల్లి, నవంబర్ 14(మేజర్ న్యూస్ సూర్య): భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ న్యూ మోడల్ స్కూల్లో శుక్రవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఉమామహేశ్వర్, కరెస్పాండెంట్ యాదగిరితో కలిసి భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. నెహ్రూ బాలలకు చూపిన మమకారం, దేశాభివృద్ధికి ఆయన చేసిన సేవలను స్మరించుకోవాలని వారు విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థులతో చిత్రలేఖన, వ్యాస రచన, ఆటల పోటీలను నిర్వహించి, విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్లు గోపాల్ రెడ్డి, సురేష్, ఒక్కరోజు ప్రిన్సిపల్ రాజ్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



కేసముద్రం,నవంబర్ 14: కేసముద్రం మున్సిపాలిటీ పరిధి,కేసముద్రం విలేజ్ లోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ లో శుక్రవారం బాలల దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయుల వేషధారణలో పాఠశాలకు వచ్చి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించడం ఎంతగానో ఆకట్టుకుంది. విద్యార్థులు రంగురంగుల దుస్తులు ధరించి పాఠశాలకు వచ్చి పాటలు పాడుతూ,నృత్యాలు వేస్తూ ఆనందంగా గడిపారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ మాట్లాడుతూ..నేటి బాలలే రేపటి దేశ భవిష్యత్తు అని, మీలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని అన్నారు. చదువు మాత్రమే కాదు సృజనాత్మకత, క్రమశిక్షణ, పరస్పర సహకారం సైతం మీలో పెరగాలని,మీరు నవ్వుతూ,నేర్చుకుంటూ ఎదుగుతూ ముందుకు సాగాలని, గురువులను గౌరవించడం,తల్లిదండ్రుల మాట వినడం, కష్టపడి చదవడం ద్వారా జీవితంలో విజయాలు సాధించవచ్చని కరస్పాండెంట్ యాకాంతం గౌడ్ చెప్పారు. విద్య పట్ల విద్యార్థులు అభిరుచి పెంపొందించుకోవాలని, స్కూల్ అందించే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.నేటి విద్యార్థులే రేపటి భావి భారత పౌరులని, క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు ఎదగడమే కాకుండా తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమరయ్య విగ్రహానికి విరాళం అందజేసిన కళ్లెం రమేష్



బచ్చన్నపేట నవంబర్ 14 మేజర్ న్యూస్ (సూర్య) : బచ్చన్నపేట మండలంలోని చిన్నరంచర్ల గ్రామంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నటువంటి వట్టి చాకిరీ విముక్తి కోసం తన ప్రాణాలను అర్పించిన వీరుడు దొడ్డి కొమురయ్య విగ్రహం ఏర్పాటు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల యువజన నాయకులుకు కళ్లెం రమేష్ 5016 ఐదు వేల పదహారు రూపాయలు విరాళం అందజేశారు ఈ కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు కామీడీ రాజు, పెన్నింటి బాపురెడ్డి, కరుణాకర్ రెడ్డి, గ్రామ నాయకులు గ్రామ నాయకులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మాల మృతులకు అండగా ఉంటాం

- జాతీయ మాల మహానాడు జిల్లా ఇన్చార్జి చిట్టమల్ల సమ్మయ్య
- రావిరాలలో వెంకటరమ్మకు నివాళులు



నెల్లికుదురు నవంబర్ 14 మేజర్ న్యూస్ (సూర్య) : అకాల మృతి చెందిన కుటుంబాలకు అండగా జాతీయ మాల మహానాడు ఏప్పటికీ అండగా ఉంటుందని జాతీయ మాల మహానాడు జిల్లా ఇన్చార్జి చిట్టమల్ల సమ్మయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని రావిరాలలో ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు మండలి గోపయ్య సతిమణి వెంకటరమ్మ ఇటీవల మృతిచెందగా ఆమె కుటుంబాన్ని జాతీయ కార్యదర్శి ఆశోద భాస్కర్ తో కలిసి పరామర్శించి కుటుంబానికి అండగా ఉంటామని బరోస కల్పించారు.అనంతరం సమ్మయ్య మాట్లాడుతూ..వెంకటరమ్మ ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు,కమ్యూనిస్టు నాయకుడు గోపయ్య అడుగుజాడల్లో మెదిలి కుటుంబ వ్యవస్థ నిర్మాణంలో తన పాత్ర పోషించిందని ఆమె సేవలను కొనియాడారు.ఆమె మరణం మాల మహానాడు సంఘానికి ఎంతో తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో మాల జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షులు బొడ్డు అశోక్,జెఎంఎం మండల అధ్యక్షులు కారేం ప్రశాంత్,గ్రామ అధ్యక్షులు అరే ఐల్లయ్య, సతీష్, సూర్యప్రసాద్, సందీప్,హరీష్,కర్ణాకర్,గణేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# హాలో మాల ఛలో ఢిల్లీ

# కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

- మాల మహానాడు జనగామ జిల్లాఇంచార్జ్ బుట్టి సత్యనారాయణ
- పాలకుర్తి అబేంద్కర్ సెంటర్ లో కార్యక్రమం కరపత్ర ఆవిష్కరణ

పాలకుర్తి నవంబర్ 14 మేజర్ న్యూస్ (సూర్య) : రాజ్యాంగ హక్కుల సాధన సభ తరలి వెళ్దాం వెలికి గురైన సమూహాలకు అస్థిత్వ చైతన్యాన్ని కలిగించి భారత పౌరులకు హక్కులు కల్పించి ఓటు చైతన్యంతో ప్రజాస్వామిక పాలనను ఎన్నుకునే మహోత్తర అవకాశాన్ని రాజ్యాంగం ద్వారా అందించిన రాజనీతజ్ఞుడు డా? బాదాసాహెబ్ అంబేద్కర్ అటువంటి రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలిగించేలా మతోన్మాది సంస్థల మనువాడ ఎజెండాకు జెండాగా పనిచేస్తున్నాయని మాల మహానాడు జనగామ జిల్లా ఇంచార్జ్ బుట్టి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం పాలకుర్తి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో జాతీయ మాల మహానాడు పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ రాకేష్ ఎనమాల అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథులుగా జనగామ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాల్యాల బాల నర్సయ్య , బత్తుల వెంకన్న,లు పాల్గొని మాట్లాడుతూ కేంద్ర పాంకులు తమకు అనుకూలంగా రాజ్యాంగాన్ని మారుకోవాలనే లక్ష్యంతో భారత రాజ్యాంగంపై వివిధ రూపాలల్లో దాడి చేస్తున్నారు. సుమధర్మ పాలన ద్వారా ఆసమానత, వివక్షత, హింస, దోపిడీ, పీడని, అణిచివేతలను పునరుద్ధరించాలంటే సమానతను చాటే రాజ్యాంగాన్ని సనాతనం పేరుతో మార్చాలనే కుట్రలకు పాల్గొడుతున్నారు. అలా సంఖ్యాకులకు కర్ణించిన రాజ్యాంగ హక్కులకు త తూట్లు పొడుస్తూ మనల్ని ఏకాకున్ని చేసే కుట్రలకు తెరతీస్తారు. దానికి ఉదాహరణ ఈ దేశంలో మొదటి పౌరుడు రాష్ట్రపతి. అత్యున్నత హెూదాలో ఉన్న శ్రీ రాంనాథ్ కోవిద్, శ్రీమతి ద్రౌపది ముర్మ గారలకు దేవాలయ ప్రవేశంలో అవమానించారు. ఇది మరవక ముందే ఈ దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్ట్ ప్రధాన న్యాయమూర్తి జస్టీన్ వాయ్ పై సనాతనం పేరుతో లాయర్ షూ విసిరేయాలని ప్రయత్నించాడు. హర్యానా ఐ.సి.ఎస్. ఆఫీసర్ పురసను గులం పేరుతో వేదించి తన మరణానికి కారణమైంది. ఈ వ్యవస్థ ఈ మూడు సంఘటనలే దీనికి నిదర్శనం అంటే దేశభ ప్రధమ పౌరుడు దళితుడి నుండి ఈ దేశ చివరి పౌరుడు ఆదివాసి వరకు తిరుగుతున్నదొక్కటి రాజ్యాంగం కల్పించిన హర్కులను కొల్లగొట్టడం, అణిచివేయడం ఇలా ఎన్నో అంశాలు ఈ దేశంలో అడుగడుగున కనిపిస్తునాయి. దారావాహిట్ తన సంతానాన్ని కోల్పోయి ఎన్నో త్యాగాలకు పూసుకొని మన అందరి కోసం ఈ దేశానికి రక్షణ కవచంలా రాజ్యాంగాన్ని అందించాడు జ్ఞానీ యుద్ధంతో రాజకీయాలను గెలవలేని మనువాదుల కోరల నుండి రాజ్యాంగాన్ని కాపాడుకోవాలిన భాధ్యత ఉంది. లేకపోతే మరో శ్రీలంక, పాకిస్తాన్, నేపాల్ దేశంలా మారే ప్రమాదం ఉంది కావున బుద్ధి జీవులు ప్రజాస్వామిక వాధులు, మేధావులు ఘరమై నవంబర్ 26న భారత రాజ్యాంగా అమోద దినోత్సవం సందర్భంగా జాతీయ మారి మహనాడు ఆధ్వర్యంలో ఢిల్లీ అంతర్ మంతర్ వద్ద "రాజ్యాంగ హక్కుల సాధన సభను ఏర్పాటు చేయడమైనది. ప్రతిఒన్య అంబేద్కర్ - పూలే బాదులు హజరై విజయవంతం చేయగలరని విజ్ఞప్తి చేశారు. కొన్ని డిమాండ్స్ తో ఢిల్లీలో ధర్నా చేపడుతున్నట్లు తెలియజేశారు. ఆ డిమాండ్స్ పార్లమెంట్ కు అంబేద్కర్ పేరు పెట్టాలి.జాతీయ స్థాయిలో మాల, మహర్ అనుబంద కులాల సర్వతోముఖాభివృద్ధి కోసం ప్రత్యేక కమీషన్ ఏర్పాటు చేయాలి.శాస్త్రీయమైన లెక్కలు లేకుండా చేసిన ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ, రోస్టర్ జీవో నెం. 99, జీవో నెం. 29 రాజ్యాంగ వ్యతిరేకం తక్షణమే పరిః సమీక్షించాలి. నవంబర్ 25న ఢిల్లీలో నిరసన లో ప్రైవేటు రంగంలో రిజర్వేషన్ల చట్టం తీసుకురావాలి.దళితులపై దాడులను అరికట్టి ఎస్సీ.ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పకడ్బందిగా అమలు చేయాలి.న్యాయ స్థానాలలో, రాజ్య సభలో రిజర్వేషన్లు అమలు చేయాలి.భారత రాజ్యాంగాన్ని అన్ని ప్రాంతీయ భాషల్లో నాన్ డిటైల్డ్ గా విద్యార్థులకు అందించాలి. కరెన్సీ నోట్లపై డా.బాబాసాహేబ్ అంబేద్కర్ ఫోటోను ముద్రించాలి.బ్యాగరి, కాటి కావరులకు జాతీయ స్థాయిలో తగిన గుర్తింపుతో పాటు కేంద్ర ప్రభుత్వం గౌరవ వేతనం అందించాలి.ఎస్సీ.ఎస్టీ పారిశ్రామీక వేత్తలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని రకాల సహకారాలు అందించాలి.రాజ్యాంగ పీఠికను ప్రేయర్లలో తప్పకుండా చదివేలా చేయాలి. ఈ కార్యక్రమంలో జవ్వాజి ప్రవీణ్, నీరుమాల శ్రీనివాస్, బూర్గుల సోమయ్య, దేవదానం,సోమేశ్, పెరపు కృష్టయ్య,బందెల యాదగిరి,కొంగరి బిక్షపతి, బందెల కృష్ణ, గిరి, రవి,గాజుల నరసింహ, వీరస్వామి, బూర్గుల బీక్షం,యాకన్నా, ముకేష్,తదితరులు పాల్గొన్నారు



## సిబిఐ మాజీ జెడి లక్ష్మీనారాయణను సన్మానించిన కవులు కళాకారుల ఐక్యవేదిక



జనగామ జిల్లా,సూర్య ప్రతినిధి నవంబర్ 14 మేజర్ న్యూస్) : జనగామ జిల్లాకు వాస్విక్ ఫౌండేషన్ 6వ వార్షికోత్సవానికి.ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ సిబిఐ జెడి లక్ష్మీనారాయణ ను జనగామ జిల్లా కవులు కళాకారు ఐక్యవేదిక ఘనంగా సన్మానించింది.శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో జి.వై.గిరి ఫౌండేషన్ జి.కృష్ణ, కవి హృదయం సాహిత్య వేదిక పెట్లోజు సోమేశ్వరా చారి, అభినందన కల్చరల్ సొసైటీ అయిలా సొమనర్సింహచారి, శ్రీ శ్రీ కళావేదిక లగిశెట్టి ప్రభాకర్, తెలంగాణ గౌడ రచయితల సంఘం గడ్డం మనోజ్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలక్టర్ రిజ్వాన్ భాషా షేక్, డి ఎస్.పి రాజమహేంద్ర నాయక్, ప్రజా వైద్యులు కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి,నెల్లుట్ల ఫౌండేషన్ చైర్మన్ నెల్లుట్ల రవీందర్ రావు,వాస్విక్ పౌండేషన్ నిడిగొండ నరేష్ ప్రజాపతి, నరేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బోడ గుట్ట తండా పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు

- అలరించిన పోటీలు



కేసముద్రం,నవంబర్ 14: బాలల దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతి వేడుకలను ఎంపీపీఎస్ బోడగుట్ట తండాలో విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించారు. డ్రాయింగ్ పోటీల్లో మొదటి బహుమతి జి కావ్య, రెండవ బహుమతి జి జశ్విత, పాటల పోటీల్లో మొదటి బహుమతి జి సింధు, రెండవ బహుమతి జి రేవంత్, ఫ్యాన్సీ డ్రెస్ పోటీలో ఆసిత్, జశ్విత, మనీష్, సింధు, రాజేశ్వరి, రేవంత్, వర్షిత్, వసంత నృత్య పోటీల్లో మొదటి బహుమతి జి జశ్విత, రెండో బహుమతి జీ వసంత గెలుపొందారు విద్యార్థులు నెహ్రూ వేషధారణ, పోలీస్, ఆర్మీ, భరతమాత వంటి రకరకాల వేషధారణలతో ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం డివి రమణ, ఉపాధ్యాయుడు గనె యాదగిరి, గనె పావన, బానోతు పద్మ, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవం




భీమదేవరపల్లి, నవంబర్ 14(మేజర్ న్యూస్ సూర్య): భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామంలోని ఎస్.ఆర్.కె పాఠశాలలో శుక్రవారం జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల కేరింతలతో పాఠశాల ఆవరణం సందడిగా మారింది. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా పిల్లలు నృత్యాలు, పాటలు, స్కిట్లతో అలరించారు. తమ ప్రతిభను ప్రదర్శించిన విద్యార్థులను చూసి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఉపాధ్యాయుల కృషిని పాఠశాల యాజమాన్యం అభినందించింది. ఇందులో ప్రిన్సిపల్ కాశిరెడ్డి ఆదిరెడ్డి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వయంపాలన దినోత్సవం

- విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ
- ఉపాధ్యాయుడి కష్టం విలువ తెలుసుకున్న విద్యార్థులు



పాలకుర్తి నవంబర్ 14 మేజర్ న్యూస్ (సూర్య) : పాలకుర్తి మండల కేంద్రంలోని సుధా హై స్కూల్లో చిల్డ్రన్స్ డే సందర్భంగా ప్రతి విద్యా సంవత్సరం 10వ తరగతి విద్యార్థులకు స్వయంపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తారు. ఈ విద్యాసంవత్సరం కూడా చిల్డ్రన్స్ డే తో పాటు స్వయంపాలన దినోత్సవంలో విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తరగతి గదుల్లో విద్యాబోధన చేశారు. ఉదయం నుండి సాయంత్రం వరకు తరగతుల నిర్వహణతో పాటు కల్చరల్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈ సందర్భ ంగా పాఠశాల ప్రిన్సిపాల్ రాపాక విజయ్ కుమార్ మాట్లాడుతూ స్వయంపాలన దినోత్సవం అంటే మనల్ని మనం పాలించుకోవడం అందులో భాగంగా పదవ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి విద్యా బోధన చేయడమే కాకుండా విద్యామంత్రిగా, ఎమ్మెల్యేగా, డీఈవోగా, ఎంఈఓగా మరియు ఎస్పైగా వివిధ పాత్రలను పోషించి లీడర్ షిప్ క్వాలిటీలను మెరుగుపరచుకోవచ్చని, కమ్యూనికేషన్ స్కిల్స్ ని పెంపొందించుకోవచ్చు అని అన్నారు. అదేవిధంగా తరగతి గదులలో లిజనింగ్ ద్వారా లర్నింగ్, లర్నింగ్ తో పాటు ఎర్నింగ్ చేసుకోవచ్చని విద్యార్థులకు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ తరగతుల విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ స్వయంపాలన దినోత్సవం సందర్భంగా పాల్గొన్న విద్యార్థులు మాట్లాడుతూ ఉపాధ్యాయుడిగా జీవించడం అంటే ఓపికతో ఉండాలని, ఎంతో కష్టతరమైన బాధ్యత అని అన్నారు. ఒక్కరోజు ప్రిన్సిపాల్ గా నునావత్ చరణ్, వైస్ ప్రిన్సిపాల్ గా హిందూ శ్రీ, పీఇటీలుగా భరత్, శ్రీనాథ్, జగన్ మిగతావారు వివిధ సబ్జెక్టులలో టీచర్లుగా పాల్గొన్నారు. ఉత్తమ విద్యా బోధన చేసిన వారిలో మొదటి బహుమతి సహస్ర , రెండవ బహుమతి లాసిని,, మూడవ బహుమతి భరత్ శివ మరియు నాన్ టీచింగ్ లో మొదటి బహుమతి ప్రిన్సిపాల్ చరణ్, రెండవ బహుమతి భరత్, మూడవ బహుమతి జగన్ లను ఎంపిక చేశారు. ఈ ఎంపిక పట్ల విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# బీహార్లో మోడీ -నితీష్ అభివృద్ధి మంత్రానికి ప్రజల పట్టం





పాలకుర్తి నవంబర్ 14 మేజర్ న్యూస్ (సూర్య) బీహార్ శాసనసభ ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమి అఖండ విజయం సాధించిన సందర్భంగా శుక్రవారం పాలకుర్తి మండల కేంద్రము లో బీజేపీ మండల అధ్యక్షుడు మారం రవి కుమార్ ఆద్వర్యంలో బాణసంచా కాల్చి పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించడం జరిగింది.ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ మరియు నితీష్ కుమార్ గారల అభివృద్ధి మంత్రానికి బీహార్ ప్రజలు పట్టం కట్టారు అని, కనీవినీ ఎరుగని రీతిలో 202స్థానాలు గెలిచి ఎన్డీయే కూటమి చరిత్ర సృష్టించిందని తెలిపారు.బీహార్ లో వోట్ ఛోరీ అంటూ అబద్ధాలు, అసత్యాలు ప్రచారం చేసిన కాంగ్రెస్ పార్టీ ముఖ్యంగా రాహుల్ గాంధీ కి బీహార్ ప్రజలు దిమ్మతిరిగే తీర్పు ఇచ్చి కేవలం 4సీట్లకే పరిమితం చేసి తగిన బుద్ధి చెప్పారని తెలిపారు.బీహార్ లో ముఖ్యంగా మహిళలు పెద్ద ఎత్తున ఎన్డీయే కూటమి కి మద్దతుగా నిలిచారు అని వారి నమ్మకాన్ని వమ్ము చేయబోమని వికసిత భారత్ స్ఫూర్తితో వికసిత భీహార్ కోసం ప్రధాని నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో ఎన్డీయే కూటమి పనిచేస్తుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు కమ్మగాని శ్రీకాంత్, మండల ప్రధాన కార్యదర్శులు పెనుగొండ సోమేశ్వర్, వేల్పుల దేవరాజు,మండల ఉపాధ్యక్షుడు పబ్బా సంతోష్, మండల కార్యదర్శి పాలకుర్తి సొసైటీ డైరెక్టర్ ఈర్ల రాజు, వేమునూరి శ్రీనివాస్, సూడిద యాకయ్య ,దేవసాని కృపాకర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అత్మ గౌరవ ప్రదర్శన జరపాలి

- మాదిగ రాజకీయ పోరాట సమితి ఎమ్మార్పీఎస్



జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి నవంబర్ 14 మేజర్ న్యూస్) పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ నవంబర్ 18న జంతర్ మంతర్ వద్ద మాదిగల అత్మ గౌరవ ప్రదర్శిన (దళితుల) అత్మ గౌరవ ప్రదర్శన జరపాలని న్యూడిల్లి జంతర్ మంతర్ వద్ద పిలుపునివ్వడం జరిగింది. పిలుపులో భాగంగా జాతీయ మాదిగ రాజకీయ పోరాట సమితి జాతీయ వ్యవస్థా యొక్క అధ్యక్షులు బిన్ రమేష్ మాదిగ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ నేపధ్యంలో జనగాం జిల్లా శుక్రవారం నాడు డాక్టర్. బిఆర్ అంభేద్కర్ విగ్రహం వద్ద జనగాం జిల్లా అధ్యక్షులు గోల శోభన్ బాబు ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా పాల్గోని చలో మాదిగ ఛలో డిల్లీ కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి అతిదులుగ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గద్దెల కుమర్ మాదిగ మరియు సోమరపు ఆయిలయ్య , రాష్ట్ర ప్రచార కార్యదర్శి రాష్ట పొలిటిబ్యూట్ సబ్యుడు ఈరీల్లా (శ్రీనివాస్ మాదిగి, రాష్ట్ర కార్యదర్శి తాటికాయల సంపత్, రాష్ట్ర నాయకులు దండెంపెల్లి లోకి సోషల్ మీడియ జనగాం జిల్లా కన్వీనర్ చెరిపెల్ల క్రిష్ణ, గాదెపాక నాగరాజు మాదిగ, హన్మకొండ జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి రాజు మాదిగ, లింగాల గణపురం మండల అధ్యక్షులుఎర్రబెల్లి ఉపేందర్ పాల్గొన్నారు.

# ఘనంగా బాలల దినోత్సవం





ఇనుగుర్తి, నవంబర్ 14, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండల కేంద్రంలోని ఎంపీపీఎస్ పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా ఇనుగుర్తి ఎస్ఐ కరుణాకర్ ముఖ్య అతిథిగా హాజరై జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం ఎస్ఐ కరుణాకర్ మాట్లాడుతూ జవహర్ లాల్ నెహ్రూ కు పిల్లలు అంటే చాలా ఇష్టం అని,పేదలపట్ల నిజాయితీగా స్వాతంత్ర ఉద్యమంలో రాజకీయ జీవితం అనుభవించి అనేక సేవా కార్యక్రమాలు చేశారని అన్నారు. అదేవిధంగా విజ్ఞాన్ హై స్కూల్ లో శుక్రవారం భారత తొలి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవాన్ని ఆ పాఠశాల ప్రిన్సిపల్ గంజి అర్చన రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలు ఈ దేశానికి బలమైన పునాది అని వారిని ప్రేమించడం,మంచి భవిష్యత్తును ఇవ్వడం మన బాధ్యత అని గుర్తు చేశారు.ఈ వేడుకల్లో నర్సరీ విద్యార్థులు వివిధ రకాల పండ్ల యొక్క మోడల్స్ ను ప్రదర్శించి ఫ్రూట్స్ డే సెలబ్రేషన్స్ చెయ్యగా ఆది అందరిని ఆకర్షించింది.అనంతరం విద్యార్థులు ఉపన్యాసాలు,నృత్యాలతో అలరిం చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వెనగండ్ల చంద్ర మోహన్,కుంచాల నిర్మల,మద్దెల నీరజ,తోట అనిత,బోళ్ల సుజాత, రమాదేవి, అనూష, ఇనుగుర్తి ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయులు వీరన్న ఉపాధ్యాయులు వెంకటేశ్వర చారి,రేవతి సారంగపాణి, యాకయ్య, బాలరాజు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆద్య జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలకు విరాళం

- మదర్ థెరిసా వేషధారణలో పలువురిని ఆకట్టుకున్న ఆద్య



దేవరుప్పుల నవంబర్ 14 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండలంలోని మాదాపురం ప్రాథమిక పాఠశాలలో భారతరత్న దేశ మొదటి ప్రధానిగా సేవలందించిన పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి, జాతీయ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి అనంతరం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన వర్రె భాగ్య – సతీష్ దంపతుల కుమార్తె ఆద్య జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలకు రూ.10 వేలు విరాళంగా అందజేసి రానున్న రోజుల్లో పాఠశాల అభివృద్ధికి మరికొంత విరాళం కూడా అందజేస్తామని అన్నారు. విద్యార్థినీ విద్యార్థులు క్రమశిక్షణగా విద్యను అభ్యసిస్తూ తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పెద్దలను గౌరవిస్తూ వారి మార్గదర్శకత్వంలో నడిచి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆద్య తల్లిదండ్రులు ఆకాంక్షించారు. అనంతరం సాంస్కృతిక ప్రదర్శనలలో భాగంగా నిర్వహించిన పిల్లల వేషధారణలు బాలల గీతాలు అందరిని ఎంతో అలరించాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం తల్లిదండ్రులు విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కొడకండ్ల మాతృశ్రీ క్లినిక్ ను సీజ్ చేయడం బాధాకరం

- అయోమయంలో గ్రామ ప్రజలు
- సాయంకాలం అయితే ఎటుపోవాలో తెలియని పరిస్థితి నెలకొంది



కొడకండ్ల నవంబర్ 14 మేజర్ న్యూస్ (సూర్య) : శుక్రవారం రోజున కొడకండ్ల గ్రామంలో ఉన్నటువంటి మాతృశ్రీ ప్రథమ చికిత్స కేంద్రాన్ని జనగామ డి ఎం అండ్ హెచ్ ఓ సీజ్ చేయడం జరిగింది. గ్రామ ప్రజలకు తెలియగానే ప్రథమ చికిత్స కేంద్రానికి పెద్ద ఎత్తున ప్రజలు అక్కడికి చేరుకోవడం జరిగింది. గ్రామప్రజలు తెలియజేయ మనవి ఏమనగా ప్రభుత్వ ఉద్యోగులు 4:30 టైం అయింది అంటే ఇంటికి ఎప్పుడు వెళ్ళిపోవాలని ఆలోచిస్తారు, కానీ గ్రామాలలో ఆర్ఎంపీ డాక్టర్లు లేకపోతే చాలా సమస్యలు ఎదురవుతున్నారు. స్థానికంగా ప్రభుత్వ ఆసుపత్రి ఉండి కూడా డాక్టర్ 24 గంటలు ఉండలేడు కదా చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు వచ్చిపుడు ఆరోగ్యం మెరుగు కోసం ఇంజక్షన్లు, మందులు ఇస్తూ ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లాలి అని చెప్పేది కూడా ఆర్ఎంపీ డాక్టర్ల, ఏదైనా పెద్ద జబ్బు వచ్చినట్లయితే చుట్టుపక్కల వారి సలహా ప్రకారం ప్రైవేటు ఆసుపత్రిలో గాని ప్రభుత్వ ఆసుపత్రిలో గాని పోయినా కూడా ప్రభుత్వ ఆసుపత్రులు టైం కి ఎవరు ఉండరు, కొడకండ్ల చరిత్రలో ఆర్ఎంపీ డాక్టర్ అయిన రాములు,నరసింహ డాక్టర్ వైద్య సేవలు కాస్త మెరుగ్గా చూస్తారు. కొడకండ్ల మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రి ఉండి మెరుగైన చికిత్స ఎవరికి చేస్తున్నారు, టైం కాగానే ఎవరి ఇంటికి వారు పోతున్నారు. కొడకండ్ల ప్రజలకు ఇంత కూడా సేవ చేసే వారు ఉండరు, కాబట్టి కొడకండ్ల మండలం లోని చుట్టూ ప్రక్కల గ్రామాల వారు మా ప్రాంతంలో ఉన్నటువంటి ఇద్దరు డాక్టర్లు పై ఆధారపడి ప్రజలు అక్కడికి వెళితే కొంచెం జబ్బు నయం అవుతుందని ప్రజల నమ్మకం. శనివారం ఉదయం గ్రామపంచాయతీ దగ్గర ధర్నాకు సిద్ధంగా ఉండాలి ఎందుకు అంటే డిఎంహెచ్ఓ కావాలని ఇద్దరు డాక్టర్లను వద్దని ప్రకటించడం సరికాదు ఒకవేళ గనుక ప్రభుత్వ ఆసుపత్రిలో





మీరు వైద్య సేవలు అందిస్తామంటే మేము దేనికైనా ఒప్పుకుంటాం సాయంత్రం 6:00 అయినదంటే ఆసుపత్రిలో ఎవరు ఉండరు ఆలోచించుకొని నిర్ణయం తీసుకోండి వీరిద్దరు గనుక లేకుంటే పక్క మండలాలకు రాత్రి అనక, పగలు అనక పోయి చూసుకోవడం జరుగుతుంది. మాపై అంతో ఇంతో భారం పడుతుంది వెంటనే స్పందించి వారిపై ఎలాంటి చట్టరీత్య చర్యలు తీసుకోవద్దని కొడకండ్ల మండల ప్రాంతం ప్రజలం కోరుకుంటున్నా.



# ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

### – పాఠశాలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపీడీఓ

చెన్నారావుపేట నవంబర్ 14 మేజర్ న్యూస్ సూర్య : భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం బోజెర్వు లో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక కోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన తల్లిదండ్రుల సమావేశానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి శివానంద్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి పై తన పరిధిలో ఉన్న ఈ జి ఎస్ పనులు ద్వారా పాఠశాలకు ఉపయోగపడేలా తన వంతు కృషి చేస్తానని ఉపాధ్యాయులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు .అనంతరం జరిగిన బాలల దినోత్సవం వేడుకలు పాఠశాల ప్రాంగణం విద్యార్థుల కోలాహలంతో, రంగురంగుల అలంకరణలతో పండుగ వాతావరణాన్ని తలపించింది. పండిట్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు, పాటలు, అందరినీ ఆకట్టుకున్నాయి. ప్రధానోపాధ్యాయులు ఎర్ర రవీందర్ మరియు మరియు ఉపాధ్యాయులు పిల్లల తల్లిదండ్రులు మాట్లాడుతూ, పిల్లలు దేశ భవిష్యత్తుకు పునాదులు. మీరంతా క్రమశిక్షణతో, కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలి. కేవలం చదువులోనే కాకుండా, ఆటపాటల్లో, కళల్లో కూడా రాణించాలనీ అలాగే, విద్యార్థులు నెహ్రూను 'చాచా నెహ్రూ' అని ఎందుకు పిలుస్తారో వివరించి, ఆయన బాల్యం పట్ల చూపిన ప్రేమను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పరమేశ్వర్ రమేష్ రాజు, శ్వేతా శ్రీ, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ వెంకటలక్ష్మి, మాజీ ఉప సర్పంచ్ కుసుమ సతీష్ ,పేరెంట్స్ కమిటీ సలహాదారు నూకల కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు






# జూబ్లీహిల్స్ ఉపఎన్నిక గెలుపు

### – కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు



దంతాలపల్లి,నవంబర్ 14 మేజర్ న్యూస్ (సూర్య): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం సాధించడంతో దంతాలపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బట్టు నాయక్ ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై బాణసంచా కాల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప ఎన్నిక విజయం ప్రజా పాలనకు నిదర్శనం అన్నారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సంపెట సురేష్ గౌడ్, ఆవుల సురేష్,లింగారెడ్డి ,శంకర్,శ్రీనివాసరెడ్డి, నెమ్మది యాకన్న,వీరన్న,బుచ్చయ్య పాల్గొన్నారు.

# ఘనంగా బాలల దినోత్సవం మరియు ఎరుపు రంగు దినోత్సవ వేడుకలు





జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి నవంబర్ 14 మేజర్ న్యూస్): స్ప్రింగ్ వ్యాలీ గ్లోబల్ స్కూల్ బాలల దినోత్సవం మరియు ఎరుపు రంగు దినోత్సవం రెండింటినీ అత్యంత ఉత్సాహంగా, పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించింది.పాఠశాల ఆవరణ మొత్తం ఎరుపు రంగు సముద్రంలా మారిపోయింది. విద్యార్థులు మరియు సిబ్బంది ఈ థీమ్‌ను ఆనందంగా స్వీకరించారు. విద్యార్థులు ప్రకాశవంతమైన ఎరుపు దుస్తులు ధరించి, ఎరుపు రంగు వస్తువులను తీసుకువచ్చారు. ఆవరణ అంతటా అలంకరించిన ఎరుపు రంగు డెకరేషన్లు, బెలూన్‌లు పండుగ వాతావరణాన్ని మరింత పెంచాయి.ఈ కార్యక్రమాన్ని పాఠశాల ఛైర్మన్ నలుసాని తిరుపతి రెడ్డి మరియు కరస్పాండెంట్ రావుల ఉపేందర్ బాబు జ్యోతి ప్రజ్వలనతో లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా, ఇద్దరు ప్రముఖులు బాలల దినోత్సవం ప్రాముఖ్యత గురించి మరియు ఎరుపు రంగు విశిష్టత గురించి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ వేడుకలో విద్యార్థులు పలు సాంస్కృతిక ప్రదర్శనలు, ఇందులో ఆకట్టుకునే ప్రసంగాలు, పాటలు, మరియు నృత్యాలు ప్రదర్శించారు.ఈ వేడుకల్లో ముఖ్యంగా, వివిధ రంగాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. అకడమిక్స్, క్రీడలు, చేతిరాత, ప్రసంగాలు, వ్యాసరచన వంటి విభాగాల్లో ప్రతిభ చూపిన వారికి ఈ సర్టిఫికెట్లను అందించారు.ఈ కార్యక్రమం విద్యార్థులలో సంపూర్ణ అభివృద్ధిని ప్రోత్సహించడంలో పాఠశాల నిబద్ధతను ప్రతిబింబించేలా, ఆహ్లాదకరమైన మరియు ఉల్లాసభరితమైన వాతావరణాన్ని విజయవంతంగా సృష్టించింది.ఈ వేడుకలు రోజంతా కొనసాగాయి. పిల్లలు ఈ ఉత్సవాలను పూర్తిగా ఆస్వాదించారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన తల్లిదండ్రులకు మరియు విద్యార్థులందరికీ స్ప్రింగ్ వ్యాలీ గ్లోబల్ స్కూల్ యాజమాన్యం మరియు సిబ్బంది తమ కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు

# జనగామలో బిజెపి సంబరాలు

**- బీహార్ లో భారతీయ జనతా పార్టీ ఘన విజయం**

**- పట్టణ అధ్యక్షులు బొమ్మకంటి అనిల్ గౌడ్**



జనగామ జిల్లా.సూర్య ప్రతినిధి నవంబర్ 14 మేజర్ న్యూస్): భారతీయ జనతా పార్టీ జనగామ పట్టణ అధ్యక్షులు బొమ్మకంటి అనిల్ గౌడ్ ఆధ్వర్యంబీహార్లోబీహార్ ఎన్నికల విజయోత్సవాలు. బీహార్ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ సాధించిన ఘన విజయాన్ని పురస్కరించుకుని జనగామ పట్టణం స్థానిక చౌరస్తా వద్ద భారీగా బాణాసంచా కాల్చి విజయోత్సవాలు చేసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ ముఖ్య అతిథిగా హాజరై, ఆయన మాట్లాడుతూ బీహార్ లో ప్రజలు మరోసారి అభివృద్ధి రాజకీయాలకు తీర్పు వెలువరించారు. ఇది దేశవ్యాప్తంగా బీజేపీపై పెరుగుతున్న విశ్వాసానికి నిదర్శనం."ఈ విజయం ఒక రాష్ట్రానికి మాత్రమే కాదు. దేశవ్యాప్తంగా పార్టీ బలోపేతం అవుతున్న సంకేతం.ప్రజల సమస్యలు, అభివృద్ధి, సంక్షేమం ఇవే బీజేపీ యొక్క పునాది. అందుకే ప్రజలు మన పార్టీకి తిరుగులేని ఆదరణ చూపుతున్నారు. ఈ విజయాలు రాబోయే రోజుల్లో తెలంగాణలో కూడా పెద్ద మార్పు కోసం భూమిక వేస్తున్నాయి. త్వరలోనే భారతీయ జనతా పార్టీకి తెలంగాణలో కూడా అధికారంలోకి వచ్చే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది.మీరందరూ ఈ వేగాన్ని కొనసాగిస్తే, తెలంగాణలో కూడా బీజేపీ పతాకం ఎగురుతుంది. ప్రజలు మార్పు కోరుకుంటున్నారు, ఆ మార్పు దిశలో మనమే ప్రధాన శక్తిగా ఎదుగుతున్నాం." అని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు శివరాజ్ యాదవ్, డాక్టర్ కర్నాల్ బిక్షపతి, అంకుదర్ శశిధర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గోదావరి అంజిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు దేవరాయ ఎల్లయ్య జిల్లా నాయకులు మహంకాళి హరిచంద్ర గుప్త, డాక్టర్ శశిధర్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శిలు తోకల హరీష్ పెద్దోజు జగదీష్, నర్మెట మండల అధ్యక్షులు ధరావత్ రాజు, మద్దూరు మండల అధ్యక్షులు ఉదయ్ పట్టణ ఉపాధ్యక్షులు బింగి రమేష్, సూరజ్ హరిప్రసాద్, విజయ భాస్కర్, కాసుల శీను, పట్టణ కార్యదర్శి దూసరి శివకృష్ణ, చంద్రయ్య యాదవ్, కార్యాలయ కార్యదర్శి కేశపురం రవి, బీజేవైఎం నాయకులు ఈర్ల నవీన్, ఉల్లెంగుల రాజు, రఫ్తార్ సింగ్ చందు తదితరులు పాల్గొన్నారు

# కపాస్ కిసాన్ యాప్ నిబంధనలు రద్దు చేయాలి

**- బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి**




నల్లబెల్లి, నవంబర్ 14, మేజర్ న్యూస్ సూర్య కపాస్ కిసాన్ యాప్ ను రద్దుచేసి ఎలాంటి నిబంధనలు లేకుండా సీసీఐ పత్తిని కొనుగోలు చేయాలని ప్రకృతి వైపరీత్యాల వలన తీవ్రంగా నష్టపోయిన రైతాంగానికి తేమ పేరుతో ఆంక్షలు విధించకూడదని బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన నల్లబెల్లి గ్రామపంచాయతీ ఆవరణలో మామిళ్ల మోహన్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన రైతు సమావేశంలో కుమారస్వామి మాట్లాడుతూ 1970లో ఏర్పాటు చేసిన సీసీఐ రైతు పండించిన పత్తిని కొనుగోలు చేస్తూ వస్తున్నదని అన్నారు. మోడీ ప్రభుత్వం రైతు వ్యతిరేక నల్ల చట్టాలు తె చ్చి రైతాంగం చేసిన తీవ్రమైన ప్రతిఘటన వెనకడుగు వేసి నల్ల చట్టాలను రద్దు చేసినట్టు ప్రకటించినప్పటికీ రైతాంగం మీద కుట్రలు చేస్తూనే ఉన్నది అన్నారు. ఓపెన్ మార్కెట్లో పత్తి ని అమ్ముకోకుండా కపాస్ కిసాన్ యాప్ డౌన్లోడ్ చేసుకుని రైతాంగం స్లాట్ బుక్ చేసుకొని ఆ స్లాట్ లో చూపించిన తేదీ సమయం ప్రకారం ఎకరానికి ఏడు క్వింటాళ్ల వరకు మాత్రమే అమ్ముకునే నిబంధనలు విధించడం ఎనిమిది శాతం కన్నా తేమ ఎక్కువగా ఉంటే ధరలో తేడాలు ఉంటాయని పేర్కొనడం రైతులకు అన్యాయం చేయడమే అన్నారు. కౌలు రైతులు పేద సన్న కారు రైతులు ఈ అకాల వర్షాలకు తీవ్రంగా నష్టపోయి పెట్టుబడిరాని పరిస్థితిలో కొట్టుమిట్టాడు తున్నారన్నారు .నల్లబెల్లి మండలంలో ఇప్పటివరకు అధిక వర్షాలకు నష్టపోయిన రైతాంగం యొక్క పంట వివరాలను సేకరించడానికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎటువంటి ఆదేశాలు రాలేదని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారని రైతులు ఆవేదన చెందుతున్నారన్నారు. మామిళ్ల మోహన్ రెడ్డి మాట్లాడుతూ పంట నష్టపోయిన పత్తి రైతుకు ఎకరానికి 15 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు .రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కేంద్ర ప్రభుత్వంతో చర్చించి రైతాంగానికి అండగా నిలవాలన్నారు. సమావేశంలో మాజీ ఎంపీటీసీ జన్ను జయరాజు, సిపిఎం పార్టీ మండల నాయకులు బొడిగె సమ్మయ్య , గోనె సంజీవయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు

# జూబ్లీహిల్స్ విజయం ఆత్మకూరులో విజయోత్సవ ర్యాలీ



ఆత్మకూరు నవంబరు 14 మేజర్ న్యూస్ (సూర్య): ఆత్మకూరు మండల వ్యాప్తంగా మరియు మండల కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు విజయోత్సవరాలిని జరుపుకున్నారు బైక్ ర్యాలీ చేస్తూ తపాసులు కాల్చుతూ స్వీట్లు పంచుకొని కాంగ్రెస్ జిందాబాద్ అంటూ నినాదాలు చేస్తూ కేరింతలు కొట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పర్వతగిరి రాజు మండల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ బరు పట్ల కిరిటి , గ్రామ పార్టీ అధ్యక్షులు భయ్యా కుమార్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తనుగుల సందీప్ మండల ఉపాధ్యక్షులు వెళ్లే వెంకటేశ్వర్లు యూత్ నాయకులు సతీష్, నాగెల్లి కిరణ్, తనుగుల కుమార్, డీజే అంజలి రమేష్, చిమ్మని దేవరాజ్, మండల కిసాన్ అధ్యక్షులు రేవూరి జయపాల్ రెడ్డి, పోదిలా రాజు, ప్రచార కార్యదర్శి అల్వాల రవి కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధి గెలిచింది

**- సిద్దన రమేష్ మండల అధ్యక్షుడు..**





చెన్నారావుపేట నవంబర్ 14 మేజర్ న్యూస్ సూర్య : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్దే గెలిచిందని చెన్నారావుపేట మండల కాంగ్రెస్ అద్యక్షుడు సిద్దన రమేష్ అన్నారు..ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ బారి మెజార్టీ పొంది ఘన విజయం సాధించిన సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ ఆధ్వర్యంలో బాణా సాంచ పేల్చి మండల కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా సిద్ధన రమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాం ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి ప్రజలు పట్టం కట్టారని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో సుమారు 24 వేలకి పైగా మెజార్టీ సాధించి ఘనవిజయం సాధించిన ఎమ్మెల్యే నవీన్ యాదవ్ కి శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని సందర్భంగా వారు అన్నారు..కాంగ్రెస్ పార్టీ ద్వారానే పేద ప్రజలకు లబ్ది చేకూరుతుందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎజెండా బడుగు బలహీన వర్గాల అబివృద్ధని అన్నారు..కాంగ్రెస్ పార్టీని ఉప ఎన్నికల్లో ఓడించి తీరుతామని కేటీఆర్ ప్రగడ్బాలు పలికారని కానీ జూబ్లీహిల్స్ ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టారని ఈ సందర్భంగా సిద్ధన రమేష్ అన్నారు..ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మాజీ ఎంపిపి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లు కిసాన్ సెల్ జిల్లా మండల నాయకులు బ్లాక్ కాంగ్రెస్ నాయకులు మండల కమిటీ సభ్యులు ఆయా గ్రామాల కాంగ్రెస్ అధ్యక్షులు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యువజన కాంగ్రెస్ నాయకులు ఆయా గ్రామాల కాంగ్రెస్నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు..

# గోపా కార్తిక భోజనాలకు గౌడ కులస్తులు తరలి రావాలి



హసన్ పర్తి, నవంబర్ 14, మేజర్ న్యూస్ (సూర్య) హన్మకొండ నయీమ్ నగర్ బీసీ కార్యాలయంలో శుక్రవారం గోపా హన్మకొండ జిల్లా కమిటీ అధ్యక్షులు డా. చిర్ర రాజు గౌడ్ అధ్యక్షతన సమావేశం జరిగింది.ఈ సందర్భంగా చిర్ర రాజు గౌడ్ మాట్లాడుతూ.. ఈ నేల 16వ, తేది ఆదివారం ఖిలో వరంగల్ మద్యకోట చిల్డ్రన్ పార్క్ లో 23వ, గోపా కార్తిక వనభోజన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి సంవత్సరం కార్తీక మాసంలో గోపా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వనభోజనాలు నిర్వహిస్తూ వస్తున్నామని, ఈ కార్యక్రమనికి వరంగల్ ఉమ్మడి జిల్లాలోని గౌడ కులస్తులు పెద్ద సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు. వనభోజనాలు కార్యక్రమంలో పిల్లల కు, పెద్దలకు ఆటలు, పాటలతో పాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనునట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర దేవదాయ, అటవీశాఖ మంత్రి శ్రీమతి కొండ సురేఖ గారు, గోపా రాష్ట్ర అధ్యక్షులు బండి సాయన్న గౌడ్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొంటారన్నారు. కావున గౌడ ఉద్యోగస్తులు, గౌడ సంఘం నాయకులు, గోపా సభ్యులు కుటుంబ సమేతంగా పెద్ద సఖ్యలో హాజరై కార్యక్రమన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో గోపా జిల్లా నాయకులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, బోనగాని యాదగిరి గౌడ్, గునిగంటి రమేష్, ఆనంద్ గౌడ్, పెరుమాండ్ల అనిల్ గౌడ్ పాల్గొన్నారు.


# నిలిచిన గూడ్స్ రైలు

- రైలు కింద నుండి వచ్చేందుకు ప్రయత్నించిన ఓ వ్యక్తి..
- కదిలిన గూడ్స్ రైలు
- త్రుటిలో తప్పిన ప్రాణాపాయం
- ఊపిరి పీల్చుకున్న చూపరులు

కేసముద్రం,నవంబర్ 14: నిలిచిన గూడ్స్ రైలు కింది నుండి ఓ వ్యక్తి రావడానికి ప్రయత్నించగా,గూడ్స్ రైలు కదలడంతో సమయస్ఫూర్తితో పట్టాల మధ్య పడుకుని ప్రాణాలు దక్కించుకోగా చూపరులు ఊపిరి పీల్చుకున్న సంఘటన మహబూబా బాద్ జిల్లా కేసముద్రం రైల్వే స్టేషన్ లో శుక్రవారం చోటుచేసుకుంది.వివరాలలోకి వెళితే.. కేసముద్రం రైల్వే స్టేషన్ సెకండ్ ఫ్లాట్ ఫామ్ నుండి అమీనాపు రంకు వెళ్లేందుకు ఓ గుర్తు తెలియని యువకుడు కొత్తగా నిర్మించిన మూడవ లైన్ పై నిలిచి ఉన్న గూడ్స్ రైలు క్రింది నుంచి దూరి బయటకు వెళ్లే ప్రయత్నం చేశాడు. ఈ తరుణంలో గూడ్స్ రైలు ఒక్కసారిగా కదలడంతో భయాందోళన చెందిన ఆ వ్యక్తి పట్టాల మధ్యలో కాళ్లు,చేతులు ఏమాత్రం లేపకుండా సమాంతరంగా చాపి బొక్క బోర్లా పడుకున్నాడు. ఈ దృశ్యాన్ని చూస్తున్న ప్లాట్ ఫామ్ పై ఉన్న ప్రయాణికులు అరిచి కేకలు వేయడంతో పైలట్ రైలును నిలిపివేశాడు. దీంతో పెద్ద ప్రమాదం తప్పింది. రైల్వే సిబ్బంది పరుగున చేరుకుని సదరు వ్యక్తిని సురక్షితంగా బయటకు తీశారు.

ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణం ఆలస్యం..

కొత్తగా నిర్మించిన మూడవ లైన్ పూర్తి అయి కొన్ని నెలలు కావస్తున్నప్పటికీ రెండవ ప్లాట్ ఫామ్ కు వచ్చే అమీనాపురం వైపు నుండి రాకపోకలు కొనసాగించేందుకు ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారింది. దీన్ని దృష్టిలో ఉంచుకొని రైల్వే అధికారులు ఫస్ట్ ప్లాట్ ఫామ్ నుండి కొత్తగా నిర్మించిన మూడవలైన్ దాటేందుకు ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ పొడిగింపు నిర్మాణం చేపట్టారు. అయితే బ్రిడ్జి అసంపూర్తిగా ఉండడంతో పైకి ఎక్కి రావడానికి ప్రయాణికులకు ఇబ్బందిగా మారింది. దీంతో ప్రయాణికులు రెండవ ప్లాట్ ఫామ్ కు చేరుకునేందుకు నానా ఇబ్బందులు పడుతూ మూడవ లైన్ పట్టాలు దాటడం, లేదా ఆ పట్టాల పై ఏదైనా గూడ్స్ రైలు ఉంటే దూరి దాడడం లాంటి ప్రయత్నాలు చేస్తూ రైళ్లు ఎక్కకెందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఏ సమయంలో ఏం ప్రమాదం జరుగుతుందోనని, ప్రయాణికులు తమ ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకొని మూడవ రైల్వే లైన్ లో నిరంతరం నిలిచి ఉంటున్న గూడ్స్ రైళ్ల కింద నుండి దూరి వస్తూ రెండవ నెంబర్ ప్లాట్ ఫామ్ పై రైలు ఎక్కుతుంటే పొంచి ఉన్న ప్రమాదాన్ని చూస్తున్న రైల్వే అధికారులు నిమ్మకు నీరేత్తినట్లు చూస్తున్నారే తప్ప త్వరగా ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ పనులు పూర్తి చేసి ప్రయాణికుల రాకపోకలకు ఇబ్బందులు తొలగించా లనే ఆలోచన చేయడం లేదనడానికి నేటి సంఘటనే నిదర్శనమని పలువురు ప్రయాణికులు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత రైల్వే అధికారులు వెంటనే స్పందించి 3వ,ప్లాట్ ఫాం కు రాకపోకలు కొనసాగించేందుకు ఫుట్ ఓవర్ బ్రిడ్జి ప్రారంభించాలని ప్రజలు, ప్రయాణికులు కోరుతున్నారు.



## ప్రపంచ డయాబెటిస్ డే ర్యాలీలో పాల్గొన్న జనగామ జిల్లా డిఎంఅండ్‌హెచ్‌ఓ




కొడకండ్ల,నవంబర్14 మేజర్ న్యూస్ (సూర్య) శుక్రవారం నాడు జనగాం జిల్లా డిఎం అండ్ హెచ్ ఓ మల్లికార్జున్ రావు కొడకండ్ల మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ దావాఖాన వారు నిర్వహించినటువంటి ప్రపంచ డయాబెటిస్ డే ర్యాలీలో పాల్గొన్నారు.డాక్టర్ కె. మల్లికార్జున రావు పీహెచ్ సీ కొడకండ్ల లో నిర్వహించిన వరల్డ్ డయాబెటిస్ డే ర్యాలీలో పాల్గొన్నారు. డయాబెటిస్ నివారణ, ప్రారంభ నిర్ధారణ మరియు నియంత్రణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించారు.పి హెచ్ సివైద్య అధికారులు మరియు సిబ్బంది చురుకుగా పాల్గొని ఆరోగ్యకరమైన జీవనశైలి, సరైన ఆహారం, వ్యాయామం, రెగ్యులర్ స్క్రీనింగ్ గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. డిఎం హెచ్ ఓ సిబ్బంది చేసిన ప్రయత్నాలను అభినందించారు.

## ప్రజలలో కాంగ్రెస్ పై ఏర్పడిన నమ్మకంతోనే గెలుపు సాధ్యమైంది

- డిసిసి ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్
- ఉపఎన్నిక గెలుపు సంబరాలు చేసిన కాంగ్రెస్ నాయకులు



నెల్లికుదురు నవంబర్ 14 మేజర్ న్యూస్(సూర్య) కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు ప్రజలలో నమ్మకాన్ని పెంపొందించాయని,ఆ నమ్మకమే ఈరోజు జూబ్లీహిల్స్ ఎన్నికలలో గెలుపుసాధించేలా చేసిందని డిసిసి ఉపాధ్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలో హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉపఎన్నిక గెలుపు పై కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు నిర్వహించి బాణాసంచా పెంచి,మిఠాయిలు పంచారు.అనంతరం డిసిసి ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్ మాట్లాడుతూగత పదేళ్ల కాలంలో బిఆర్ఎస్ అరాచకాలను జూబ్లీహిల్స్ ప్రజలకు అర్థమయ్యేలా ప్రచారం చేసి,కేవలం రెండేళ్ల పరిపాలనలో రేవంత్ రెడ్డి చేసిన అభివృద్ధి పనులను కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వివరించారని అన్నారు.ప్రతి పేదవాడు కడుపునిండా అన్నం తినాలని ఉద్దేశంతో రేషన్లో సన్నబియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇండ్లు,ఉచిత కరెంటు,రేషన్ కార్డులు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం లాంటి అనేక సంక్షేమ పథకాలు ప్రజలకుఎంతో ఉపయోగకరంగా మారాయని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రజల ప్రభుత్వం అని మరోసారి రుజువైందని అన్నారు.ఈ కార్యక్రమంలో మౌనేందర్, ఎల్లారెడ్డి, శ్రీనివాస్ క్రాంతిరెడ్డి,లింగమూర్తి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ విజయం స్థానిక సంస్థల ఎన్నికలకు 'రెఫరండం'

- మాజీ పిఏ సిఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్




ఆత్మకూరు నవంబర్ 14, మేజర్ న్యూస్ (సూర్య):జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సాధించిన విజయం రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రజల అంగీకారాన్ని సూచించే రెఫరండం లాంటిదని మాజీ పిఏ సిఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ అన్నారు. ఆయన మాట్లాడుతూ "రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలన్నింటినీ కాంగ్రెస్ పార్టీ ఘనంగా కైవసం చేసుకుంటుంది. జూబ్లీహిల్స్ గెలుపు ఆ దిశగా ప్రజల నుండి వచ్చిన స్పష్టమైన సంకేతం" అని అన్నారు.రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలు చేస్తున్న 'అభయహస్త' సంక్షేమ పథకాలు రాష్ట్రవ్యాప్తంగా ప్రజాదరణ పొందుతున్నాయని ఏరుకొండ రవీందర్ అభిప్రాయపడ్డారు."అభయహస్తంతో అన్ని వర్గాలకూ న్యాయం జరుగుతోంది. ఈ పథకాల ప్రయోజనాలను బట్టి ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై విశ్వాసం ఉంచి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గట్టి మద్దతు ఇచ్చారు" అని తెలిపారు.ఆయన ఇంకా పేర్కొంటూ "ప్రజల ఆపేక్షలను నెరవేర్చేలా రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోంది. అందుకే రాబోయే మండలి, గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ అఖండ విజయాన్ని నమోదు చేయడం ఖాయమే" అని నమ్మకం వ్యక్తం చేశారు.

## మానవత దృక్పథంతో అమ్మ క్యాంటీన్






జనగామ జిల్లా.సూర్య (ప్రతినిధి నవంబర్ 14 మేజర్ న్యూస్): బిర్రు నరసింహులు మానవత దృక్పథంతో జనగామ జిల్లా ఆస్పత్రి పరిసర ప్రాంతంలో వైద్యం కోసం వచ్చిన రోగులకు రోగుల బంధువులకు అల్పాహారం అందించారు. ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ప్రధాన కార్యదర్శి వంగ భీంరాజు మాట్లాడుతూ అల్పాహార కార్యక్రమం నిర్వహించిన బిర్రు నరసింహులు కి ధన్యవాదాలు తెలియజేశారు నిత్య అన్నదానం కోసం దాతలు ప్రజలు ముందుకు వచ్చి బియ్యం కూరగాయలు అందించి ఆకలితో ఉన్నవారికి ఒక పూట ఆకలి తీర్చాలని సందర్భం ఏదైనా కానీ జనగామ అమ్మ ఫౌండేషన్ ఆలోచన ఆశయంలో భాగస్వాములు కావాలని భారతదేశంలో ఆకలి చావులు లేకుండా నియంత్రణ లక్ష్యంగా యువత ప్రజలు దాతలు ముందుకు రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో జనగామ అమ్మ ఫౌండేషన్ ప్రతినిధులు కొయ్యడ రవి ,ఎండి అప్రోచ్ పండుగ నరేష్ తుంగ సతీష్, ఉల్లెంగుల మణి బింగి నరసింహులు కొయ్యడ విశ్వ తదితరులు పాల్గొన్నారు

## కొడకండ్ల మండల కేంద్రంలో ఆసుపత్రి మూసివేత

- మాతృశ్రీ ప్రథమ చికిత్స సెంటర్‌ని సీజ్ చేసిన జనగామ జిల్లా వైద్యాధికారి



కొడకండ్ల నవంబర్ 14 మేజర్ న్యూస్ (సూర్య) : కొడకండ్ల మండల కేంద్రంలో ఉన్నటు వంటి మాతృశ్రీ ప్రథమ చికిత్స కేంద్రాన్ని శుక్రవారం జనగామ జిల్లా వైద్యాధికారి తనిఖీ చేసి నిబంధనలకు విరుద్ధంగా వైద్యం చేయడం చట్టరీత్యా నేరం అని తెలిపి, తెలంగాణ మెడికల్ కౌన్సిల్ వారి సూచన మేరకు ఈ యొక్క ప్రథమ చికిత్స కేంద్రాన్ని మూసివేయడం (సీజ్) జరిగింది.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## - ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తాం
## - ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్





దంతాలపల్లి,నవంబర్ 14 మేజర్ న్యూస్ (సూర్య): రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ప్రభుత్వ విప్, డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ తెలిపారు. శుక్రవారం మండలంలోని తూర్పు తండా గ్రామంలో పౌర సరఫరాల సంస్థ, తెలంగాణ ప్రభుత్వం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ - 'సెర్ప్ (ఐకెపి) - ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంతోషిమాత ధాన్యం కోనుగోలు కేంద్రాన్ని ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విగ్రహించి మద్దతు ధర పొందాలని కోరారు. రాష్ట్రంలో రైతుల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం అహర్నిశలు పనిచేస్తుందని అన్నారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఎవరు ఇబ్బందులు పడకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో తహసిల్దార్ సునీల్ రెడ్డి, ఎంపీడీవో విజయ,మండల వ్యవసాయ శాఖ అధికారి వాహిని,ఎంపిఓ అప్సర్ పాషా,ఏఎంసి వైస్ చైర్మన్,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు బట్టు నాయక్,జిల్లా నాయకులు,మండల నాయకులు, యువజన నాయకులు,కార్యకర్తలు. తదితరులు పాల్గొన్నారు.

## నవభారత నిర్మాత జవహర్ లాల్ నెహ్రూ
### - ప్రధానోపాధ్యాయులు ముయ్యబోయిన వెంకన్న



గూడూరు నవంబర్ 14 మేజర్ న్యూస్ (సూర్య): నవభారత నిర్మాత జవహర్లాల్ నెహ్రూ అని ప్రధానోపాధ్యాయులు ముయ్యబోయిన వెంకన్న అన్నారు. శుక్రవారం రోజున చిల్డ్రన్స్ డే సందర్భంగా మండలంలోని జిపిఎస్ బేతంచర్ల పాఠశాలలో జవహర్ లాల్ నెహ్రు జయంతి సందర్భంగా జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూల మాలలు వేసి పూలమాలతో ఘనంగా నిర్వహించారు అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మూయబోయిన వెంకన్న మాట్లాడుతూ నెహ్రు జననం 1889 నవంబరు 14న ఉత్తరప్రదేశ్లోని అలహాబాదులో జన్మించారని ఈయన తల్లిదండ్రులు మోతిలాల్ స్వరూప రాణి 1964 మే 27న మరణించారు. ఈయనకు అనేక బిరుదులు లభించాయని పండిట్, చాచా , నవభారత నిర్మాత నెహ్రు ప్రముఖ స్వతంత్ర సమరయోధుడుఈయన తొలిభారత ప్రధానమంత్రి సుధీర్గంగా 17 సంవత్సరాలు పాటు భారత ప్రధాన మంత్రిగా పని చేశారని స్వాతంత్ర అనంతరం ఆస్తవ్యస్తంగా ఉన్న దేశాన్ని తన సుదీర్ఘ పాలనలో శాంతి అభివృద్ధి పథంలో నడిపించారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రేగ సాంబయ్య సుంచ లక్ష్మయ్య అంగన్వాడీ ఆయా కొట్టెం పూలమ్మ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు
### - ఆకట్టుకున్న వర్ణిక యాదవ్ డాక్టర్ వేషధారణ



కేసముద్రం,నవంబర్ 14: కేసముద్రం స్టేషన్ లోని అంగన్ వాడీ కేంద్రంలో శుక్రవారం బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారి వర్ణిక యాదవ్ డాక్టర్ వేషధారణతో అంగన్వాడీ కేంద్రానికి హాజరై విద్యార్థులు, చూపరులను ఆకట్టుకుంది. వర్ణిక యాదవ్ డాక్టర్ వేషధారణ వేయగా, ఈశ్వర్,శాన్విక పండిట్ జవహర్ లాల్ నెహ్రూ వేషధారణ, జున్ను సుభాష్ చంద్రబోస్ వేషధారణలో అలరించారు. ఈ కార్యక్ర



మంలో అంగన్ వాడీ టీచర్లు రాజమణి, లలిత, ఆయా అరుణ తోపాటు పలువురు చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ





గూడూరు నవంబర్ 14 మేజర్ న్యూస్ (సూర్య ): మండలంలోని తీగలవేణి గ్రామపంచాయతీ పరిధిలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో శుక్రవారం రోజున చిల్డ్రన్స్ డే సందర్భంగా స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫరూక్ మాట్లాడుతూ స్వయం పరిపాలన దినోత్సవం లో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులుగా పాల్గొన్న విద్యార్థులు తమ సబ్జెక్టు టీచర్ల వద్ద తీసుకున్న కోచింగ్ తో చాలా ఉత్సాహంగా బోధించారని డీఈవోగా ఇజ్జగిరి సాత్విక్, ఎంఈఓ గా వర్రే సాత్విక, హెడ్మాస్టర్ గా ధరావత్ సమత వ్యవహరించారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాలలోని ఉపాధ్యాయుని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ధర్మ నాయక్, సాంబయ్య, సంపత్, నాగరత్న, రాంప్రసాద్, రవి, ఊక లక్ష్మయ్య, గొల్లపూడి రాణి,ప్రభాకర్,సరస్వతి లు పాల్గొన్నారు,

## కొత్తకొండ జాతరకు కమిటీలు ఎందుకు ?
### - మంత్రి తీరుపై సతీష్‌బాబు విమర్శలు



భీమదేవరపల్లి, నవంబర్ 14(మేజర్ న్యూస్ సూర్య): హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరులో శుక్రవారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీష్‌బాబు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కొత్తకొండ శ్రీ వీరభద్రస్వామి జాతరకు మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యవహరిస్తున్న తీరు సరిగా లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. "నేనే టికెట్ కొంటున్నా" అంటూ జాతర కార్యక్రమాలను తానొక్కడే నిర్వహిస్తున్నట్టు ప్రవర్తించాల్సిన అవసరం లేదన్నారు. గత జాతరలో ఎదురైన ఇబ్బందులు మరల రాకుండా అన్ని వర్గాలకు, వారి హోదాకు తగ్గట్లుగా గౌరవం కల్పించాలని సూచించారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా పాస్‌ల కేటాయింపుపై ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు. ముల్కనూర్ అంబేద్కర్ చౌక్ అభివృద్ధికి ప్రభుత్వం అవసరమైతే భూములు కొనుగోలు చేసి అయినా రోడ్లను సరిచేయాలని తెలిపారు. ఆర్టీసీ శాఖ బాధ్యత వహిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్ హనుమకొండ%-%సిద్ధిపేట మధ్య షట్టిల్ సర్వీసులు నడపాలని, ప్రత్యేకంగా రాత్రి పది గంటలకు ఒక స్పెషల్ బస్సు కేటాయించాలని సతీష్‌బాబు సూచించారు. బీసీ మంత్రిగా పొన్నం ప్రభాకర్‌పై రిజర్వేషన్ల అమలులో మరింత బాధ్యత ఉందని గుర్తుచేశారు. మొంథా తుఫాన్ బాధితులకు ఎకరానికి కనీసం రూ .25 వేలు, మరణించిన వారికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా అందించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మండల సురేందర్, మాజీ ఎంపీపీ సంగ సంపత్, మహేందర్ రెడ్డి, బిక్షపతి, నవాబ్ పాషా, సదానందం, రాజు తదితరులు పాల్గొన్నారు.

## బాలలదినోత్సవ ( చిల్డ్రన్స్ డే) వేడుకలు
### - ఆట పాటలతో అలరించిన విద్యార్థులు



గూడూరు నవంబర్ 14 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని సీతానగరం ప్రాథమిక పాఠశాలలో నవంబర్ 14 ను పురస్కరించుకుని బాలల దినోత్సవంను ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో విద్యార్థులు ఆట పాటలతో అలరించారు.అనంతరం విద్యార్థిని కీర్తన, విద్యార్థులు నెహ్రూ జీవిత చరిత్ర ను తోట విద్యార్థులకు వివరించారు.అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాలు పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ పిల్లలకు నెహ్రూ అంటే ఇష్టం అని, పిల్లల ఆనందం కోసం ఇలాంటి కార్యక్రమాలు చేయడం వలన పిల్లలలో నూతన ఉత్సాహం కలుగుతుందని,పిల్లల ప్రదర్శన అందరినీ ఆకట్టుకుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు చర్ప.దేవి, అంగన్వాడీ సూపర్వైజర్ శ్యామల,హెల్త్ డిపార్ట్మెంట్ నుండి ఈశ్వరి, రమ్య లు,అంగన్వాడీ టీచర్స్ చుంచ శ్రీలత,కమల, ఆయా వీరమ్మ, తల్లిదండ్రులు: మైదం రాజు, పులి శిరీషలతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.